
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
శనివారం 19 ఆగస్టు 2017 | 16



వైసీపీ హైడ్రామా

సీఎం ఫుడ్ కంటైనర్‌లో రూ.కోట్ల డబ్బు వస్తుందని ఈసీకి ఫిర్యాదు


ఖాళీ వాహనం చూసి వెనుదిరిగిన వైనం

వివరాలు మెయిన్‌లో..



వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

కడప టు నంద్యాల



నంద్యాల ఉప ఎన్నికలో డబ్బు ఏరులై పారుతోంది. పంపిణీ కోసమే పొరుగు జిల్లా నుంచి కొంతమంది ఇక్కడికి వచ్చారు. గుట్టుచప్పుడు కాకుండా డబ్బులు ఇక్కడికి తెస్తున్నట్టు సమాచారం. శుక్రవారం ఓటర్లకు నోట్లు పంపిణీ చేస్తుండగా 51 మంది వైసీపీ కార్యకర్తలను పోలీసులు పట్టుకున్నారు. రూ.12.73 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో అధికంగా కడప, పులివెందుల వాసులే కావడం గమనార్హం. వీరిలో విద్యార్థులు, యువకులు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. వైసీపీ వైఖరిపై మంత్రులు మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో అడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



డబ్బులు పంచుతూ పట్టుబడిన వైసీపీ కార్యకర్తలు

వివరాలు 7లో, మెయిన్‌లో

జగన్ అడ్డంగా దొరికిపోయారు
మంత్రి సోమిరెడ్డి

చెరో రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నారు
ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి

వైసీపీ బండారం బట్టబయలైంది
మంత్రి నక్కా ఆనంద్‌బాబు

ఓటర్లకు డబ్బుల పంపిణీలో కీలకం వారే.. పోలీసులకు పట్టుబడిన 51 మంది

వీరిలో యువకులు, విద్యార్థులే అధికం.. పొరుగు జిల్లా వైసీపీ కార్యకర్తలు కూడా..

రూ.12.73 లక్షలు సీజ్ చేసిన పోలీసులు.. ప్రతిపక్షం తీరుపై మంత్రుల ఆగ్రహం



3

షిరిడీ నుంచి వస్తూ..

మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదం

తల్లీబిడ్డ, డ్రైవర్ దుర్మరణం

మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

కారు అదుపు తప్పడంతో ఘటన



అనూరాధ (ఫైల్ ఫొటో)



యశ్విత (ఫైల్‌ఫొటో)

నేడు నంద్యాలకు చంద్రబాబు


రెండు రోజుల పాటు ప్రచారం చేయనున్న టీడీపీ అధినేత

సీఎం చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం 10 గంటలకు నంద్యాలకు రానున్నారు. రెండు రోజుల పాటు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరపున ప్రచారం చేయనున్నారు.

2



ఊపందుకున్న ప్రచారం



టీడీపీ ప్రచారం ఊపందుకుంది. శుక్రవారం పలువురు మంత్రులు, ఇతర నాయకులు భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా ప్రజల్లోకి వెళ్లారు.

2

మంత్రులు సునీత, అఖిల తదితరుల ప్రచారం



6

వాగ్దానాలకే పరిమితమా?

వైసీపీ అధినేత జగన్

విభజన బిల్లులోని అంశాలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

- గుండ్రేవుల, సిద్ధేశ్వరం అలుగు ప్రాజెక్టుల కోసం పోరాడుతాం
- సాగునీటి సాధన సమితి సదస్సులో
- కేంద్ర మాజీ మంత్రులు కోట్ల, జేడీ శీలం
- టీడీపీ, వైసీపీలు సాగునీటి సమస్యపై మాట్లాడటం లేదు: బొజ్జా

నంద్యాల: రాష్ట్ర విభజన బిల్లులో పేర్కొన్న ఏడు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి తక్షణమే నిధులు విడుదల చేయాలని కేంద్ర మాజీ మంత్రులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, జేడీ శీలం డిమాండ్ చేశారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో రాయలసీమ అభివృద్ధి, దీర్ఘకాలిక ప్రయోజనాలపై రాయలసీమ సాగునీటి సాధన సమితి కొన్ని ప్రతిపాదనలు రాజకీయ పార్టీల ముందు పెడుతూ ఒక సదస్సును శుక్రవారం నిర్వహించింది. సీమ సుస్థిర, దీర్ఘకాలిక అభివృద్ధికి అత్యవసరమైన డిమాండ్లపై వైఖరి తెలియజేయాలని పార్టీలను సాగునీటి సాధన సమితి డిమాండ్ చేసింది. బొజ్జా దశరథరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రులు మాట్లాడుతూ రాయలసీమ సాధన సమితి ప్రతిపాదనలన్నింటికీ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని ప్రకటించారు. రాష్ట్ర విభజనలో పేర్కొన్న విధంగా ఏడు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి రూ.30 వేల కోట్ల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గాలేరు-నగరి, హంద్రీ నీవా ప్రాజెక్టుల సత్వర నిర్మాణానికి, సాగునీటి కేటాయింపులకు కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రాయలసీమ ప్రాంతంలో తాగునీరు, సాగునీటి అవసరాల నిమిత్తం సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం, గుండ్రేవుల నిర్మాణాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కితేనే నవ్యాంధ్రకు భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. విభజన బిల్లులో పేర్కొన్న విధంగా ప్రాజెక్టుల పూర్తికి, నీటి కేటాయింపులకు కాంగ్రెస్ పార్టీ కేంద్ర స్థాయిలో సహకారం అందిస్తుందన్నారు. రాయలసీమ పరిరక్షణ సమితి ప్రతినిధి రజాక్ మాట్లాడుతూ గుంతకల్లులో రైల్వే జోన్, కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి తమ పార్టీ అలుపెరగని పోరాటం చేసిందన్నారు. నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప, ఎమ్మార్పీఎస్ ప్రతినిధి నరేంద్రబాబు, ఇతర ప్రతినిధులు సాగునీటి సాధన సమితి ప్రతిపాదనలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తు భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాల్లో భాగస్వాములమవుతామని పేర్కొన్నారు.

టీడీపీ, వైసీపీలు ఓట్లు అడిగే అర్హత కోల్పోయాయి: సమావేశంలో తీర్మానం

నంద్యాల ప్రాంత మౌలిక వసతుల కల్పన, సీమ అభివృద్ధిపై వైఖరి, విధివిధానాలు ప్రకటించడానికి ఏర్పాటు చేసిన సదస్సుకు టీడీపీ, వైసీపీల తరఫున ఎవరూ హాజరు కాలేదు. దీంతో టీడీపీ, వైసీపీలు ఉప ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కును కోల్పోయాయని సదస్సులో ఏకగ్రీవంగా తీర్మానించారు. రాయలసీమ మౌలిక సమస్యలపై స్పష్టమైన వైఖరి ప్రకటించడంలో టీడీపీ, వైసీపీలు విఫల మయ్యాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రారంభమైనప్పటి నుంచి రెండు పార్టీలు నంద్యాల అభివృద్ధి గురించి ఓట్ల కోసం మాట్లాడటమే గాని వాస్తవిక దృష్టితో అభివృద్ధికి కావాల్సిన సాగు, తాగు నీటి ప్రాజెక్టుల గురించి, నీటి వాటాపై చట్టబద్ద హక్కు గురించి మాట్లాడటం లేదని ఆరోపించారు. ఈ రెండు పార్టీలు అవకాశవాదంతో వ్యవహరిస్తూ నంద్యాల ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు మహేశ్వరరెడ్డి, యేర్వ రామచంద్రారెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక కన్వీనర్ అరుణ్, భారతీయ కిషాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధారెడ్డి, నందిరైతు సమాఖ్య ఉపాధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి, ఆత్మకూరు మాజీ ఎంపీపీ మోహన్‌రెడ్డి, ఓపీడీఆర్ ప్రతినిధి జాన్‌బార్బాష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల సునీత, అఖిల ప్రియ

అభివృద్ధే టీడీపీని గెలిపిస్తుంది

రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత

ప్రజలే నా తల్లిదండ్రులు -మంత్రి భూమా అఖిలప్రియ

23, 26వ వార్డుల్లో మంత్రుల ప్రచారం

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే టీడీపీని గెలిపిస్తాయని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పట్టణంలోని 23, 26వ వార్డుల్లో మంత్రులు పరిటాల సునీత, భూమా అఖిలప్రియ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సునీత మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. నంద్యాలను త్వరలోనే స్మార్ట్ సిటీగా చూస్తామని అన్నారు. మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన తాను వారి బాధ్యతగా రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలే తన తల్లిదండ్రులని అన్నారు. భూమా నాగిరెడ్డి ఆశయాలు నెరవేరాలంటే బ్రహ్మానందరెడ్డిని ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు.

మూల్యం చెల్లించుకోక తప్పదు

ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య



మాట్లాడుతున్న వర్ల రామయ్య

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో అలజడులు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే వైసీపీ మూల్యం చెల్లించుకోక తప్పదని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రలో ఏ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఓ పార్టీ అధ్యక్షుడు ప్రచారం ప్రారంభం నుంచి ముగింపు వరకు తిష్ట వేసి ఇంటింటి చుట్టూ తిరగలేదని అన్నారు. అలాంటి చరిత్ర వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. టీడీపీలో గంగుల చేరికతో వైసీపీ అభ్యర్థి జావకారిపోయారని అన్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని వర్ల రామయ్య వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో టీడీపీ పరిశీలకుడు గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

2019లో వైసీపీ చాపచుట్టడం ఖాయం

మంత్రి నక్కా ఆనంద్‌బాబు



మాట్లాడుతున్న నక్కా ఆనంద్‌బాబు

నంద్యాల: 2019 ఎన్నికల్లో వైసీపీ చాపచుట్టేయడం ఖాయమని, నంద్యాల ఉప ఎన్నికతోనే ప్రజలు తిరుగులేని తీర్పు ఇవ్వబోతున్నారని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భావనతో నంద్యాలలో శాంతిభద్రతకు విఘాతం కలిగించి ఎన్నికలు నిలిపివేసే ఆలోచనలో జగన్ ఉన్నారని ఆరోపించారు. నంద్యాల అభివృద్ధిని చూసి ప్రతిపక్ష హోదాను మరిచి మాట్లాడు తున్న జగన్ వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా కోల్పోవడం ఖాయమని అన్నారు. అవినీతి కేసుల్లో సాక్షాధారాలతో సహా నిరూపణ అయిన వ్యక్తి విశ్వసనీయత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో జగన్ నోట్ల కట్టలు దించి పంపిణీ చేస్తూ 64 మంది పోలీసులకు పట్టుబడ్డారని, వారంతా ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీడీపీ పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డి, మంగళగిరి టీడీపీ ఇన్‌చార్జి గంజి చిరంజీవి పాల్గొన్నారు.

సీమ గుండెకాయ శ్రీశైలం

కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

నంద్యాల టౌన్: రాయలసీమకు శ్రీశైలం రిజర్వాయర్ గుండెకాయలాంటిదని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి అన్నారు. నంద్యాల కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై చివరి కల్లా శ్రీశైలం రిజర్వాయర్ నిండేదని అన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ చరిత్రలో ఈ సంవత్సరం చాలా తక్కువ నీరు ఉన్నదని అన్నారు. నాగార్జున సాగర్ పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందన్నారు. పర్యావసారంగా 35లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంట ప్రశ్నార్థకమైందని అన్నారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో మంచినీటి కొరత తీవ్రంగా ఉందని, ఈ ప్రాంతాల నుంచి కరువును తరిమివేయాలని అన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని చంద్రబాబు కోరడం విడ్డూరంగా ఉందన్నారు.

వడ్డెరల మద్దతు టీడీపీకే: రమణ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రమణ

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో వడ్డెర కులస్థులు టీడీపీకి మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవీ రమణ తెలిపారు. శుక్రవారం మండలంలోని జూలేపల్లె, గోస్పాడు, పసురుపాడు, యాళ్లూరు గ్రామాల్లో పర్యటించి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, ఆయన అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ఓబులేసు, వెంకటసుబ్బయ్య, సుబ్బరాయుడు, శివన్న, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు సీఎం చంద్రబాబు రాక

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక ప్రచారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం రానున్నారు. రెండు రోజుల పాటు ఆయన ప్రచారం నిర్వహిస్తారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. మొదట ప్రకటించిన విధంగా కాకుండా సీఎం పర్యటనలో స్వల్ప మార్పులు జరిగినట్లు ఆయన తెలిపారు. అయ్యలూరులో హెలిప్యాడ్ కాకుండా నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో హెలిప్యాడ్‌కు చంద్రబాబు చేరుకుంటారని తెలిపారు. 19వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. ఆ తర్వాత 10.30 గంటలకు అయ్యలూరులో జనంతో మాట్లాడతారిన, 11.30 గంటలకు పొన్నాపురం రోడ్‌షోలో పాల్గొంటారని, 1.30కి ఎన్‌జీవో కాలనీలో రోడ్‌షో, గాంధీచౌక్‌లో 3.30కు జనంతో మాట్లాడటం, నడిగడ్డలో 4.30కి రోడ్‌షో, 5.30కి ఎన్‌టీఆర్ షాదీఖానా వద్ద రోడ్‌షో, శ్రీనివాసనగర్ సెంటర్ వద్ద 6.30 గంటలకు రోడ్‌షో, సూరజ్ గ్రాండ్ సర్కిల్ వద్ద రాత్రి 8.00 గంటలకు జనంతో మాట్లాడటం ఉంటాయని తెలిపారు. సూరజ్ గ్రాండ్‌లోనే చంద్రబాబు బస చేయనున్నారని తెలిపారు.

20వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్‌టీఆర్ షాదీఖానాలో ముస్లిం మైనార్టీలతో సమావేశం, 11.15కు మున్సిపల్ టౌన్‌హాల్‌లో బలిజ సంఘీయులతో సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 1.00 గంటకు అయ్యలూరు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకొని తిరుగు ప్రయాణమవుతారని తెలిపారు.

విద్యుదాఘాతంతో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు రైతుల మృతి


విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన శ్రీనివాసరెడ్డి


మృతి చెందిన శేఖర్

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ నగర పంచాయతీ పరిధిలోని పడకండ్ల గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసరెడ్డి (45) శుక్రవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. రోజులాగే తన వరి పొలానికి నీళ్లు పెట్టేందుకు శుక్రవారం ఉదయం శ్రీనివాసరెడ్డి బయల్దేరాడు. మోటర్ స్టార్టర్‌ను ఆన్‌చేయడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పట్టణ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శిరివెళ్ల మండలంలో..

శిరివెళ్ల: మండలంలోని బోయల కుంట్ల గ్రామానికి చెందిన ఈడిగ శేఖర్ (25) అనే యువ రైతు విద్యుదాఘాతంతో మృతిచెందాడు. శేఖర్ గ్రామంలోని వరి పైరుకు నీళ్లు పెట్టేందుకు శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో పొలం వద్దకు వెళ్లాడు. బోరు స్విచ్‌ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. శేఖర్ మృతితో తల్లిదండ్రులు, భార్య విలపించిన తీరు స్థానికులను కంటితడి పెట్టించింది. పంచనామా నిమిత్తం పోలీసులు మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

స్కూలు బస్సు ఢీ కొని చిన్నారి మృతి


గురుదేవ్ మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు

అవుకు: మండలంలోని చెర్లోపల్లె గ్రామానికి చెందిన గురుదేవ్ (18 నెలలు) అనే చిన్నారి స్కూల్ బస్సు ఢీ కొనడంతో బుధవారం మృతి చెందాడు. రామాపురం గ్రామంలోని విశ్వతేజ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను తీసుకొని సాయంత్రం చెర్లోపల్లెకు చేరుకుంది. విద్యార్థులను ఇళ్ల వద్ద దింపి బస్సును రివర్స్ చేసుకొనే క్రమంలో అక్కడే ఆడుకుంటున్న గురుదేవ్‌పై బస్సు ఎక్కింది. దీంతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందాడు. చెర్లోపల్లెకు చెందిన బ్రహ్మయ్య, లక్ష్మీదేవిలకు గురు నాగేంద్ర, గురుదేవ్ సంతానం. చిన్న కుమారుడు గురుదేవ్ మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. కేసు దర్యాప్తులో ఉంది.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: డీజీపీ

● నంద్యాల్లో కేంద్ర బలగాలు ● భారీ స్థాయిలో పోలీసుల మోహరింపు


ఐజీ, డీఐజీ, ఎస్పీతో మాట్లాడుతున్న డీజీపీ సాంబశివరావు

కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని రాష్ట్ర డీజీపీ సాంబశివరావు హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐజీ ఇక్బాల్, డీఐజీ శ్రీనివాస్, ఎస్పీ గోపినాథ్ జెట్టితో ఆయన సమావేశమై నంద్యాలలో శాంతిభద్రతలపై ఆరా తీశారు. అనంతరం విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో, బూత్‌స్థాయిలో అల్లర్లు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. 2014 ఎన్నికల్లో నంద్యాల నియోజకవర్గంలో 36 కేసులు నమోదుకాగా ఇప్పుడు 11 కేసులు నమోదయ్యాయన్నారు. ఎన్నికల బందోబస్తుకు రాష్ట్ర పోలీసులతోపాటు కేంద్ర బలగాలను కూడా రప్పించామన్నారు. ఆరు కేంద్ర బలగాలకుగానూ, రెండు కంపెనీలు ఇప్పటికే వచ్చాయని, మరో 4 త్వరలో వస్తాయని చెప్పారు. ఏపీఎస్పీకి చెందిన 8 ప్లటూన్లు నంద్యాల చేరుకున్నాయని, మరో 9 ప్లటూన్లు రెండు, మూడురోజుల్లో నంద్యాలకు వస్తాయన్నారు. ఉప ఎన్నిక జరిగేది ఒక నియోజకవర్గంలో అయినా రెండు రూరల్ మండలాలు, ఒక మున్సిపాలిటీకి సరిపడా బలగాలు ఉన్నాయన్నారు. ఎస్పీ ఇచ్చే నివేదిక మేరకు బడ్జెట్ విడుదల చేశామన్నారు. షాడో పార్టీలు ఏర్పాటు చేశామని, అభ్యర్థులందరికి రక్షణ కల్పిస్తామని చెప్పారు. సున్నిత ప్రాంతాల్లో బందోబస్తు పెంచామన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ముగ్గురు ఐపీఎస్ అధికారులకు కూడా నంద్యాలలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఉంచుతున్నా మన్నారు. 110 ప్రాంతాల్లో 255 బూతులు ఉన్నాయని, బూత్‌ల దగ్గర ఓటర్లను కంట్రోల్ చేసేందుకు మహిళా సిబ్బందిని, ఎన్‌సీసీని ఉపయోగించుకుంటున్నామన్నారు. ప్రజలంతా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీస్ యంత్రాంగం భరోసా ఇస్తుందని హామీ ఇచ్చారు.

మహారాష్ట్రలోముగ్గురి దుర్మరణం


● మృతుల్లో తల్లీకూతుళ్లు ● మరొకరు డ్రైవర్ ● మరో ఏడుగురికి తీవ్ర గాయాలు


మృతిచెందిన డ్రైవర్ క్లింటన్


చనిపోయిన అనూరాధ

కర్నూలు: మహారాష్ట్రలో నాందేడు జిల్లా నయాగం గ్రామానికి 5కిలోమీటర్ల దూరంలో గురువారం అర్ధరాత్రి తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలుకు చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి తర్వాత ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది.

కర్నూలుకు చెందిన రంజిత్, భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి వారం క్రితం షిరిడీకి వెళ్లారు. దర్శనం అనంతరం వారు అజంతా ఎల్లోరా గుహలు చూసి కర్నూలుకు బయలుదేరారు. నాందేడు-నిజామాబాద్ మార్గంలో వీరి కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి తర్వాత ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు డ్రైవర్ క్లింటన్ (గిద్దలూరు), చనిపోయాడు. రంజిత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన భార్య అనూరాధ(35), కూతురు యశ్విత(5) చనిపోయారు. మరో కూతురు హ్రిషిత, కొడుకు తన్విత్ గాయపడ్డారు. భాస్కర్, ఆయన భార్య రమాదేవి, వారి కూతుళ్లు జాహ్నవి, మధుమిత గాయపడ్డారు. భాస్కర్, రంజిత్ తీవ్రంగా గాయపడడంతో వారు నాందేడులోనే చికిత్స పొందుతున్నారు. రంజిత్ మెడికల్ రెప్‌గా పని చేస్తుండగా, ఆయన భార్య అనూరాధ రాగమయూరిలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తుండే వారు. వీరంతా బిర్లాగేట్ సమీపంలో ఉన్న విష్ణు టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్నారు. విషయం తెలిసి వెంటనే బంధువులు, మిత్రులు హుటాహుటిన నాందేడుకు బయల్దేరి వెళ్లారు.


నుజ్జునుజ్జయిన కారు

అనుమానాస్పదంగా మృతి


మృతి చెందిన శేషు

బేతంచెర్ల: బేతంచెర్ల మండలం ఆర్‌ఎస్ రంగాపురానికి చెందిన బోయ డేగల శేషు (39) గురువారం రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందాడు. రంగాపురం గ్రామానికి చెందిన చిన్నప్ప, తిమ్మక్కల కొడుకు శేషు రోజూ మద్యం తాగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పడుకునేవాడు. గత రాత్రి ఇంట్లో భోజనం చేసి పడుకోవడానికి పాఠశాల ఆవరణలోకి వెళ్లి పై అంతస్థులో అనుమానాస్పదంగా మృతి చెందాడు. శుక్రవారం ఉదయం తిమ్మక్క పాఠశాల ప్రాంగణంలో పడి ఉన్న మూడు బీరు సీసాలను తొలగించింది. 13 సంవత్సరాల క్రితం శేషు భార్య వీరమ్మ భర్తతో గొడవ పడి పుట్టినిల్లు అయిన వెంకాయపల్లెకు ఇద్దరు కుమారులతో వెళ్లిపోయింది. అప్పట్నుంచి శేషు తల్లి వద్దే ఉంటూ ని త్యం మద్యం తాగుతూ పాఠశాలలో పడుకునేవాడు. శేషును ఎవరైనా కొట్టి చంపారో, మద్యం మత్తులో కింద పడి చనిపోయాడా అన్నది తేలాల్సి ఉంది. విషయం తెలుసుకున్న సీఐ కంబగిరి రాముడు, ఎస్‌ఐ తిరుపాలులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

టీడీపీకి వీరశైవ సంక్షేమ సంఘం మద్దతు

నంద్యాల (కల్చరర్): నంద్యాల పట్టణంలోని పాత సూరజ్ హోటల్‌లో వీరశైవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సదస్సు ఏర్పాటు చేశారు. నంద్యాల వీరశైవ సంక్షేమ సంఘం నాయకులు కె.నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు, వీర శైవ సంక్షేమ సంఘం నాయకులు వీరభద్ర గౌడ్, అనంతపురం ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, గుత్తి ఎంపీపీ వీరేష్, రాష్ట్ర వీర శైవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

కులాల మధ్య చిచ్చుకు జగన్ ప్రయత్నాలు: టీజీ వెంకటేశ్

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా జగన్ కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం స్థానిక బాలాజీ సెంటర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం స్థానిక వివేకానంద ఆడిటోరియంలో జరిగిన వడ్డెరుల ఆత్మీయ సమావేశంలో టీజీ మాట్లాడుతూ బీసీలకు కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తోందని, భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం మంత్రి శిద్ధా రాఘవరావు, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి కోసం దివంగత భూమా ఎంతో కృషి చేశారని, నేడు నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధి నాగిరెడ్డి ఆకాంక్ష మేరకు సీఎం చేస్తున్నారన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని, ఈ నెల 23వ తేదీన జరిగే ఉప ఎన్నికలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. వైసీపీ నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రతి ఒక్కరూ టీడీపీకి అండగా నిలవాలని వారు విన్నవించారు.



బాలాజీ కాంప్లెక్స్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న టీజీ

భూమా ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి: ఏవీ

నంద్యాల: నంద్యాల నియోజకవర్గాన్ని ఏ స్థాయిలో అభివృద్ధి చేయాలని భూమా నాగిరెడ్డి చనిపోయే వరకు కలలుగన్నాడో, ఆయన ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు చేపట్టిన అభివృద్ధితో టీడీపీ గెలుపు ఖాయమని ఏపీ ఆర్ఐసీ మాజీ ఛైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం 18,20,22వ వార్డుల్లో ఏవీ సుబ్బారెడ్డి, ఆయన కూతుర్లు జాహ్నవి, జశ్వంతి, చరిష్మాలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా వార్డు ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో ప్రచారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని, వైసీపీ నాయకుల కుట్రలు, కుతంత్రాలు, విష ప్రచారం చెల్లవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాణ్యం విజయభాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరగౌడ్, మంచాల విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, అంకయ్య, సుంకన్న, భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఏవీ సుబ్బారెడ్డి

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

నంద్యాల (ఎడ్యుకేషన్): పట్టణంలోని 35వ వార్డు సలీంనగర్‌లోని వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. శుక్రవారం దూదెకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్ ఆధ్వర్యంలో వంద మంది వైసీపీ కార్యకర్తలు మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈకార్యక్రమంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాదు, వార్డు ఇంచార్జి ఫైలెట్ బాషా, నూర్‌బాషా సంఘం నాయకులు నూర్‌బాషా, దస్తగిరి, మౌలాలి, హుసేన్‌బాషా పాల్గొన్నారు.



మంత్రి సోమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలు

అభివృద్ధికి చిరునామా నంద్యాల

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): అభివృద్ధికి చిరునామా అంటే అది నంద్యాల అనే విధంగా తీర్చిదిద్దుతామని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 39వ వార్డులో అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ డాక్టర్ నౌమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని నంద్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఉప ఎన్నికలో తనిఖీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిం చారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని, ప్రజలు టీడీపీ వైపే ఉన్నారని అన్నారు. అభివృద్ధి నిరోధకుడు శిల్పా మోహన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి వడ్డెశ్రీను, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి

'అభివృద్ధిని చూసి ఓటు వేయండి'

నంద్యాల రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి నంద్యాల ప్రజలు ఓటు వెయాలని గాజువాక ఎమ్మెల్యే పల్ల శ్రీనివాసులు కోరారు. శుక్రవారం మండల మూలసాగ్రంలో ఉపఎన్నిక ప్రచారం చేశారు. ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర విభజన అనంతరం లోటు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నిరంతర శ్రమతో ముందుకు నడిపిస్తున్నాడన్నారు. భూమా నాగిరెడ్డికి ఇచ్చిన మాట ప్రకారం నంద్యాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్షం ఓర్వలేక నిందలు వేస్తోందని, వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని పేర్కొన్నారు. ఈ నెల 23న జరగనున్న ఉప ఎన్నిక పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటును సైకిల్ గుర్తుకు వేసి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఆయన వెంట రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కాకి గోవిందరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత నాయకుడు బెజవాడ భరత్, స్థానిక కార్యకర్తలు పాలొన్నారు.



ప్రచారంలో ఎమ్మెల్యే పల్ల శ్రీనివాసులు

జగన్ అరాచక శక్తి: జడ్పీ ఛైర్మన్

గోస్పాడు: వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అరాచక శక్తి అని సీఎం చంద్రబాబు నాయుడుపై ఆయన వ్యాఖ్యలు అసహ్యంగా ఉన్నాయని జిల్లా పరిషత్ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఎం.చింతకుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో జగన్ ఏమి మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడంలేదన్నారు. నవ్యాంధ్రను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబును దేశ, విదేశాల్లో ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. నంద్యాల సమగ్రాభివృద్ధికి రూ.1500 కోట్ల నిధులు మంజూరు చేసిన టీడీపీ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టీడీపీలో దూదేకులకు సముచిత స్థానం: నాగూర్‌మీరా

గోస్పాడు: రాష్ట్రంలో దూదేకుల (నూర్‌బాషా)కు సముచిత స్థానం కల్పించే పార్టీ టీడీపీ మాత్రమేనని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ నాగూర్ మీరా అన్నారు. శుక్రవారం మండలంలోని గోస్పాడు లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా ఆ సంఘం నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పరిపాలనా అనుభవంలో ఎంతో లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ దేశంలోనే ఆదర్శ సీఎంగా నిలిచారన్నారు. దూదేకుల సమస్యలన్నింటినీ పరిష్కారం చేస్తానని సీఎం అన్నారని, మన మందరం నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జడ్పీ ఛైర్మన్ చమాన్, డాక్టర్ బాబన్, కదిరి మైనార్టీ నాయకుడు ఇస్మాయిల్, భూమా ఉసేని, పెద్ద ఉసేని, మనోజ్, బాలుడు, నూర్‌బాషా, మౌలాలి, దస్తగిరి పాల్గొన్నారు.



టీడీపీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న నాయకులు

టీడీపీ, వైసీపీలకు బుద్ధి చెప్పండి: తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ, వైసీపీ పార్టీలకు బుద్ధి చెప్పండని మాజీ రాజ్యసభ సభ్యుడు, పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో శుక్రవారం తులసిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. పట్టణంలోని పద్మావతినగర్, దేవనగర్, వెంకటాచలంకాలనీ, సలీంనగర్, మూలసాగరం, ఘట్టాల్‌నగర్, ఇస్లాంపేట, బస్టాండ్ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ, వైసీపీలు ప్రశాంతమైన నంద్యాలలలో అశాంతి వాతావరణాన్ని సృష్టించాయని అన్నారు. అభివృద్ధి పేరుతో టీడీపీ ఓట్లు అడుక్కోవటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అబ్దుల్‌ఖాదర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ పాదయాత్రలో మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్, జాతీయ ఎస్‌సీ సెల్ ఛైర్మన్ కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న తులసిరెడ్డి

జగన్‌కు ఓటమి తప్పదు: టీఎన్ఎస్ఎఫ్

పాణ్యం: నంద్యాల ఉప ఎన్నికల్లో జగన్‌కు ఓటమి తప్పదని తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పాణ్యంలో ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన జగన్ భూమా నాగిరెడ్డి బొమ్మతో ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. ఏకగ్రీవం కావాల్సిన ఎన్నికలను ఓటింగ్ వరకు తీసుకవచ్చిన జగన్ నంద్యాలలో ఓట్లు అడగడం ఎంతవరకు ధర్మమన్నారు. శిల్పా ఇప్పుడు గెలిచినా స్వల్ప కాలంలో చేసి చూపేది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, ప్రదీప్, రహీం, నరసింహులు, బొగ్గుల రవి పాల్గొన్నారు.

టీడీపీకి పట్టం కట్టండి: చమన్

నంద్యాల (ఎడ్యుకేషన్): ఉప ఎన్నికలో ప్రజు టీడీపీకి పట్టం కట్టాలని అనంతపురం జడ్పీ చైర్మన్ చమన్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల మీరా కోరారు. శుక్రవారం దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్ ఆధ్వర్యంలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా గోస్పాడులో ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కదిరి టీడీపీ మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, భూమా హుసేన్, ఎంపీటీసీ హుసేన్, నంద్యాల నూర్‌బాషా సంఘం నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

మంత్రి శిద్దా రాఘవరావు ● 13వ వార్డులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఇంటింటి ప్రచారం



ప్రచారంలో భూమా బ్రహ్మానందరెడ్డితో మంత్రి సిద్దా రాఘవరావు, ఎంపీ టీజీ

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఇంటింటి ప్రచారంలో మంత్రి సిద్దా రాఘవులు, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. 13వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి కలలను నెరవేర్చేందుకు, నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.14,00 కోట్లు విడుదల చేశారన్నారు. సీఎం చంద్రబాబు నంద్యాల స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాడన్నారు. ఆ దిశగా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి, ఆయన సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డిలను టీడీపీ ఆదరించి పదవులు ఇస్తే, ఏడాదిన్నర ఎమ్మెల్యే పదవి కోసం వైసీపీ పంచన చేరారని అన్నారు. శిల్పా మోహన్ రెడ్డి పదవుల కోసమే పార్టీలు మారుతున్నాడని, అలాంటి వారికి నంద్యాల ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపై నడిచి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషి చేయాలని సూచించారు. వైసీపీ అధినేత జగన్‌కు సీఎం పదవి పిచ్చి ముదిరి ఏం మాట్లాడుతున్నాడో తెలియడం లేదన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని కాల్చండి, ఉరి వేయండి, చొక్కా విప్పుతా.. లాంటి మాటలు మాట్లాడటం చూస్తే జగన్ మానసిక స్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు.

'ప్రజాభిమానమే కొండంత అండ'

భూమా కుటుంబానికి ప్రజల అభిమానమే కొండంత అండని, వారిని ఎప్పటికీ మరిచిపోలేమని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. తనకు అవకాశం ఇస్తే ప్రజాసేవకే జీవితం అంకితం చేస్తానన్నారు. వార్డు ప్రచారంలో వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. సీఎం చంద్రబాబునాయుడు నంద్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి భారీ ఎత్తున నిధులను విడుదల చేశారన్నారు. భూమా కలలు, ఆశయాలు త్వరలోనే నెరవేరబోతున్నాయని పేర్కొన్నారు. గత 13 సంవత్సరాల నుంచి నంద్యాలలో ఎలాంటి అభివృద్ధి చేయని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో శిల్పాకు ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణరెడ్డి

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణరెడ్డి, జిల్లా కన్వీనర్ జయన్న కోరారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీని పరిపూర్ణంగా అరికట్టాలని అన్నారు. పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తుందన్న విమర్శలు రాకుండా చూసుకోవాలని కోరారు. నంద్యాల మున్సిపాలిటీ సిబ్బంది ఓటర్ స్లిప్పులను వెంటనే ఓటర్లకు అందజేయాలని తద్వారా ప్రశాంత ఓటింగ్‌కు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నంద్యాలలో మొట్టమొదటిసారి ఓటింగ్‌లో ప్రింటర్‌ను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిందని, ఓటరు ఏ అభ్యర్థికి ఓటు వేసింది నిర్ధారించుకోవచ్చని అన్నారు. ఈ వ్యవస్థ ద్వారా తాను ఎవరికి ఓటు వేసింది కేవలం ఆ ఓటరుకు మాత్రమే తెలుస్తుందని, దీంతో ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. బయటికి వ్యక్తులకు ఈ విషయం ఏ మాత్రం తెలియదని అన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన హోర్డింగ్‌ల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

కేశవరెడ్డి బాధితులకు సీఎం స్పష్టమైన హామీ ఇవ్వాలి

రాయలసీమ జిల్లాల కేశవరెడ్డి బాధితుల సంఘం

బండిఆత్మకూరు: కేశవరెడ్డి బాధితులకు సీఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వాలని రాయలసీమ జిల్లాల కేశవరెడ్డి బాధితుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం నంద్యాలలోని భగత్‌సింగ్ గ్రంథాలయంలో వారు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, బాధిత సంఘం నాయకులు ప్రసాద్, చంద్రశేఖరరెడ్డి, అల్లాబకాష్ మాట్లాడుతూ కేశవరెడ్డి విద్యా సంస్థల్లో తమ పిల్లలను చదివించుకునేందుకు తల్లిదండ్రులు 10,799 మంది దాదాపు రూ.280 కోట్లు డిపాజిట్లు చెల్లించారని, వీరందరినీ మోసం చేసి జైలుకు వెళ్లి రాజ భోగాలు అనుభవిస్తున్నారని వారు విమర్శించారు. దీనంతటికి కేశవరెడ్డి వియ్యంకుడు మంత్రిగా ఉండటమే కారణమన్నారు. కేశవరెడ్డి బాధితులకు సీఎం చంద్రబాబు స్పష్టమైన హామీ ఇవ్వాలని, ఈ మేరకు నంద్యాలలో సీఎంను కలుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, రఘుబాబు, హేమసుందరి, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

పావు గంటలో పాసుబుక్ మంజూరు



రైతుకు పట్టాదార్ పాసుబుక్ అందిస్తున్న వీఆర్వో ఫక్రుద్దీన్

బండిఆత్మకూరు: మండలంలోని ఏ. కోడూరు గ్రామానికి చెందిన యూసుఫ్‌ఖాన్ అనే రైతుకు పావు గంటలో పట్టాదార్ పాసుబుక్ అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన తరువాత మొట్టమొదటిగా మండలంలో ఏ.కోడూరు మీసేవ నిర్వాహకుడు మహబూబ్‌బాషా ఆన్‌లైన్ ద్వారా పాసుబుక్ తీశారు. దీన్ని స్థానిక వీఆర్వో ఫక్రుద్దీన్ రైతుకు అందజేశారు. కార్యక్రమంలో రైతులు అయ్యపురెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వీఆర్‌ఏ మహానంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థుల ఎంపిక



ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపికైన వినయ్‌కుమార్, జగదీశ్వరరెడ్డి

బండిఆత్మకూరు: స్థానిక జ్యోతి హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బలరామిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పదికి పది గ్రేడ్ సాధించిన పి.వినయ్‌కుమార్, ఎస్.జగదీశ్వరరెడ్డిలను ప్రభుత్వం కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపిక చేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇరువురు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఉన్నత చదువుల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

టీడీపీతోనే సముచిత స్థానం

● మంత్రి కాల్వ శ్రీనివాసులు



మాట్లాడుతున్న మంత్రి కాల్వ శ్రీనివాసులు

గోస్పాడు: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం టీడీపీ ప్రభుత్వం వల్లే దక్కుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం యాళ్ళూరులో వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు వెనుకబడిన అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి ఆర్థికంగా చేయూ తనందిస్తున్నారని, రాజకీయంగా పదవులు ఇస్తున్నారని అన్నారు. ఇంత వరకు రాష్ట్రం లో ఎవరూ ఈ సౌకర్యాలు కల్పించలేదన్నారు. వాల్మీకుల సమస్యలను తన సమస్య గా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వాల్మీకులందరూ నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎస్‌వీ మోహన్‌రెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర బోయ ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పోలింగ్ విధులు నిర్వర్తించండి

- పీవోలకు, ఏపీవోలకు కలెక్టర్ ఆదేశం


మాట్లాడుతున్న కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఏ మాత్రం అశ్రద్ధ చూపకుండా అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గవర్నమెంటు టౌన్ మోడల్ కాలేజీలో ప్రిసైడింగ్ అధికారులకు రెండో దశ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచించిన చెక్ లిస్టు ప్రకారం ముందు రోజే పోలింగు కేంద్రంలో చేపట్టాల్సిన విధుల పై రిహార్సల్ చేసుకోవాలన్నారు. పోలింగు కేంద్రంలో ఓటరు ప్రవేశించినప్పటి నుంచి జాబితాలో పేరు పరిశీలించడం, ఇండెల్లబుల్ ఇంక్ మార్క్ చేయడం, రహస్య ఓటింగు కంపార్ట్‌మెంటులో ఈవీయంలో బటన్ నొక్కడం తదితర చర్యలపై పోలింగు సిబ్బంది దృష్టి సారించాలన్నారు. కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ యూనిట్‌లతో పాటు వీవీపీఏటీలను కూడ తగు విధంగా అమర్చుకోవాలన్నారు. పోలింగు కేంద్రంలో జరిగిన అంశాలను ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు ప్రిసైడింగ్ డైరీలో నమోదు చేయాలన్నారు. పోలింగు కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత సమాచారాన్ని అధికారులకు తెలియ జేయాలన్నారు. పోలింగులో ఏ చిన్న సంఘటన చోటు చేసుకున్నా దాని ప్రభావం తీవ్ర స్థాయిలో ఉంటుందన్నారు. పోలింగు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేస్తామని, ఎలాంటి ఇబ్బందులు పడకుండా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్‌లో శిక్షణ పొందిన అధికారులకు పరీక్ష నిర్వహి స్తామని, తప్పులు రాస్తే మళ్లీ శిక్షణ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కర్నూలు ఆర్‌డీవో హుసేన్ సాహెబ్, జిల్లా పరిషత్ సీఈవో ఈశ్వర్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు.

చెల్లింపు వార్తలపై ప్రత్యేక దృష్టి

కర్నూలు(కలెక్టరేట్): పత్రికల్లో ప్రచురితమయ్యే చెల్లింపు వార్తలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ ఎంసీఎంసీ సభ్యులకు సూచించారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియా సర్టిఫికేషన్ ఆఫ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెల్లింపు వార్తలు, ముందస్తు అనుమతి లేకుండా కరపత్రాలు ముద్రించి పంపిణీ చేసిన వ్యక్తులపై ఎన్నికల నిబంధనల మేరకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే శాటిలైట్ చానెళ్ళ, కేబుల్ టీవీల్లో ప్రసారాలు, స్క్రోలింగ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచి ముందస్తు అనుమతి తీసుకోకపోతే సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్, ఎన్ని కల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్, రెండో జాయింట్ కలెక్టర్ రామస్వామి, ఎంసీఎంసీ సభ్యులు, కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి శివహరి నాయక్, డీఆర్వో గంగాధరగౌడ్, సమాచార శాఖ డీఈఐఈ బాలకొండయ్య పాల్గొన్నారు.

అక్కర ఉంటే వాగ్దానాలు.. ఆ తర్వాత ఎగ్గొట్టడం

● సీఎం నైజం ఇది: వైసీపీ అధ్యక్షుడు జగన్


మాట్లాడుతున్న జగన్

నంద్యాల టౌన్: ప్రజలతో పని ఉంటే వాగ్దానాలు చేయడం.. లేదంటే ఎగ్గొట్టడం సీఎం నైజం అని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా శుక్రవారం పట్టణంలోని సాయిబాబానగర్, దేవనగర్, వెంకటాచలం కాలనీ, నాగులకట్ట రోడ్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఆగస్టు 15వ తేదీన సీఎం హోదాలో కర్నూలులో జెండావిష్కరణ చేస్తూ జిల్లాకు పలు హామీలు ఇచ్చారన్నారు. వాటిని ఇంత వరకు నెరవేర్చలేదన్నారు. నంద్యాల ఉప ఎన్నికలు రావడంతో మళ్లీ అరిగిపోయిన పాత టేపు రికార్డర్ వినిపిస్తున్నారని ఆరోపించారు. నంద్యాలలో ఉప ఎన్నిక రావడంతో అబద్ధపు హామీతో ప్రజల వద్దకు వచ్చారని అన్నారు. రోడ్ల విస్తరణ కోసం దుకాణాలు, ఇండ్లు కూల్చివేసి గజానికి రూ.18 వేలు ఇస్తాననడం బాధాకరమన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రతి ఇంటికీ మారుతీ కారు, కేజీ బంగారం ఇస్తానని హామీ ఇస్తారని, ఈ అబద్ధాలు నమ్మవద్దని అన్నారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

'ఓటర్లు పౌరుషం చూపిస్తారు'


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోజా

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లు పౌరుషం చూపిస్తారని వైసీపీ ఎమ్మెల్యే రోజా అన్నారు. నంద్యాల వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రాయలసీమకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని, రాయలసీమ ద్రోహిగా సీఎం నిలుస్తారని విమర్శించారు. నంద్యాలకు చంద్రబాబు ఎన్నికలను అపివేయడానికి వస్తున్నారని, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. టీడీపీ నేతలు ఎంత డబ్బు పంపిణీ చేసినా ప్రజలు వైసీపీ వైపు ఉన్నారన్నారు. నంద్యాల ఓటర్లు డబ్బుకు అమ్ముడు పోయేవారు కారని, చంద్రబాబు పాలనకు వ్యతిరేకంగా తమ పౌరుషం చూపిస్తారని అన్నారు.

పేదల అండ కాంగ్రెస్

● యూపీఏ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం: మాజీ కేంద్ర మంత్రి కోట్ల


జిల్లెల్ల ప్రచారంలో మాజీ కేంద్ర మంత్రి కోట్ల

గోస్పాడు: దేశంలో, రాష్ట్రంలో ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి వారి అభివృద్ధికి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఉప ఎన్నికలో భాగంగా శుక్రవారం జిల్లెల్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని మన్మోహన్‌సింగ్, రాష్ట్రంలో కాంగ్రెస్ సీఎంలు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకొని తింటున్నాయని, పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చినప్పుడే అభివృద్ధి సాధ్యమని, ఈ విషయంపై సీఎం చంద్రబాబు నాయుడికి, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌కు ప్రధాని మోదీని నిలదీసే ధైర్యం లేదన్నారు. వారు ఆయనకు తొత్తులుగా మారారన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీసాగర లక్ష్మీరెడ్డి, ఆళ్లగడ్డ ఇన్‌చార్జి పుల్లయ్య, పాణ్యం ఇన్‌చార్జి భూపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి శిల్పాకు షోకాజ్ నోటీసులు

కర్నూలు(కలెక్టరేట్): వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి కలెక్టర్ ఎస్.సత్యనారాయణ నోటీసులు జారీ చేశారు. సాక్షి దినపత్రికలో మోసం చేయడంలో డిగ్రీ చేశారన్న కథనంతో పాటు మరో ఆర్టికల్‌ను ఎందుకు పెయిడ్ ఆర్టికల్‌గా పరిగణించకూడదు? అన్న అంశంపై 24 గంటల్లో వివరణ ఇవాలని కలెక్టర్ షోకాజ్ నోటీసులు శుక్రవారం జారీ చేశారు.

కడప టు నంద్యాల

● ఓటర్లకు డబ్బుల పంపిణీలో కీలకం వారే
● పోలీసులకు పట్టుబడిన 51 మంది
● వీరిలో యువకులు, విద్యార్థులే అధికం
● రూ.12.73 లక్షలు సీజ్ చేసిన పోలీసులు

ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాలలో ఓటుకు రేటు కడుతూ.. కరెన్సీ కట్టలను విప్పుతున్నారు. ఒక్కో ఓటుకు రూ.1000 నుంచి రూ.2,000 వరకు పంపిణీ చేస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ఓటర్లకు నోట్లు పంపిణీ చేస్తూ 51 మంది వైసీపీ కార్యకర్తలు పట్టుబడ్డారు. వారి నుంచి రూ.12.73 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఓట్ల కోసం నోట్ల పంపిణీ ఎలా సాగుతుందో ఇట్టే తెలుస్తోంది. డబ్బుల పంపిణీలో కడప జిల్లా నుంచి వచ్చిన యువత, విద్యార్థులు ఉన్నట్లు గుర్తించారు. అడ్డదారిలో గెలవాలని విద్యార్థుల జీవితాలను వైసీపీ పణంగా పెడుతోందని మంత్రులు మండిపడ్డారు.

నంద్యాల ఉప ఎన్నిక పోరు చివరి అంకానికి చేరుకుంటోంది. ఓటర్ల తీర్పునకు గడువు ఐదు రోజులే. బరిలో 15 మంది అభ్యర్థులు ఉన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి మధ్యనే పోరు సాగుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్, ఆర్‌పీఎస్ అభ్యర్థి భవనాశి పుల్లయ్య సైతం సత్తాచాటేందుకు సై అంటున్నారు. ఈ ఎన్నిక వైసీపీకి జీవన్మరణ సమస్యగా మారిందని.. అందుకే ఆ పార్టీ ఓటుకు రేటు కడుతూ డబ్బుల పంపిణీ చేపడుతోందని మంత్రులు ఫైర్ అవుతున్నారు. వైసీపీ ఓటమి భయంతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తోందని అధికార పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. శుక్రవారం నంద్యాల పట్టణ, పరిసర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లను లెక్కపెట్టి.. రూ.1000 ప్రకారం పంపిణీ చేస్తుండగా పోలీసులు దాడులు చేశారు. 51 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.12.73 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిఘాకు దొరకకుండా కొన్ని బృందాలు పట్టణ వార్డులు, గ్రామాల్లో పంపిణీ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

డబ్బుల పంపిణీలో కడప జిల్లా వాసులు

నంద్యాల ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తూ పట్టుబడిన వారిలో కడప జిల్లాకు చెందిన యువకులు, విద్యార్థులు ఉన్నట్లు గుర్తించారు. కడప జిల్లా వైసీపీకి చెందిన ఓ కీలక ఎమ్మెల్యే పీఏతో పాటు పులివెందుల, కడప ప్రాంతాలకు చెందిన పలువులు ప్రజాప్రతినిధులు కూడా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వారిపై గట్టినిఘా పెట్టారు. ఆయా ప్రాంతాలకు చెందిన యువత, విద్యార్థులను బృందాలుగా విడదీసి ఒక్కో వార్డుకు కొందరిని పంపించి.. వారి ద్వారా ఓటుకు నోటు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఈ తతంగమంతా ఆ ప్రాంతానికి చెందిన ద్వితీయ శ్రేణి నాయకుల కన్ను సన్నల్లో సాగుతున్నట్లు తెలుస్తోంది. స్థానికులను ఉపయోగిస్తే పోలీసులు గుర్తిస్తారని పక్కా ప్రణాళికతో కడప, ప్రకాశం, గుంటూరు వంటి జిల్లాల నుంచి యువతను రప్పించి నోట్ల పంపిణీకి తెరతీసినట్లు తెలుస్తోంది. నాలుగైదు ప్రాంతాల్లో దాడులు చేస్తే 51 మందిని పోలీసులు అరెస్టు చేశారంటే.. 235 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎంత మంది డబ్బుల పంపిణీ చేస్తున్నారో ఇట్టే తెలుస్తోంది. గ్రామాల్లో అయితే అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఇంటింటికి వెళ్లి పడుకున్న వాళ్లను లేపి.. ఎంత మంది ఉన్నారో లెక్కపెట్టి అన్నివేలు పంపిణీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ లెక్కన ఒక్క రోజే కోట్లాది రూపాయలు పంపిణీ జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. మిగిలిన ఐదు రోజుల్లో భారీగా నగదు పంపిణీ చేసే అవకాశం ఉండటంతో పోలీసులు భారీ ఎత్తున నిఘా పెట్టారు.

విద్యార్థుల జీవితాలతో..

నిన్నమొన్నటి వరకు హైదరాబాద్, కర్నూలు, ఆదోని వంటి ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థుల ద్వారా నగదు రవాణా చేసి నంద్యాలలోని ముఖ్య కార్యకర్తల ఇళ్లల్లో డంప్ చేసిన ఓ ప్రధాన పార్టీ.. ఇప్పుడు యువత, విద్యార్థుల ద్వారానే పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు సమాచారం. పోలీసులు అరెస్టు చేసిన వారిలో విద్యార్థులు ఉండటం ఈ ఆరోపణలకు బలం చేకూరుతోంది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్న విద్యార్థులపై కేసులు పెడితే వారి భవిష్యత్తు నాశనం అవుతుందని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయడమే నేరం. ఆ డబ్బును అభం శుభం తెలియని విద్యార్థులతో పంపిణీ చేయించడం మరీ నేరం. విద్యార్థులతో డబ్బులు పంపిణీ చేయించిన ఆ పార్టీ అభ్యర్థిని ఎన్నికల్లో అనర్హుడిగా ప్రకటించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

గంప గుత్తగా ఓట్లుంటే భారీ డిమాండ్

ఓటుకు రూ.1000 పంపిణీ చేస్తున్నారు. అదే ఒక ఇంట్లో పది మంది ఓటర్లు ఉంటే వారికి మరీ డిమాండ్ పెరిగింది. పది ఓట్లు ఏకపక్షంగా ఒకే పార్టీ అభ్యర్థికి వేయడమే కాదు.. ఈ రోజు నుంచి పోలింగ్ వరకు ఆ ఇంట్లో నుంచి ఒకరు సదరు పార్టీ స్థానిక నాయకుల వెంట తిరిగితే రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు ఇస్తున్నట్లు సమాచారం. ఇలా గంప గుత్తగా ఓట్లు ఉన్న కుటుంబాన్ని గుర్తించి నోటుతో గాలం వేస్తున్నారు. నంద్యాల పట్టణంతో పాటు నంద్యాల, గోస్పాడు మండలాల్లో ప్రతి పల్లెలో గంపగుత్తగా ఓట్లు ఉన్న ఉమ్మడి కుటుంబాలను గుర్తించి వారిని తమ ఖాతాలో వేసుకోవడానికి పోటీ పడుతున్నారు. ఈ విషయంలో ఓడిపోతామనే భయపడుతున్న ఓ పార్టీ మరింత ముందుకెళ్తున్నట్లు సమాచారం. తమ పార్టీ స్థానిక ద్వితీయ శ్రేణి నాయకుడి ద్వారా ఇలాంటి కుటుంబాలను గుర్తించి రాత్రికి రాత్రే డబ్బులు చేరుస్తున్నారు.

నగదు డంప్‌లు..

నంద్యాల పట్టణం, రూరల్, గోస్పాడు మండలంలో హైదరాబాద్, కర్నూలు, ఆదోని, బెంగుళూరు, బళ్లారి తదితర ప్రాంతాల నుంచి ఓ పార్టీ నాయకులు తెప్పించి నిల్వ చేసిన 15 నగదు డంప్‌లను నిఘా వర్గాలు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఆ డంప్‌ల్లో రూ.కోట్లు ఉండవచ్చని సమాచారం. ఇదే విషయాన్ని ఏసీబీ అధికారులకు సైతం సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

మహిళల వాహనాల్లో నగదు

ఓ ప్రధాన పార్టీకి చెందిన రాష్ట్రస్థాయి నాయకుడి కుటుంబానికి చెందిన మహిళ వాహనంలో భారీ మొత్తంలో నగదు నంద్యాలకు వస్తున్నట్లు నిఘా అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని పోలీసు జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. మేల్కొన్న పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసేలోగా ఆ మహిళ వచ్చిన వాహనం మాయమైనట్లు విశ్వసనీయ సమాచారం.

నోట్లు పంచుతూ దొరికిన వైసీపీ కార్యకర్తలు

● విశ్వసనీయత అంటే ఓటుకు నోట్లు పంచడమేనా..? ● జగన్ అడ్డంగా దొరికిపోయారు
● ఉప ఎన్నికలో వైసీపీ రూ. కోట్లు కుమ్మరిస్తోంది ● మండిపడ్డ మంత్రులు

నంద్యాల: నంద్యాలలో శుక్రవారం తెల్లవారు జాము నుంచి ఓటుకు నోట్లు పంచుతూ పట్టుబడ్డ వైసీపీ కార్యకర్తల వ్యవహారంపై రాష్ట్ర మంత్రులు, టీడీపీ ముఖ్య నాయకులు ఫైర్ అయ్యారు. ఉప ఎన్నికలో ఓటమి ఖరారు కావడంతోనే జీర్ణించుకోలేని వైసీపీ ప్రజలను కరెన్సీతో మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

జగన్ అడ్డంగా దొరికిపోయారు
-మంత్రి సోమిరెడ్డి

నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తూ వైసీపీ కార్యకర్తలు పోలీసులకు పట్టుబడటంతో జగన్ అడ్డంగా దొరికిపోయినట్లయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. విశ్వసనీయత అంటే ఇదేనా? అని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భూమా నాగిరెడ్డి కుటుంబీకులు ఓడిపోవాలని జగన్ చేస్తున్న కుట్రలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఓటుకు నోట్లు పంచుతూ వైసీపీ కార్యకర్తలు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడితే.. వారంతా జేబు ఖర్చుల నిమిత్తం పెట్టుకున్న డబ్బులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ఆ పార్టీ నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యార్థులను ఓటుకు నోట్ల పంపిణీకి వినియోగించం నీచమైన చర్య అని ఆయన ఆరోపించారు. టీడీపీ ఓటుకు రూ.5 వేలు పంపిణీ చేస్తోందని ప్రచారం చేసిన జగన్ ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారని మంత్రి ప్రశ్నించారు. వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో కోట్ల రూపాయలు నంద్యాలలో డంప్ చేసి ఓటర్లకు పంచేందుకు ఇక్కడే తిష్ట వేశారని విమర్శించారు.

జగన్, శిల్పా చెరో రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నారు
-ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి

నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి, అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి చెరో రూ.50 కోట్లు నంద్యాలలో ఓటర్లకు పంచేందుకు డంప్ చేశారని అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి ఆరోపించారు. అయినా టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఓట్లు వేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. ప్రజల్లో నమ్మకం లేని నేతలు ఎంత చేసినా, ఎంత తిరిగినా ఫలితం ఉండదని ఎద్దేవా చేశారు.

వైసీపీ బండారం బట్టబయలైంది
-మంత్రి నక్కా ఆనంద్‌బాబు

నంద్యాల ఉప ఎన్నికలో కుట్రలు, కుతంత్రాలతో డబ్బులు వెదజల్లి ప్రజలను ప్రలోభపెట్టి గెలవాలని చూస్తున్న వైసీపీ బండారం బట్టబయలైందని మంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు. నోట్లు పంచుతూ వైసీపీ నాయకులు పట్టుబడితే దాన్ని కప్పిపుచ్చుకోడానికి ఆ పార్టీ నాయకులు తప్పును ఇతరులపై రుద్దాలని చేస్తున్నారని అన్నారు.



వన్‌టౌన్ పోలీసు స్టేషన్ వద్ద వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

వైసీపీ జిమ్మిక్కులు జనం నమ్మరు: మంత్రి పరిటాల సునీత

● ఆయన ఎన్నటికీ సీఎం కాలేరు
● హుందాగా మాట్లాడటం నేర్చుకోవాలి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ జిమ్మిక్కులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాష్ట్ర మంత్రి పరిటాల సునీత అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా సీఎం కాలేరని, కేవలం కలలకు మాత్రమే పరిమితం కావడం ఖాయమని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై ఇష్టం వచ్చినట్లు జగన్ మాట్లాడటం సరికాదని, హుందా మాట్లాడటం నేర్చుకోవాలని హితవు పలికారు. శోభానాగిరెడ్డి, భూమా నాగిరెడ్డిలతో తనకున్న అనుబంధం మరువలేనిదని మంత్రి పేర్కొన్నారు. గతంలో పెనుగొండలో తాను అభ్యర్థిగా పోటీ చేస్తే శోభానాగిరెడ్డి ఎన్నికల ప్రచారానికి వచ్చారని గుర్తు చేసుకున్నారు. మహిళలంతా తమ ఓటు హక్కును కసిగా వినియోగించుకొని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపు ఇచ్చారు.



మాట్లాడుతున్న మంత్రి పరిటాల సునీత

● విజయం మనదే..


నా గెలుపు.. నీ గెలుపే.. చిన్నారితో బ్రహ్మానందరెడ్డి


మంత్రులు అఖిలప్రియ, సునీత అభివాదం




విజయం మనదే.. బ్రహ్మన్నకు పూలహారం వేస్తున్న మహిళ

● తిరిగి వైఎస్ రాజ్యం


ప్రచారంలో వైసీపీ అధ్యక్షుడు జగన్


ప్రచారంలో టీడీపీ కార్యకర్తలు


ఈ ఆనందక్షణాలు గెలుపుతో పదిలం.. మంత్రి అఖిలప్రియ


మైనార్టీ నాయకునితో మాట్లాడుతున్న పీసీసీ చీఫ్ రఘువీరా


తమ్ముడూ.. మా ఓటు నీకే వేస్తామంటున్న మహిళ

వారే కీలకం

- ఆ మూడు సామాజిక వర్గాలపైనే అందరి దృష్టి
- నంద్యాల ఉప ఎన్నికలో రసవత్తర పోరు
- ఉప ఎన్నికలో గెలుపు, ఓటములు నిర్ణయించేది వారే




నంద్యాల: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గెలుపు, ఓటములను మూడు సామాజికవర్గాల ఓటర్లు శాసించనున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఈ సామాజిక వర్గాల్లోని ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. నంద్యాల నియోజక వర్గంలో మొత్తం 2,19,108 ఓటర్లు ఉన్నారు. మహిళలు 1,11,018, పురుషులు 1,07,778 మంది, ఇతరులు 62, సర్వీస్ ఓటర్లు 250 మంది ఉన్నారు. నంద్యాల పట్టణంలో 1,42,628 మంది, నంద్యాల రూరల్‌లో 47,386, గోస్పాడు మండలంలో 28844 ఓటర్లు ఉన్నారు. ఈ మొత్తం ఓటర్లల్లో మూడు సామాజిక వర్గాల వారు దాదాపు 1.20 లక్షల మంది ఉన్నారు. అభ్యర్థుల గెలుపు ఓటముల్లో వీరే కీలకం కానున్నారు.

కీలకంగా మూడు సామాజిక వర్గాలు..

నియోజకవర్గంలోని నంద్యాల పట్టణంతో పాటు రూరల్ గ్రామాల్లో, గోస్పాడు మండలంలో ముస్లిం మైనార్టీ ఓట్లు అగ్ర భాగాన నిలుస్తున్నాయి. పట్టణంతో పాటు పల్లెల్లో ఉన్న ఓట్లను సరాసరిగా అంచా వేస్తే దాదాపు 48 నుంచి 52 వేల ముస్లిం మైనార్టీ ఓట్లు ఉన్నాయి. మరో పక్క బలిజ సామాజిక వర్గానికి చెందిన దాదాపు 40 నుంచి 43 వేల ఓట్లు రెండో స్థానంలో ఉన్నాయి. మూడో స్థానంలో దాదాపు 18 నుంచి 22 వేల ఆర్యవైశ్యుల ఓట్లు ఉన్నాయి. ఈ లెక్కన దాదాపు మొత్తం ఓట్లల్లో 1.20 లక్షల ఓట్లు కేవలం ఈ మూడు సామాజిక వర్గాలకు సంబంధించినవే ఉన్నాయి. ఈ కులాల ఓటు బ్యాంక్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రధాన రాజకీయ పార్టీలు తమ పట్టు నిలుపుకునేందుకు రాజకీయ సమీకరణలు చేస్తున్నాయి.

మైనార్టీలకు మాత్రమే ఎమ్మెల్యేగా అవకాశం

నియోజక వర్గంలోని ఈ మూడు సామాజిక వర్గాల్లో ముస్లిం మైనార్టీల నుంచే ఎమ్మెల్యే అయ్యారు. నియోజక వర్గం ఏర్పడినప్పటి నుంచి రెడ్డి కులస్థులు ఎక్కువసార్లు ఎమ్మెల్యేలయ్యారు. ముస్లింల నుంచి ఎస్‌బీ నబీసాహెబ్ 1967లో కాంగ్రెస్ నుంచి ఎన్నికయ్యారు. 1985 నుంచి టీడీపీ అసెంబ్లీ టికెట్ ముస్లింలకే కేటాయిస్తూ వచ్చింది. 1985 నుంచి 2004 వరకు ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో మూడుసార్లు ఎన్ఎండీ ఫరూక్ విజయం సాధించారు. ఇక నియోజవర్గంలో సంఖ్యాపరంగా ఎక్కువ ఓట్లు ఉన్న బలిజ, ఆర్యవైశ్యుల నుంచి ఏ రాజకీయ పార్టీ కూడా ఎమ్మెల్యే ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టలేదు.





నంద్యాల నియోజకవర్గంలో కులాల వారీగా ఓట్లు (అంచనా మాత్రమే)

ముస్లిం మైనార్టీలు	48 నుంచి 52 వేల మధ్య
బలిజలు	40 నుంచి 43 వేల మధ్య
ఆర్యవైశ్యులు	18 నుంచి 22 వేల మధ్య
రెడ్డి	12 నుంచి 15 వేల మధ్య
బ్రాహ్మణ	4 నుంచి 6 వేల మధ్య
కమ్మ	3 నుంచి 4 వేల మధ్య
మాలలు	15 నుంచి 18 వేల మధ్య
మాదిగలు	9 నుంచి 12 వేల మధ్య
బీసీలు	**40 నుంచి 45 వేల మధ్య**
1. యాదవులు	6 నుంచి 8 వేల మధ్య
2.బోయలు	8 నుంచి 10 వేల మధ్య
3.నాయిబ్రాహ్మణులు	2 నుంచి 4 వేల మధ్య
4.పద్మశాలి	2.5 నుంచి 4 వేల మధ్య
5.రజకులు	దాదాపు 3 వేలు
6.వడ్డెరులు	దాదాపు 3 వేలు
7.గౌడులు	దాదాపు 3 వేలు
8.దూదేకుల	దాదాపు 3 వేలు)
ఇతర చిన్న సామాజిక వర్గాలు దాదాపు 15 వేలు	

మూడు సామాజిక వర్గాల ప్రసన్నం కోసం..

ఉప ఎన్నికలో మైనార్టీ, బలిజ, ఆర్యవైశ్య ఓటర్లను ప్రసన్నం చేసుకోడానికి పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి. ఆయా సామాజిక వర్గాల ప్రముఖులు, ప్రభావశీలమైన వ్యక్తుల చుట్టూ అభ్యర్థులు తిరుగుతున్నారు. ఇప్పటికే వారిని వ్యక్తిగతంగా కలిసి ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ఇలా ఉప ఎన్నికల సమరం ఆ మూడు కులాల చుట్టూ తిరుగుతోంది. ఇరు పార్టీల నాయకులు ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

నంద్యాల నుంచి పీవీ ప్రపంచ రికార్డు


నంద్యాల బహిరంగ సభలో ప్రసంగిస్తున్న పీవీ నరసింహారావు(ఫైల్)

నంద్యాల: భారత ప్రధాన మంత్రిగా నంద్యాల పార్లమెంట్ స్థానం నుంచి ప్రపంచస్థాయి మెజారిటీతో గెలిచి పీవీ నరసింహారావు రికార్డు సృష్టించారు. 1991 సార్వత్రిక ఎన్నికల్లో పీవీ నరసింహారావు ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేయలేదు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ప్రధాని అభ్యర్థి రాజీవ్‌గాంధీ తమిళనాడులోని శ్రీపెరంబదూర్ ఎన్నికల సభలో ఎల్‌టీటీఈ ఆత్మాహుతి దాడిలో మరణించారు. తర్వాతి పరిణామాల్లో దీంతో కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావును ప్రధానిగా ఎన్నుకుంది. దీంతో ఆయన నంద్యాల నుంచి ఎంపీగా పోటీ చేశారు. నంద్యాల సిట్టింగ్ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి రాజీనామా చేసి పీవీకి అవకాశం ఇచ్చారు. ఈ ఎన్నికలో పీవీ 5.80 లక్షల మెజార్టీతో గెలిచారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రంలో పూర్తి మెజారిటీ లేకున్నప్పటికీ పీవీ 5 సంవత్సరాల పాటు ప్రధాన మంత్రిగా పాలన సాగించారు. అప్పట్లో పీవీకి పోటీగా ఎన్‌టి రామా రావు టీడీపీ తరపున అభ్యర్థిని రంగంలోకి దించలేదు. 1996లో పీవీ గెలుపొందినప్పటికీ ఒరిస్సాలోని బరంపురం నుంచి కూడా గెలవడంతో నంద్యాల స్థానానికి రాజీనామా ఇచ్చారు.




కోటి నమస్కారాలు..


బ్రదర్.. కాంగ్రెస్‌ను మరువొద్దు : మాజీ కేంద్ర మంత్రి కోట్ల


మాట్లాడుతున్న మంత్రి అఖిల


బస్సులో వెళుతున్న ప్రయాణికులకు మంత్రుల నమస్కారం


టీడీపీకి ఓటెయ్యమని చిన్నవ్యాపారులను కోరుతున్న డా. రవికృష్ణ


మైనార్టీ నాయకులతో మాట్లాడుతున్న మంత్రులు సునీత, అఖిలప్రియ


మంత్రి అఖిలప్రియపై అభిమానులు పూలవర్షం



ఇరుకు సందుల్లో మంత్రి సునీత

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: -------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరీ : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు
(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి
18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు
(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B
32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E
33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K
34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J
35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A
36. P అంటే x, Q అంటే ÷, R అంటే -, S అంటే +, అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. A అంటే +, B అంటే x, C అంటే -, D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F
40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	21) సి	29) సి	37) ఎ
		14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
1) బి	7) సి	15) సి	23) సి	31) బి	39) ఎ
2) ఎ	8) ఎ	16) బి	24) డి	32) డి	40) ఎ
3) సి	9) డి	17) సి	25) బి	33) ఎ	41) సి
4) ఎ	10) బి	18) డి	26) ఎ	34) సి	42) ఎ
5) ఎ	11) బి	19) సి	27) సి	35) డి	43) సి
6) బి	12) ఎ	20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డీఏఐ

హైదరాబాద్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డీఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఏఫెఐ/ ఎల్‌ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట   బి) అనెలిడా
సి) ఆర్ద్రోపోడా   డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప   బి) క్షీరదం   సి) పక్షి   డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫిడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము   బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం   డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు   బి) అమీబా   సి) వానపాము   డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త   బి) డేవిల్ ఫిష్   సి) జలగ   డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1   బి) 2   సి) 1 & 2   డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు   బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు   డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2   బి) 4.6   సి) 5.2   డి) 3.3

10. 'బ్లూ బేబీ సింట్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సింట్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46   బి) 45   సి) 23   డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు   2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి   4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4   బి) 3, 4   సి) 2, 3, 4   డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్   బి) డాల్ఫిన్
సి) తిమింగలం   డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్   బి) కెసిన్
సి) కెరాటిన్   డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం   బి) రెటీనా
సి) ప్లీహం   డి) క్లోమం

17. 'ముస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు   బి) గుండె
సి) ఎముకలు   డి) కండరాలు

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ   బి) యూరియ
సి) యూరికామ్లం   డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము   బి) స్పంజిక
సి) బద్దెపురుగు   డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు   డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1   బి) 2   సి) 3   డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప   బి) కప్ప   సి) మొసలి   డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు   బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ   బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ   డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్   బి) మలేరియ
సి) ఫైలేరియ   డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్   బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు   బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9   డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్   బి) పెరికార్డియల్
సి) సైనోవియల్   డి) మస్తిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ   బి) గౌట్   సి) ఫ్లోరోసిస్   డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో   బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్   డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32   బి) 16   సి) 25   డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం   బి) క్లోమం
సి) మూత్రపిండం   డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష   బి) అధివృక్క
సి) అవటు   డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి   బి) కాలు   సి) చెవి   డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు   బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం   డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్   బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్   డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్   బి) ఎవిడిన్   సి) కెరాటిన్   డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు   ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి   బి. కేంద్రకం
3. కణ భాండాగారం   సి. రిక్తిక
4. కణ వంటశాల   డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి   బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి   డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4   బి) 2   సి) 8   డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్   బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్   డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్   బి) తిమింగలం
సి) గబ్బిలం   డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా   బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్   డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్   బి) క్యాన్సర్   సి) ఎయిడ్స్   డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి   బి) విటమిన్-సి
సి) విటమిన్-కె   డి) విటమిన్-ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు   బి) వరి రకాలు
సి) మామిడి రకాలు   డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము   బి) బొద్దింక   సి) కప్ప   డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్   బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్   డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి
2) ఎ	10) బి	18) ఎ
3) ఎ	11) డి	19) బి
4) ఎ	12) డి	20) డి
5) డి	13) డి	21) ఎ
6) బి	14) డి	22) బి
7) సి	15) సి	23) ఎ
8) ఎ	16) ఎ	24) సి

25) ఎ	34) బి	43) సి
26) ఎ	35) డి	44) డి
27) సి	36) ఎ	45) బి
28) సి	37) డి	46) ఎ
29) డి	38) బి	47) బి
30) బి	39) డి	48) ఎ
31) ఎ	40) బి	49) బి
32) ఎ	41) సి	50) డి
33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్‌**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984

- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542

- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**   **ఖాళీలు:** 32

అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.   **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

అనుమతి లేకుండా బోర్లు వేస్తే చర్యలు: తహసీల్దార్

చాగలమర్రి: మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా బోర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మాలకొండయ్య హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడు తూ కొంత మంది రైతులు అధికంగా బోర్లు వేస్తున్నారని పిర్యాదులు అందుతున్నాయని అన్నారు. బోర్లు వేసిన వెంటనే నీరు పడకపోతే వాటిని వెంటనే పూడ్చి వేయాలన్నారు.

అదును దాటినా సీడు పత్తి సాగు

దిగుబడి ప్రశ్నార్థకం

ఆళ్లగడ్డ: ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలైంది. కానీ రైతన్నలు పంటలు సాగు చేసుకునేందుకు కావాల్సిన వర్షం కురవలేదు. రైతన్నలు తొలకరి వర్షాలకే సీడు పత్తి పంటను సాగు చేసుకోవాల్సింది. ఈ నెలలో కొంత మేర వర్షాలు కురుస్తుండటంతో రెండు నెలలు ఆలస్యంగా సీడు పత్తి విత్తనాలను రైతులు నాటుతున్నారు.



పత్తి విత్తనాలు నాటేందుకు ఎద్దులతో చాళ్లు దున్నుతున్న రైతు

చీడపీడలు ఆశించే ప్రమాదం

సీడు పత్తి పంటను రెండు నెలలు ఆలస్యంగా సాగు చేస్తుండటంతో వాతావరణ పరిస్థితులు అనుకూలించక చీడపీడలు ఆశించే ప్రమాదం ఉంది. సాధారణంగా తొలకరి వర్షాలకే పత్తి పంటను సాగు చేస్తే పంట దిగుబడి ఆశాజనంగా ఉంటుంది. కానీ రెండు నెలలు ఆలస్యంగా సాగు చేస్తుండటంతో వాతావరణంలో కలిగే మార్పుల వల్ల పంట దిగుబడి తగ్గుతుంది. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోయే ప్రమాదం ఉంది.

తగ్గిన సాగు విస్తీర్ణం

వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఖరీఫ్‌లో సాగు చేయాల్సిన పంటల విస్తీర్ణం సాధారణం కంటే తగ్గాయి. ఇందులో 2,268 హెక్టార్లలో పత్తి పంటను సాగు చేయాల్సింది. కానీ ఇప్పటివరకు 564 హెక్టార్లలో బోర్ల కింద సాగు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు 200 హెక్టార్లలో సీడు పత్తిని సాగు చేస్తున్నారు.

పంట సాగుకు ఇబ్బంది లేదు



సీడు పత్తి పంటను ఆలస్యంగా సాగు చేస్తుండటంతో 105 రోజులకు బదులు 95 రోజుల క్రాసింగ్ చేస్తే బా గుంటుంది. ఆ తరువాత కమర్షియల్ పత్తిగా పంటను మార్చుకుంటే రైతులకు లాభసాటిగా ఉంటుంది. చీడపీడల ప్రభావం ఉండదు.

- ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఏవో, ఆళ్లగడ్డ

5 ఎకరాల్లో సీడు పత్తి సాగు చేశా



సీడు పత్తి పంటను ఐదెకరాల్లో సాగుచేశా. కానీ ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా కురిశాయి. పంటపై వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోతే దిగుబడి తగ్గుతోంది. పంటపై మంచి దిగుబడులు సాధించేందుకు వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తా.

- వెంకటయ్య, రైతు, పడకండ్ల

'ఉపాధి లక్ష్యాలు సాధించకపోతే చర్యలు'



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ సాంబశివరావు

చాగలమర్రి: గ్రామాలలో ఉపాధి హామీ లక్ష్యాలను సాధించకపోతే చర్యలు తప్పవని బనగానపల్లె ఉపాధి ఏపీడీ సాంబశివరావు సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో టీఏ, ఎఫ్ఏల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల పురోగతి మండలంలో పూర్తిగా వెనుకబడి ఉందని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారంపండ్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఉపాధి హామీ నిధులతో క్రీడా మైదానాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బాలుర ఉన్నత పాఠశాల, ముత్యాలపాడు ఎస్సీజీ పాఠశాలకు రూ.10 లక్షలు నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీలత, ఏపీవో రామసుబ్బయ్య పాల్గొన్నారు.

కూలీలకు అవగాహన కల్పించండి: ఎంపీడీవో

రుద్రవరం: ఉపాధి కూలీలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో నీరజ సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి ఉపాధి సిబ్బంది, మేట్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మేట్లు, సీనియర్ మేట్లతో ఉపాధి కూలీల వివరాలను ఎంపీడీవో నీరజ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం రూ.197 అందిస్తుందని అన్నారు. మన మండలంలో ప్రతి కూలీ రూ.116 మాత్రమే వేతనం తీసుకుంటున్నారని అన్నారు. ఉపాధి పనుల వద్ద ప్రథమ చికిత్స బాక్సులు తప్పనిసరిగా ఉంచాలని అన్నారు. ఒ క్కొక్క పంచాయతీ పరిధిలోని ఉపాధి పథకం సంబంధించి 7 రకాల రిజిస్ట్రర్లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ రవిశేఖర్‌రెడ్డి, కోర్నెలు, నరసింహరావు, టీఏలు, సీనియర్ మేట్లు పాల్గొన్నారు.

సత్ప్రవర్తన అలవర్చుకోవాలి: ఎస్ఐ



ఎర్రచందనం నిందితులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ మోహన్‌రెడ్డి

చాగలమర్రి: ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని ఎస్ఐ మోహన్‌రెడ్డి సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ముత్యాలపాడు గ్రామానికి చెందిన ఎర్రచందనం నిందితులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఎర్రచందనం అక్రమ రవాణాకు సహకరించవద్దని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసులు పాల్గొన్నారు.

'జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలి'



పోస్టాఫీసు వద్ద బైఠాయించిన జీడీఎస్ ఉద్యోగులు

చాగలమర్రి: జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు యేసుబు ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. శుక్రవారం పోస్టాఫీసు వద్ద గ్రామీణ తపాలా ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి ఓబన్న, కోశాధికారి చెన్నయ్య, సభ్యులు రఫి, షబాన, రామకృష్ణారెడ్డి, శివరామకృష్ణ పాల్గొన్నారు.

రేపు వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్ష

చాగలమర్రి: మండలంలోని వయోజనులకు ఆదివారం ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలకు మండలంలోని వయోజనులు హా జరుకావాలన్నారు. 18 గ్రామ పంచాయతీల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తామని, ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ఆళ్లగడ్డ: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో చనిపోయిన గుర్తు తెలియని వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించినట్లు బృందావన్ బీఈడీ, డీఈడీ కళాశాలల ప్రిన్సిపాల్ ఈపనగండ్ల శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఈ వృద్ధుడు వారం రోజుల క్రితం పట్టణంలోని సంతమార్కెట్ వద్ద దినావస్థలో పడి ఉండగా అతన్ని చేరదీశామన్నారు. ఆయనకు ఎవరూ లేకపోవడంతో తమ కళాశాల విద్యార్థులు ఎర్రిస్వామి, రాజు, ఎలిషు, తిరుమలేష్, చందు దినేష్, రామకృష్ణ, పూలవ్యాపారి స్టాలిన్‌తో కలిసి అంత్యక్రియలు నిర్వహించామన్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్ 90 శాతం పూర్తి'

ఉయ్యాలవాడ: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్లు వేయడం 90 శాతం పూర్తి చేశామని వైద్యాధికారి భారతి తెలిపారు. శుక్రవారం ఉయ్యాలవాడలోని 186 మంది అంగన్‌వాడీ చిన్నారులకు వ్యాక్సిన్ వేసినట్లు ఆమె తెలిపారు. మండలంలో 3,762 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 3,150 మందికి వ్యాక్సిన్లు వేసినట్లు తెలిపారు. ఎంపీహెచ్ఈవోలు దస్తగిరిరెడ్డి, రాజేశ్వరి, ఏఎన్ఎం ఆశీర్వాదమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త రాజేశ్వరి పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి విద్యార్థుల ఎంపిక





ఎంపికైన విద్యార్థులు హర్షిత, హరిష్‌బాబు, పరిమళ

ఉయ్యాలవాడ: ఉయ్యాలవాడలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న ఇంటర్ విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దాదాపీర్ శుక్రవారం తెలిపారు. పి.హర్షితకు పది ఫలితాల్లో 9.5 పాయింట్లు, ఎం.హరిష్‌బాబుకు 9.5 పాయింట్లు వచ్చాయని అన్నారు. హర్షిత శ్రీశైలం, హరిష్‌బాబు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

రుద్రవరం: రుద్రవరం కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో పదో తరగతి పాసైన బైరె పరిమళ ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు శుక్రవారం తల్లిదండ్రులు మోహన్, ఆశీర్వాదమ్మ తెలిపారు. పదో తరగతిలో 9.2 పాయింట్లు సాధించిందని అన్నారు. ఎస్సీ కెటగిరిలో ఒంగోలు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈనెల 23న కడప జిల్లా ఇడుపులపాయలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఉత్తర్వులు అందాయని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని పరిమళను కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయినులు అభినందించారు.

వాసవీమాతకు పూజలు

చాగలమర్రి: స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వాసవీ మాతకు ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వెండి రథంలో వాసవీ మాతను అధిష్ఠించి ఊరేగించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు క్రిష్ణంప్రసాదు, శివయ్య, మల్లికార్జున, జనారన్, లక్ష్మీనారాయణ, నాగేంద్రగుప్త, భాస్కర్, వెంకటేశ్వర్లుబాబు, నాగేంద్రకుమార్, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.



వాసవీమాతకు పూజలు చేస్తున్న ఆర్యవైశ్య మహిళలు

మద్యం సీసాల స్వాధీనం

రుద్రవరం: మండలంలోని బి.నాగిరెడ్డిపల్లె మెట్ట సమీపంలో అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తున్నారని సమాచారం అందడంతో శుక్రవారం దాడి చేసినట్లు ఎస్‌ఐ హనుమంతయ్య తెలిపారు. ఈ దాడిలో బి.నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పడమటి చీమ నరసింహుడు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని 18 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ వ్యక్తిని విచారించగా మద్యం సీసాలను రుద్రవరం వైన్స్ షాపు నుంచి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నట్లు చెప్పారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

'బాలామృతం సక్రమంగా పంపిణీ చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీడీపీవో సావిత్రిదేవి

చాగలమర్రి: అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం సక్రమంగా పంపిణీ చేయాలని ఏసీడీపీవో సావిత్రిదేవి తెలిపారు. శుక్రవారం చాగలమ్మ గ్రామ దేవత వద్ద అంగన్‌వాడీ వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల, వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులను అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. సూపర్‌వైజర్ దస్తగిరమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థి గణన సర్వే పూర్తి: ఎంఈవో

రుద్రవరం: మండలంలో నిర్వహించిన విద్యార్థి సర్వే పూర్తయిందని ఎంఈవో సాహెబ్‌హుసేన్ శుక్రవారం తెలిపారు. మండలంలోని 42 గ్రామాల్లో సర్వే చేయగా 131 మంది బడి బయట పిల్లలను గుర్తించామని అన్నారు. ఈ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు. 14 ఏళ్ల లోపు పిల్లలందరు పాఠశాలలో చదువుకునేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. బడిఈడు పిల్లలతో పని చేయించటం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్ సమస్య పరిష్కరించాలి'

చాగలమర్రి: మండలంలోని ఎం.తండా గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించాలంటూ గిరిజనులు ఆందోళన చేశారు. శుక్రవారం గిరిజనులు రామనాయక్, హనుమనాయక్, మంగెనాయక్ మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిన అధికారులు పట్టించుకోవటం లేదని వాపోయారు.



కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను చూపిస్తున్న గిరిజనులు

రాత్రి వేళలో బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. ఈవిషయాన్ని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు

ఆళ్లగడ్డ: పట్టణ ఆర్యవైశ్య మహిళా మండలి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మండలి అధ్యక్షురాలిగా హరిత, కార్యదర్శిగా సుజాత, కోశాధికారిగా రత్నమ్మ, ఉపాధ్యక్షురాలిగా లలితలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంచే కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలు నూతల వాసంతి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కోశాధికారి మహాలక్ష్మి, నంద్యాల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు నోటు పుస్తకాల పంపిణీ

ఆళ్లగడ్డ: పట్టణంలోని మదర్‌థెరిసా అనాథ ఆశ్రమంలో చదువుకుంటున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసినట్లు నిర్వాహకుడు సంజీవకుమార్ తెలిపారు. శుక్రవారం నంద్యాలకు చెందిన మెకడెమ్ స్మైల్ అసోసియేషన్ సభ్యులు మల్లికార్జున, హరి, శివ నోటు పుస్తకాలు ఇచ్చారన్నారు. వీటిని విద్యార్థులకు అందజేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్టీఫెన్, సంజయ్, యాకోబు, సుబ్బారెడ్డి, శీను పాల్గొన్నారు.

కార్యదర్శులకు ట్యాబ్‌పై అవగాహన

రుద్రవరం: రుద్రవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శులకు డీఆర్‌డీఏ కో-ఆర్డినేటర్ వెంగన్న ట్యాబ్‌పై అవగాహన కల్పించారు. ట్యాబ్‌లలో కొత్తగా వచ్చే సాంకేతిక మార్పులపై రుద్రవరం, శిరివెళ్ల, చాగలమర్రి మండలాల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

'దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ వరం'



దివ్యాంగ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సుబ్బనర్సయ్య

చాగలమర్రి: దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్యం వరం లాంటిదని వైద్యుడు సుబ్బనర్సయ్య అన్నారు. శుక్రవారం భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను వారి తల్లిదండ్రులు భవిత కేంద్రంలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో అనూరాధ, ఐఈఆర్టీలు సీతారామయ్య, మోహిణిలత, సీఆర్పీ అమీర్‌ఖాన్ పాల్గొన్నారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఆనందో బ్రహ్మ
భవాని:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	ఫిదా

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	50
వంకాయలు	60
బంగాళాదుంప	30
మట్టికాయలు	20
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	60
క్యాబేజీ	30
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	25
చిక్కుడు కాయలు	40
అల్లం	80

వర్షం కోసం గోమాతకు పూజలు



గోమాతకు పూజలు చేస్తున్న మహిళలు

ఉయ్యాలవాడ: మండలంలోని కాకరవాడ గ్రామంలో శుక్రవారం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోమాతను పసుపు, కుంకుమ తలపై ఉంచి, పూలమాలలతో ప్రత్యేక అలంకరించారు. సాయంత్రం మేళతాళాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. ఇంటింటి వద్దకు గోమాతను తీసుకెళ్లటంతో మహిళలు కాయ కర్పూరం సమర్పించి భక్తితో పూజించారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ సుబ్బారెడ్డి, శివశంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చాగలమర్రి: చాగలమర్రిలోని పెద్దమకానం వీధిలో సీతారామ ఆలయంలో వర్షం కురవాలని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని దాతలు పవన్‌కుమార్, హరికృష్ణలు ప్రారంభించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నదానం స్వీకరించారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకుడు కృష్ణయ్య, రామచంద్రుడు, హరికృష్ణ, బలిజ సంఘం అధ్యక్షుడు గుత్తి నరసింహుడు, నరసింహ ప్రసాదు, వాసు, తిరకప్ప, చక్రపాణి పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దాత పవన్‌కుమార్

'రెండు గ్రామాల్లో పాఠశాలల ఏర్పాటుకు నివేదికలు'

రుద్రవరం: మండలంలోని చిత్రేణిపల్లె పంచాయతీ మజరా గ్రామం బాలస్వామి బావి తండా, కొత్త వెలగలపల్లె గ్రామాల్లో ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు అనుమతి కోసం జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదికలు పంపించినట్లు శుక్రవారం ఎంఈవో సాహెబ్‌హుసేన్ తెలిపారు. బాలస్వామిబావి తండాలో పాఠశాల ఏర్పాటు చేయటానికి ప్రత్యేక తరగతి గదులు లేవని అన్నారు. కానీ అక్కడి విద్యార్థులు మరో గ్రామానికి వెళ్లటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు. గత ఏడాది కూడా తండాలో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశామన్నారు. కొత్త వెలగలపల్లెలో పాఠశాల గదులు ప్రభుత్వం నిర్మించినవే ఉన్నాయన్నారు. గతంలో అక్కడ విద్యార్థులు లేకపోవటంతో పాఠశాలను తాత్కాలికంగా మూసివేశామన్నారు. కొత్తవెలగలపల్లె గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలను తెరిపించాలని కోరారన్నారు. ఈ రెండు గ్రామాల్లో పాఠశాలల ఏర్పాటుకు నివేదికలు పంపించామని తెలిపారు.

ఆర్యవైశ్య మహిళల సుమంగళి వ్రతం



సుమంగళి వ్రతం చేస్తున్న ఆర్యవైశ్య మహిళలు

ఆళ్లగడ్డ: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సుమంగళి వ్రతాన్ని నిర్వహించినట్లు ఆర్యవైశ్య మహిళామండలి అధ్యక్షురాలు దేవిశెట్టి హరిత, కార్యదర్శి కొత్తి సుజాత తెలిపారు. శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని ఈ వ్రతాన్ని చేసినట్లు వారు తెలిపారు. మహిళలకు సకల సౌభాగ్యాలు, సుమంగళిగా జీవించాలని పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వినోద్‌కుమార్, కార్యదర్శి ధనుంజేయుడు, 300 మంది మహిళలు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అనుకూలం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పనితీరును బట్టి అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రేడింగ్: ఐసీడీఎస్ పీడీ

కర్నూలు(కలెక్టరేట్): స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రేడింగ్ ఇవ్వనున్నారు. కేంద్రాల్లో విద్యార్థులు, టీచర్, ఆయాల హాజరు శాతం, నిల్వ ఉన్న వస్తువుల వివరాలు, గర్భిణులు, బాలింతల నమోదు శాతం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రేడింగ్ ఇస్తామని పీడీ జుబేదా బేగం తెలిపారు. జిల్లాలో 16 ప్రాజెక్టుల పరిధిలో 3,549 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటికి 2,34,176 మంది చిన్నారులు, అమృత హస్తం పథకం కింద గర్భిణీలు 39,270 మంది, బాలింతలు 33,581 మంది హాజరవుతున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి మార్కులు 75 శాతానికిపైగా ఉంటే 'ఎ' గ్రేడ్, 65 నుంచి 75 శాతం లోపు ఉంటే 'బి' గ్రేడ్, 50నుంచి65 శాతం లోపు ఉంటే 'సి' గ్రేడ్, 50 శాతం కంటే తక్కువగా ఉంటే 'డీ' గ్రేడ్‌గా గుర్తిస్తామన్నారు. త్వరలో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆమె చెప్పారు.

వేతనాల పెంపుపై హర్షం

● సర్వశిక్ష అభియాన్ సిబ్బందికి ఆగస్టు నుంచి కొత్త జీతాలు

కర్నూలు(ఎడ్యుకేషన్): వేతనాల పెంపుపై సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా అరకొర జీతాలతో విధులు నిర్వహించే వారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపు జీవోను విడుదల చేసింది. జిల్లాలో మొత్తం 1500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 96 మంది ఐఈఆర్‌టీఎస్, 38 మంది పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్, 54 మంది కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్, 358 మంది సీఆర్టీస్, 50 మంది పీఈటీలు, 53 మంది ఏఎన్ఎంలు, 200 మంది కుక్‌లు, సహాయ కుక్‌లు, 105 మంది వాచ్‌మెన్‌లు, 79 మంది, సీఆర్‌పీలు 206 మంది, స్వీపర్స్ 51 మంది అటెండర్స్, 51 మంది కోఆర్డినేటర్స్, 51 మంది మెసెంజర్స్‌గా పనిచేస్తున్నారు. పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్‌కు రూ. 12,000, మెసెంజర్స్‌కు రూ. 12,000, డీఎల్ఎంటీ, ఐఈఆర్‌టీలకు రూ. 17,500, సీఆర్‌పీలకు రూ. 17,755, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్‌కు రూ. 15,000, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌కు రూ. 25,000, సీఆర్‌పీఎస్‌కు రూ. 19,000లుగా నిర్ణయిస్తూ ఎస్ఎస్ఏ ఎస్‌పీడీ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు నుంచి పెంచిన జీతాలు అమలులోకి వస్తాయి.

పులికనుమకు తొలగిన ప్రధాన అడ్డంకి

● కాల్వ తవ్వకానికి అటవీ శాఖ అమోదం

కర్నూలు(అగ్రికల్చర్): పులికనుమకు ఫారెస్టు క్లియరెన్స్ వచ్చేసింది. చెన్నైలోని ప్రధాన అటవీశాఖ కార్యాలయం వద్ద అటవీభూమి జలవనరుల శాఖకు బదలాయింపు ఫైలు రెండేళ్లుగా పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఎట్టకేలకు ఈ నెల 1వ తేదీన కేంద్ర అటవీశాఖ నుంచి జీవో నెం. 44 విడుదల చేశారు. పులికనుమ ప్రాజెక్టు పనులకు ప్రధాన అడ్డంకిగా ఉన్న అటవీ అనుమతి రావడంతో జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. పులికనుమ ప్రాజెక్టు ప్రధాన కాల్వ 1.8 కి.మీ అటవీశాఖ పరిధిలోని భూమిలో తవ్వాల్సి ఉంది. 4.88 హెక్టార్ల భూమి కాల్వ తవ్వకానికి కావాల్సి ఉందని 2015లో జలవనరుల శాఖ ఉన్నతాధికారులు అటవీశాఖకు ఉత్తరం రాశారు. అనుమతి జారీలో అటవీశాఖ ఎంతకూ సంసిద్ధత చూపకపోవడంతో ప్రాజెక్టు పనులు పడకేశాయి. ఎల్ఎల్‌సీ చివరి ఆయకట్టు 50 వేల ఎకరాలకు సాగు నీరందించాలనే లక్ష్యంతో 2003లో గురురాఘవేంద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా 2006లో 1.2 టీఎంసీల సామర్థ్యంతో 500 ఎకరాల పరిధిలో పులికనుమ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.261.19 కోట్లు కేటాయించారు. ఇప్పటికే రూ. 230 కోట్లు ఖర్చు చేసి 87.61 శాతం పనులు పూర్తి చేశారు. పంపుహౌస్ నిర్మాణం అటవీభూమిలో ప్రధాన కాల్వ నిర్మాణంతో పాటు రైల్వే ట్రాక్ కింద హై ఓల్టేజీ లైన్ ఏర్పాటు పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఫారెస్టు క్లియరెన్స్ రావడం వల్ల కాల్వ పనులు కొద్దిరోజుల్లోనే పూర్తయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. హైఓల్టేజీ విద్యుత్ లైను ఏర్పాటుకు సంబంధించి త్వరలోనే డిపాజిట్‌ను చెల్లిస్తామని ఇన్‌చార్జి ఎస్ఈ నారాయణస్వామి తెలిపారు. ఈ నెలాఖరుకల్లా పులికనుమ ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ముఖ్యమంత్రితో ప్రారంభింప జేయాలనే లక్ష్యంతో పనులు పూర్తిచేయనున్నట్లు ఎస్ఈ తెలిపారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(క్వింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	184	2369	4358
ఉల్లి	6377	860	2300
శనగలు	6	5458	5462
కందులు	9	4206	4210

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	513	3546	5625
వేరుశనగ	183	2669	4339
ఆముదం	30	4001	4156

21న 'బట్వారా' పుస్తకావిష్కరణ

● ఉర్దూ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ముజఫర్ అలీ



మాట్లాడుతున్న ఉర్దూ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ముజఫర్ అలీ

కర్నూలు(ఎడ్యుకేషన్): తాను ఆంగ్లం నుంచి ఉర్దూలోని అనువాదం చేసిన బట్వారా పుస్తకాన్ని 21వ తేదీన ఆవిష్కరిస్తున్నట్లు ఉర్దూ యూనివర్సిటీ ఉపకులపతి ముజఫర్ అలీ తెలిపారు. శుక్రవారం స్థానిక ఉర్దూ యూనివర్సిటీలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. 'దేశ విభజన సమయంలో పాకిస్థాన్ ప్రాంతం దారాబి గ్రామంలో నివసించే హిందూ, సిక్కు మిత్రులపై పాకిస్థాన్ ముస్లింలు దాడి చేస్తారు. అప్పుడు గ్రామంలో నివసించే ముస్లింలు వారిని రక్షిస్తారు. తర్వాత హిందూ, సిక్కు కుటుంబాలను సురక్షితంగా భారతదేశానికి పంపించేందుకు ట్రక్ వస్తుంది. వెళ్లే ముందు సిక్కు కుటుంబం ముస్లిం మిత్రుడికి తన ఇంటిని అప్పగించి వెళ్తుంది. స్నేహానికి గుర్తుగా ముస్లిం ఆ ఇంటిని కాపాడుకుంటూ ఉంటాడు. ఆపద సమయంలో ముస్లిం, హిందూ, సిక్కులు సోదర భావానికి ప్రతీకగా నిలుస్తారు' అని ముజఫర్ అలీ పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని ఎస్పీ సింగ్ ఒబెరాయ్ పంజాబీ, ఆంగ్లం, హిందీ భాషలో ప్రచురించారని, తాను ఉర్దూ బాషలో అనువాదం చేశానని చెప్పారు. పుస్తకావిష్కరణకు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.అప్పారావు, దుబాయ్ అపెక్స్ కంపెనీ ఛైర్మన్ ఎస్పీ సింగ్ ఒబెరాయ్, పాటియాలాలోని పంజాబీ యూనివర్సిటీ ఆచార్యులు సార్విజిందర్‌సింగ్ పరమవీరసింగ్, డా.పర్వలీస్ సింగ్ ఉర్దూ యూనివర్సిటీ సలహాదారు నారాయణ హాజరవుతున్నారని పేర్కొన్నారు.

పాలన సౌలభ్యం కోసమే స్థానాల్లో మార్పులు

● పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్

కర్నూలు(హాస్పిటల్): పరిపాలన సౌలభ్యంకోసం ఉద్యోగుల స్థానాలను మార్చినట్లు పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. 47 మంది ఉద్యోగుల స్థానాలను మార్చారు. మూడేళ్ల క్రితం అప్పటి సూపరింటెండెంట్ ఉమహేశ్వర్ ఇదే పని చేశారు. మళ్లీ ప్రస్తుతం సూపరింటెండెంట్ సీనియర్, జూనియర్ క్లర్క్‌ల స్థానాలను మార్పు చేశారు. పాలనా సౌలభ్యంకోసం స్థానాలు మార్చామన్న విషయాన్ని ఉద్యోగులు గుర్తించి సహకరించాలని సూపరింటెండెంట్ కోరారు. అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

'అడ్మిషన్ ఫీజు గడువు పొడిగింపు'

కర్నూలు(ఎడ్యుకేషన్): అంబేద్కర్ దూరవిద్య డిగ్రీ కోర్సులో ప్రవేశానికి అడ్మిషన్ ఫీజు గడువు పొడిగించినట్లు కేంద్ర సహాయ సంచాలకుడు డా.ఎం.అజంతకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుము లేకుండా 24వ తేదీవరకు, రూ.200 ఫైన్‌తో అక్టోబర్ 5 వరకు అడ్మిషన్ ఫీజు చెల్లించవచ్చని, ఇంటర్ పాస్, ఐటీఐ, ఓపెన్ ఇంటర్ పాసైన వారు ప్రవేశానికి అర్హులని పేర్కొన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ట్యూషన్ ఫీజును 24వ తేదీలోపు చెల్లించాలని కోరారు. 2017-18 విద్యాసంవత్సరం నుంచి డిగ్రీలో సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.

'31 వరకు కాన్వకేషన్ ఫీజు గడువు పొడిగింపు'

కర్నూలు(ఎడ్యుకేషన్): రాయలసీమ విశ్వవిద్యాలయం రెండో కాన్వకేషన్ ఫీజు చెల్లింపు గడువును 31వ తేదీ వరకు పొడిగించినట్లు ఆర్‌యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

'కానిస్టేబుళ్ల శిక్షణ తరగతులు ప్రారంభం'



ప్రసంగిస్తున్న డీఐజీ విజయ్‌కుమార్

కర్నూలు: స్థానిక ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లో ట్రైనీ ఎస్‌సీటీపీసీ (ఏఆర్) సిబ్బందికి శిక్షణ తరగతులను బెటాలియన్ డీఐజీ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల శిక్షణా కాలంలో క్రమశిక్షణతో మెలిగి ఆయుధాలు, విధుల గురించి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. శిక్షణకు అనంతపురం నుంచి 41 మంది, తిరుపతి నుంచి 48, చిత్తూరు నుంచి 58, విజయనగరం నుంచి 32, కడప నుంచి 14, నెల్లూరు నుంచి 33 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ శామ్యూల్ జాన్, అడిషనల్ కమాండెంట్ అల్లాబకాష్, ఆర్ఐలు యుగంధర్, వెంకట్రామిరెడ్డి, నరసింహులు, మహబూబ్ బాషా, ఆర్ఎస్సైలు చంద్రశేఖర్, రామకోటయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, గౌతమ్‌నంద, జయ జానకి నాయక, లై **శ్రీరామా:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, లై, ఫిదా, **భరత్ కాంప్లెక్స్:** లై, వాసుకి, దర్శకుడు **విక్టరీ:** బాహుబలి 2.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........
2. SGNI ▸..........
3. FTLI ▸..........
4. CPYO ▸..........

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........
2. వేశంమాస ▸..........
3. కాగారారం ▸..........
4. వాదేయలం ▸..........


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి





స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- ❖ 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- ❖ మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


టీచర్ : !!!!!!!!!


రంగులు వేద్దాం



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce





జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

మల్లన్నకు కేంద్రం కానుక

● శ్రీశైలక్షేత్రాభివృద్ధికి... రూ.47కోట్ల నిధులు
● ప్రసాద్ పథకం కింద విడుదల చేసిన కేంద్రప్రభుత్వం
● భక్తులకు సౌకర్యాల కల్పన, పర్యాటకాభివృద్ధి కోసమే



శ్రీశైలం: శ్రీశైల క్షేత్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.47కోట్ల నిధులు విడుదల చేసింది. పీఆర్ఏఎస్ఏడీ-ప్రసాద్(పిలిగ్రిమైజ్ రెజువెనేషన్ అండ్ స్పిచ్యువల్ ఆమ్మెంటేషన్ డ్రైవ్) పథకం కింద ఈ నిధులు శ్రీశైల దేవస్థానానికి కేంద్రం మంజూరు చేసింది. కేంద్రం ఆదేశాల మేరకు జూలై 15న శ్రీశైల క్షేత్రంలో పర్యటించిన భారత పర్యాటక శాఖ కార్యదర్శి రష్మి వర్మ, అదనపు డైరెక్టర్ జనరల్ మీనాక్షిశర్మ రాష్ట్ర దేవాదాయ, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శులు, దేవస్థానం ఉన్నతాధికారులతో సమీక్షించిన విషయం తెలిసిందే. ఈ నిధులు భక్తుల సౌకర్యాల కల్పన, క్షేత్ర సుందరీకరణకు వెచ్చించాల్సి ఉంది.


ప్రతిపాదిత అంశాలు ఇవి...

సౌకర్యాల కల్పనలో...

● ఆలయప్రాంగణం, తూర్పు మాడవీధుల్లో కళాత్మక, సంప్రదాయ రీతుల్లో ఇత్తడి క్యూలైన్లు ఏర్పాటు చేయడం.
● శిఖరేశ్వరం, పాలధార-పంచధార, హఠకేశ్వరం ఏరియాల్లో ఉద్యాన వనాల ఏర్పాటుతోపాటు మంచినీటి పథకాలు, మరుగుదొడ్లు, విద్యుదీకరణ, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం.
● పంచమఠాల పరిసరాల్లో ఉద్యానవనాలు, కాలిబాట రహదారులు, ఆకర్షణీయ విద్యుదీకరణ.
● క్షేత్రపరిధిలో పలుచోట్ల ఈ-టాయిలెట్స్ ఏర్పాటు చేయడం.
● మినరల్ వాటర్ ప్లాంట్లు, ప్రధాన రహదారుల్లో మార్గసూచికలు ఏర్పాటు చేయడం.
● ఆర్జిత సేవల కోసం వేచి ఉండే భక్తులకు వెయిటింగ్ లాంజ్, సామగ్రి భద్రపరిచే గదులు, క్యాంటిన్ ఏర్పాటు చేయడం.
● ఔటర్ రింగ్ రోడ్డు, యజ్ఞవాటిక తదితర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలను అభివృద్ధి చేయడం.
● పారిశుధ్య చర్యలకు అధునాతన చెత్తకుండీలు, వ్యర్థపదార్థాల సేకరణకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడం.

పర్యాటకాభివృద్ధిలో...

● క్షేత్రపరిధిలో చేపట్టాల్సిన సుందరీకరణ పనుల్లో ప్రధానంగా శివ ఫౌంటెన్, నంది ఫౌంటెన్ ఏర్పాటు, శివపార్వతుల విగ్రహాల ప్రాంగణం, బసవన్న ఉద్యానవనం అభివృద్ధి, శిఖరగోపురం నిర్మాణం తదితర పర్యాటక నిర్మాణాలు ఉన్నాయి.



మల్లన్నకు స్వర్ణ ద్వారాలు

● పూర్తయిన బంగారు రేకుల అమరిక
● రూ.కోటితో సువర్ణ కవచాల తయారీ ● స్వామి అమ్మవార్లకు దాత కానుక

శ్రీశైలం: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయ గర్భాలయ ద్వారాలు బంగారుమయమయ్యాయి. దేవస్థానం ఈవో భరత్‌గుప్తా చొరవతో ఓ దాత ముందుకొచ్చి స్వామిఅమ్మవార్ల కానుకగా ఉభయ గర్భాలయ ద్వారాలకు రూ.కోటి వెచ్చించి స్వర్ణ కవచాలు తయారు చేయించారు. 13న బంగారు కవచాలకు సంప్రోక్షణ జరిగింది. శుక్రవారం వాటి అమరికను అధికారులు పూర్తి చేశారు. ఉభయ గర్భాలయ ద్వారాలకు 220 కేజీల రాగి రేకులకు బంగారు తాపడం చేయించారు. ఇందుకు 1.5 కేజీల బంగారును వినియోగించారు. రాగిరేకులపై 2.60 మైక్రాన్ల మందంతో బంగారు పూత పూయించినట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. స్వామి అమ్మవార్ల ఉభయ గర్భాలయ ద్వారాలకు బంగారు కవచాల అమరికతో నూతన శోభ సంతరించుకుంది. బంగారు కవచాలపై ముద్రించిన లింగోద్భవ మూర్తి, దక్షిణామూర్తి, అర్ధనారీశ్వరమూర్తి, సోమస్కందమూర్తి వంటి పరమేశ్వరుడి రూపాలు, పద్మాలంకరణ, ద్వారపాలకుల రూపాలు ఆకర్షణగా నిలిచాయి. స్వామి అమ్మవార్ల ఉభయ గర్భాలయ విమాన గోపురాలు, ధ్వజస్తంభాలతోపాటు ద్వారాలు సైతం బంగారు మయం కావడంతో స్వామి సన్నిధి మరింత కళ సంతరించుకున్నట్లయింది.

పగిలిన గుడ్ల నుంచి పురుగులు



పగిలి కోడి గుడ్డు నుంచి బయటకు వస్తున్న పురుగులు

● నల్లగా మారిన ఉడికించిన గుడ్లు
మధ్యాహ్న భోజన పథకంలో
● వెలుగు చూసిన వైనం

రుద్రవరం: రుద్రవరం మండలంలోని మాచినేనిపల్లె ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసిన గుడ్లలోంచి పురుగులు బయటికి వచ్చాయి. శుక్రవారం మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు ఇవ్వడానికి ఏజెన్సీ నిర్వాహకులు కోడి గుడ్లు ఉడికించారు. ఈ సందర్భంగా పగిలిన కోడి గుడ్ల నుంచి పురుగులు బైటికి వచ్చాయి. ఉడికించిన కోడి గుడ్లు నల్లగా మారాయి. ఇలాంటి కోడిగుడ్లు పిల్లలకు ఇవ్వవద్దని అవగాహన కల్పిస్తున్నామని ఎంఈవో సాహెబ్ హుసేన్ తెలిపారు.



నల్లగా మారిన ఉడికించిన కోడి గుడ్డు

లక్ష భావాల ఛాయా చిత్రాలు

● సామాజిక రుగ్మతలపై ఎక్కు పెట్టే బ్రహ్మాస్త్రం
● అన్ని రంగాలతో మమేకమైన ఛాయాచిత్ర విభాగం
● నేడు ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవం













కరిగిపోతున్న కాలాన్ని పట్టి బంధించి, జ్ఞాపకాల దొంతరలో భద్రపరిచే శక్తి ఒక్క ఛాయాచిత్రాలకే ఉంది. మేఘాలు మెరిసినా, వాన జాలువారినా, కొండల మధ్య జలపాతాలు దూకినా, నదులు పోటెత్తినా..చెరువు ఎండిపోయినా, రైతు నేల దున్నినా..దున్నిన నేలపై పైరు పచ్చగా పెరిగినా... ప్రతిదీ ఒక అద్భుత ఛాయాచిత్రమే. ప్రకృతి అందాలే కాదు, సామాజిక దౌష్టాలు, విషాదాలు, దుఃఖమూ, కన్నీరు, ధిక్కారాలు, ఆరాటాలు, పోరాటాలు .. అన్నీ ఫొటోగ్రఫీ వల్లే చరిత్రలో భాగమవుతున్నాయి. సామాజిక చైతన్యాన్ని ప్రేరేపిస్తున్నాయి. నేడు ఛాయాచిత్ర దినోత్సవం సందర్భంగా అద్భుత దృశ్యాలు కొన్ని పాఠకుల కోసం..

- కర్నూలు (కల్చరల్)

'మీ ఇంటికి - మీ భూమిలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలి'

హాలహర్వి: మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ హుసేన్‌సాబ్ అన్నారు. శుక్రవారం ఆయన వీఆర్వోల సమావేశంలో మాట్లాడుతూ వీఆర్వోల నిర్లక్ష్యం వల్లే రైతులు నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. ఆయా గ్రామాల వీఆర్వోలు పొలాలపై పూర్తి విచారణ జరిపి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. నివేదికలో తప్పులు ఉండరాదన్నారు. ఒకవేళ నిర్లక్ష్యంగా వీఆర్వోలు వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'ప్రచారంలో ప్రతిష్టను దిగజార్చుకుంటున్న ప్రాంతీయ పార్టీలు'


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆదోని టౌన్: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ తమ ప్రతిష్టను తామే దిగజార్చుకుంటున్నాయని మాజీ జడ్పీ చైర్మన్ తిక్కన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠప్ప, ప్రధాన కార్యదర్శి అఫ్సర్‌బాషా విమర్శించారు. శుక్రవారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరించాల్సిన తెలుగుదేశం, వైసీపీ పార్టీలు పరస్పరం దూషణలకు మాత్రమే పరిమితమవ్వాయని అన్నారు. ఎన్నికల ముందు రుణమాఫీ వాగ్దానం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ఏ ఒక్క మండలంలో కూడా పూర్తిగా రుణమాఫీ చేయలేదన్నారు. ఇక వైసీపీలోని వలస నాయకులు నోరు మెదపని బొమ్మలలాగ ఉండిపోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రాన్నిగాని, దేశాన్నిగాని ప్రణాళికబద్ధంగా పాలించే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందన్న విషయాన్ని ఓటర్లు గమనించే పరిస్థితులు త్వరలో వస్తాయని అన్నారు.

చింతకుంటలో మధ్యాహ్న భోజనం బంద్

హాలహర్వి: మండలంలోని చింతకుంట ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనం నిలిపివేయడంతో విద్యార్థులు ఆకలి మంటలతో ఇబ్బందులకు గురయ్యారు. 200 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో డీలర్ ద్వారా బియ్యం రాకపోవడంతో అన్నం వండలేదని వంట ఏజెన్సీలు తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారుల మధ్యాహ్న భోజనం పట్ల విద్యాధికారులు, తహసీల్దార్ నిర్లక్ష్యం తగదని వారు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. మధ్యాహ్న భోజనం లేక చాలా మంది విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ఈ విషయాన్ని విద్యాధికారి ఈరన్న దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అక్కడ మధ్యాహ్న భోజనం పథకం అమలయ్యేలా చూస్తామని, బియ్యం లేకపోవడం వల్లే సమస్య వచ్చిందని ఆయన సమాధానం ఇచ్చారు. వెంటనే మధ్యాహ్న భోజన పథకం సమస్యను పరిష్కరించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

దళితుల ఆలయ ప్రవేశంపై ఇరువర్గాల రాజీ

ఆస్పరి: మండలంలోని చిరుమాన్‌దొడ్డిలో దళితుల ఆలయ ప్రవేశంపై చోటు చేసుకున్న పరిణామాలపై ఇరువర్గాల పెద్దలు రాజీ అయినట్లు శుక్రవారం సీఐ అబ్దుల్‌గౌస్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ సుశీలమ్మ తెలిపారు. ఈ నెల 12వ తేదీ ధ్వజస్తంభం ప్రతిష్ఠించిన నాటి నుంచి 41 రోజుల తర్వాత గ్రామస్థులందరూ సమష్టిగా ఆలయ దర్శనం చేసుకునేందుకు ఒప్పందం కుదిరినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు మాల్యాద్రి, జిల్లా నాయకులు ఆనందబాబు, మహానంది, వైస్ ఎంపీపీ రామకృష్ణ, ఆస్పరి, ఆలూరు, హాలహర్వి, చిప్పగిరి ఎస్ఐలు వెంకటరమణ, ధనుంజయ, కృష్ణమూర్తి, మస్తాన్‌వలి, ఈవోఆర్డీ వీరరాజు, వీఆర్వో గోవిందరాజులు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, నాయకులు సోమలింగప్ప, అంజినయ్య, మహానంది, నరసన్న పాల్గొన్నారు.

చిన్నహోతూరులో 24 గంటల భజన


సిద్ధరామేశ్వరస్వామి పల్లకోత్సవం చేస్తున్న గ్రామస్థులు

ఆస్పరి: మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో వెలసిన సిద్ధరామేశ్వరస్వామి ఆలయంలో వర్షం కోసం 24 గంటల భజన కార్యక్రమం గురువారం నుంచి శుక్రవారం వరకు నిర్వహించారు. వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ భజనలు చేశారు. భజన ముగిసిన తర్వాత స్వామి పల్లకోత్సవాన్ని గ్రామంలోని వీధులగుండా ఊరేగించారు. ఈ సందర్భంగా అన్ని ఆలయాల్లో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సరస్వతి ఆలయంలో పూజలు

హొళగుంద(ఆలూరు రూరల్): హొళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్మించిన సరస్వతి ఆలయంలో ప్రిన్సిపాల్ సంతోషి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. కళాశాలలో సరస్వతి దేవి విగ్రహం ప్రతిష్ఠించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యుడు శివన్నగౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి, దుర్గప్ప, పంపాపతి, నాగరాజు పాల్గొన్నారు.

పంద్రాగస్టు దాటినా పాత దుస్తులే

పాతబట్టలతోనే పాఠశాలలకు


ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక పాఠశాలలో యూనిఫాం లేకుండా హాజరైన విద్యార్థులు

ఆదోని(అగ్రికల్చర్): పాఠశాలలు తెరిచి రెండు నెలలు పూర్తయినా విద్యార్థులకు ఇంకా ఏకరూప దుస్తులు సరఫరా కాలేదు. విద్యాశాఖ నిర్లక్ష్యం, పంపిణీలో జాప్యం వల్ల విద్యార్థులకు ఈ సంవత్సరంలోనూ ఎదురుచూపులు తప్పడం లేదు. గతానికి భిన్నంగా మార్పులు చేసి నాణ్యమైన దుస్తులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. తమ పిల్లలకు ఈ ఏడాది ఏకరూప దుస్తులు ఇస్తారో.. ఇవ్వరో అని పలువురు తల్లిదండ్రులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో 141 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. దాదాపు 16,125 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు అందించాలి. విద్యార్థులు వేసుకునే చొక్కా, ప్యాంట్, నిక్కర్, విద్యార్థినులకు పంజాబీ డ్రస్ కుట్టించేందుకు తరగతులకు బట్టి కొలతలు నిర్ణయిస్తారు. ఏకరూప దుస్తుల విషయంలో 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఒక రకమైన కొలతలు, 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు మరొక రకమైన కొలతలు, 9, 10 విద్యార్థులకు వేరే కొలతలతో దుస్తులను పంపిణీ చేయాల్సి ఉంది. ఇలా 32,150 దుస్తులు విద్యార్థులకు అందాల్సి ఉంది. ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే దుస్తులతో పాటు పుస్తకాలను పంపిణీ చేస్తామని పాలకుల మాటలు దాటిస్తున్నారే తప్ప చేతలు గడప దాటడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది పంద్రాగస్టు నాటికి దుస్తులు అందకపోవడంతో పాత దుస్తులనే జెండా వందనానికి హాజరు కావాల్సి వచ్చింది. మరి కొందరు విద్యార్థులు చిరిగిన దుస్తులతోనే నేటికీ పాఠశాలలకు హాజరవుతున్నారు. పాఠశాలల్లో ధనిక, పేద తారతమ్యం విద్యార్థుల మధ్య లేకుండా చూసేందుకు చేస్తున్న ఉద్దేశాన్ని ప్రభుత్వం నీరుగారుస్తోంది.


చిరిగిన పాత దుస్తులతోనే పాఠశాలకు వచ్చిన విద్యార్థులు

అమ్మానాన్నలు పనికి వెళ్తేగాని పూటగడవని పరిస్థితి

అమ్మానాన్నలు పనికి వెళ్తేగాని పూటగడవని పరిస్థితి. అలాంటిది తాము ఏకరూప దుస్తులను తెచ్చుకోవాలంటే ఆర్థిక భారం అవుతుంది. ప్రభుత్వం ఏటా పంపిణీ చేసే దుస్తులపైనే ఆధారపడి చదువుకుంటున్నాం. ఈ ఏడాది ఇప్పటి వరకు దుస్తులను అందించలేదు. కనీసం కొలతలు కూడా తీసుకోలేదు. గత ఏడాది ఇచ్చిన దుస్తులు చిరిగిపోవడంతో వేసుకరావడానికి ఇబ్బందిగా మారింది. దీనివల్ల ఏదో ఒక డ్రస్ వేసుకొని పాఠశాలకు హాజరవుతున్నా. త్వరగా ఏకరూప దుస్తులను అందిస్తే బాగుంటుంది.



- రాజేశ్వరి, 8వ తరగతి విద్యార్థిని, ఆర్ఆర్ లేబర్ కాలనీ పాఠశాల

ఇండెంట్ పంపించాం



ఏకరూప దుస్తుల కోసం జిల్లా విద్యాశాఖకు ఇండెంట్ పంపించాం. గతంలో క్లాత్‌ను కొనుగోలు చేసి కుట్టడానికి ఏజెన్సీలకు అప్పజెప్పేవాళ్లం. ఈసారి అలా ఏమిలేకుండానే కుట్టుతో సహా విద్యార్థులకు అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఎప్పుడిస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదు. అయితే త్వరలోనే దుస్తులను అందిస్తామని జిల్లా శాఖ అధికారులు కూడా చెబుతున్నారు.

- శివరాములు, ఎంఈవో

ఘనంగా లక్ష్మీదేవి పూజ


పూజలు చేస్తున్న గ్రామస్థులు

హొళగుంద(ఆలూరు రూరల్): మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో శుక్రవారం లక్ష్మీదేవి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి గంగపూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, మల్లికార్జున, తిమ్మప్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'ఎస్సీ, ఎస్టీ చట్టాలను నీరుగారుస్తున్న ప్రభుత్వం'


మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి

ఆదోని(అగ్రికల్చర్): స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ల గడిచినా నేటికీ దళితులపై వివక్ష కొనసాగుతుందని, ఎస్సీ, ఎస్టీ చట్టాలను ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి ఆనందబాబు అన్నారు. శుక్రవారం భీమాస్ హాల్‌లో విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో నేటికీ కులవివక్ష కొనసాగుతుండడం దారుణమన్నారు. చాలా గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి, దళితులను ఆలయ ప్రవేశం లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ చట్టాలు ఎన్నో రూపొందించినా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా గరగపర్రు గ్రామంలో జరిగిన ఘటనపై నేటికీ ఆ జిల్లా కలెక్టర్, ఎస్పీ సందర్శించిన దాఖలు లేవన్నారు. ఆస్పరి మండలం చిరుమాన్‌దొడ్డిలో ఇదే పరిస్థితి ఉందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, లేనిపక్షంలో దళిత సంఘాలతో కలిసి ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో కేవీపీఎస్ తాలుకా నాయకులు పీఎస్ గోపాల్, లక్ష్మన్న, రామాంజనేయులు, సీపీఎం నాయకుడు తాహెర్‌అలీ పాల్గొన్నారు.

'లెక్చరర్ నియామకానికి దరఖాస్తు చేసుకోండి'

చిప్పగిరి: చిప్పగిరి జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ దేవి కాదేవి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టును బోధించేందుకు రిటైర్డ్ అయిన స్కూల్ అసిస్టెంట్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 22వ తేదీన జరిగే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె కోరారు.

'వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు'

ఆదోని(అగ్రికల్చర్): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా వృత్తి నైపుణ్యతపై ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని డా.జ్యోతిర్మయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మూడు నెలల పాటు జావా, డాట్‌నెట్‌తో పాటు వెబ్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లతో పాటు వివిధ కంపెనీలలో ఉపాధి చూపున్నట్లు తెలిపారు. తమ డిగ్రీ కళాశాలలో ప్రతి రోజు సాయంత్రం 4 గంటలకు శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, వివరాలకు 7981753174 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

'ప్రజా సమస్యలను పరిష్కరిద్దాం'


మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు ఉమాపతినాయుడు

ఆదోని: నియోజకవర్గంలో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిద్దామని టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వాటి పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి పరిష్కరిద్దామన్నారు. గ్రామాల్లో కూడా తాగునీటి సమస్య తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నాయకులు పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో వర్షాలు పడుతుండడం వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ముందుజాగ్రత్తగా ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటిని తాగేలా అవగాహన తీసుకురావాలన్నారు. తుంగభద్ర డ్యాంలో నీళ్ల లేక పోవడంతో ఎల్లెల్సీ రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, డ్యాం అధికారులతో చర్చించి జిల్లాకు రావాల్సిన నీటి వాటా ఖచ్చితంగా వచ్చేవిధంగా చూద్దామని తీర్మానించారు. సమావేశంలో నాయకులు మాన్వి దేవేంద్రప్ప, ఎంపీటీసీ నర్సయ్యగౌడ్, రాచప్ప, రామకృష్ణ, శివప్ప, కృష్ణారెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.

'వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి'


ఏరూరు రంగస్వామి

ఆలూరు: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి సేన రాష్ట్ర అధ్యక్షుడు ఏరూరు రంగస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పటికే వివిధ రూపాలలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టామన్నారు. తెలంగాణ ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీలుగా చేర్చేందుకు తీర్మానం చేసిందని, ఏపీలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి సారించాలన్నారు. టీడీపీ అధికారంలోకి రావడానికి వాల్మీకులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.

'తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు'


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్

ఆలూరు: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు చెల్లించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్దామని తీర్మానం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఏ ఒక్కరికి పింఛన్, ఇల్లు రాలేదని ఫిర్యాదులు రాకూడదని సూచించారు. సమావేశంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోవిందు, సాగునీటి సంఘం అధ్యక్షుడు వెంగలాయదొడ్డి మల్లికార్జునరెడ్డి, టీడీపీ నాయకులు నారాయణ, గూళ్యం పాలాక్షి, బసప్ప, సాలీసాహెబ్, భీమన్నగౌడ్, రంగస్వామి, గూళ్యం రామాంజనేయులు, వీరన్న, కేశన్న పాల్గొన్నారు.

'విద్యా వైజ్ఞానిక సదస్సులను జయప్రదం చేయండి'

ఆదోని(అగ్రికల్చర్): అమలాపురంలో 22, 23వ తేదీల్లో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక సదస్సులను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు నరేశాచారి అన్నారు. శుక్రవారం జార్జిరెడ్డి భవన్‌లో శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ బీసీ హాస్టళ్లలో సీట్లు భర్తీ చేయలేదని, దీని వల్ల విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వసతి గృహాల మూసివేతను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగ సమస్యలపట్ల పీడీఎస్‌యూ నిరంతరం పోరాడుతుందని అన్నారు. సదస్సులకు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆసిఫ్, గిడ్డయ్య, హర్షవర్ధన్‌రెడ్డి, వీరేష్ పాల్గొన్నారు.

'లక్ష్మమ్మ టౌన్ బ్యాంక్‌కు రూ.2 కోట్ల ఆదాయం'


సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంక్ చైర్మన్ రాచోటి రామయ్య

ఆదోని టౌన్: మహాయోగి లక్ష్మమ్మ టౌన్ బ్యాంక్ 2016-17 సంవత్సరానికి రూ. 2.33 కోట్ల నికర ఆదాయంతో ముందంజలో ఉందని బ్యాంక్ వ్యవస్థాపక చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రాచోటి రామయ్య అన్నారు. శుక్రవారం రాత్రి టౌన్ బ్యాంక్‌లో జరిగిన 34వ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ బ్యాంక్‌లో రూ.157 కోట్లు డిపాజిట్లు కలిగి ఉండగా రూ.98 కోట్లు వివిధ రుణాలు ఇచ్చామన్నారు. తమ బ్యాంక్ ఏటీఎం కార్డు ద్వారా దేశంలో ఎక్కడనుంచైనా నగదును తీసుకునే సౌకర్యం కల్పించామన్నారు. త్వరలో ఖాతాదారులకు ఐఎంపీఎస్ సౌకర్యంతో పాటు మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యాన్ని కూడా ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. తమ బ్యాంక్ తరపున ప్రతి ఏడాది 70 మంది ఉత్తమ విద్యార్థులకు బంగారు పతకాలు అందిస్తూ, పేద మహిళలకు కుట్టులో, యువకులకు కారు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. సమావేశంలో బ్యాంక్ వైస్ చైర్మన్ సనాఖాన్ అబ్దుల్‌వాహబ్, డైరెక్టర్లు లక్ష్మన్నశెట్టి, సోమిశెట్టి వెంకటసుబ్బయ్య, దినకరరావు, అశ్వత్థనారాయణ, సుధాకర్‌బాబు, గోపాలకృష్ణమూర్తి, కె.గోపాలకృష్ణ, హనుమంతరావు, బ్యాంక్ సీఈవో గట్టు మురళీకుమార్ పాల్గొన్నారు.

వృద్ధులకు, అనాథలకు ఆర్డీటీ చేయూత


నిత్యావసర వస్తువులు అందిస్తున్న ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ షన్ముఖరావు

ఆలూరు: వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, అనాథలకు ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర వస్తువులు సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ షన్ముఖరావు, ఏరియా టీం లీడర్ అల్లప్పరెడ్డి మాట్లాడుతూ 110 మందికి ఆరు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులు 18 కేజీల బియ్యం, 6 కేజీల బ్యాళ్లు, 6 కేజీల గోధుమలు, 3 లీటర్ల మంచి నూనె అందించారు. పేదలను ఆదుకోవడమే ధ్యేయంగా ఆర్డీటీ సంస్థను ఫెర్రర్ స్థాపించారని అన్నారు.

వేర్‌హౌస్ హమాలీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ఆదోని(అగ్రికల్చర్): సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నట్లు హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఉరుకుందు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా బీసీ నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా వై.దానప్ప, ఉపాధ్యక్షుడిగా మారెన్న, సహాయ కార్యదర్శిగా వీరేష్, కోశాధికారిగా రవికుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నారాయణ, గౌరవ అధ్యక్షుడిగా కృష్ణ, సలహాదారులుగా సత్యన్న, ఎల్లప్ప, హనుమంతులను ఎన్నుకున్నారు. హమాలీ సమస్యలపై పోరాటం చేస్తామని నూతన కమిటీ తెలిపింది. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

అనారోగ్యంతో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మృతి


మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, మాజీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ఆలూరు: ఆలూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు కమ్మరచేడు తిమ్మారెడ్డి (65) గురువారం రాత్రి మృతి చెందాడు. 2002లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో మార్కెట్ యార్డు చైర్మన్‌గా పని చేశారు. గ్రామంలో జడ్పీ హైస్కూల్‌కు, విద్యుత్ సబ్‌స్టేషన్‌కు, సాయిబాబా ఆలయ నిర్మాణానికి స్థలం కూడా తిమ్మారెడ్డి విరాళంగా ఇచ్చారు. టీడీపీలో కొనసాగుతున్న తిమ్మారెడ్డి వైసీపీ తీర్థం పుచ్చుకొని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ గెలుపు కోసం కృషి చేశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన మృతదేహన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, కర్ణాటక రాష్ట్రంలోని మోకా నియోజకవర్గ ఎమ్మెల్యే గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్, టీడీపీ, వైసీపీ నాయకులు జయరామ్, మాజీ జడ్పీటీసీలు దేవేంద్రప్ప, మురళీధర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సర్పంచ్ నీలమ్మ, ఎంపీపీ బసప్ప, కుమార్‌గౌడ్, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం మల్లికార్జున, నాయకులు మసాల గోపి ప్రగాఢసానుభూతి ప్రకటించారు.

'వినాయక విగ్రహాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోండి'


మాట్లాడుతున్న జిల్లా వినాయక ఉత్సవ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు బసవన్నగౌడ్

ఆదోని: పట్టణంలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వినాయక ఉత్సవ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు బసవన్నగౌడ్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు దరఖాస్తులు వీహెచ్‌పీ కార్యాలయంలో తీసుకోవాలన్నారు. వినాయక మండపాల దగ్గర బార్కెడ్లు ఏర్పాటు చేసి వచ్చిన భక్తాదులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేలా ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు చూడాలన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద ఆధ్యాత్మిక భావం కలిగించేలా ఉండాలి. భక్తి గీతాలు వినిపించాలన్నారు. ప్రతి రోజు మండపం దగ్గర రాత్రి వేళల్లో ఇద్దరు వ్యక్తులు మేల్కొని ఉండే విధంగా చూడాలన్నారు. సమావేశంలో నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

'వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి'


సీజనల్ వ్యాధులపై సర్పంచ్‌లతో చర్చిస్తున్న ఎంపీడీవో

చిప్పగిరి: ఆయా గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తగా ఉండాలని ఎంపీడీవో చంద్రశేఖరయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లతో ఆయన సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి రోడ్లపై మురుగునీరు, డ్రైనేజీల్లో చెత్తచెదారం తొలగించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలన్నారు. అప్పుడే వ్యాధులు ప్రబలడానికి ఆస్కారం ఉండదన్నారు. ఏ గ్రామంలోగాని వ్యాధులు ప్రబలితే అధికారులు, సర్పంచ్‌లే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో ఈవోఆర్డీ భాస్కర్‌రావు, సర్పంచ్‌లు సురేష్‌రెడ్డి, రామాంజనేయులు, నాగేంద్ర పాల్గొన్నారు.

'మీ ఇంటికి - మీ భూమిలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలి'

హాలహర్వి: మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ హుసేన్‌సాబ్ అన్నారు. శుక్రవారం ఆయన వీఆర్వోల సమావేశంలో మాట్లాడుతూ వీఆర్వోల నిర్లక్ష్యం వల్లే రైతులు నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. ఆయా గ్రామాల వీఆర్వోలు పొలాలపై పూర్తి విచారణ జరిపి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. నివేదికలో తప్పులు ఉండరాదన్నారు. ఒకవేళ నిర్లక్ష్యంగా వీఆర్వోలు వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'ప్రచారంలో ప్రతిష్టను దిగజార్చుకుంటున్న ప్రాంతీయ పార్టీలు'


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆదోని టౌన్: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ తమ ప్రతిష్టను తామే దిగజార్చుకుంటున్నాయని మాజీ జడ్పీ చైర్మన్ తిక్కన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠప్ప, ప్రధాన కార్యదర్శి అప్సర్‌బాషా విమర్శించారు. శుక్రవారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరించాల్సిన తెలుగుదేశం, వైసీపీ పార్టీలు పరస్పరం దూషణలకు మాత్రమే పరిమితమయ్యాయని అన్నారు. ఎన్నికల ముందు రుణమాఫీ వాగ్దానం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ఏ ఒక్క మండలంలో కూడా పూర్తిగా రుణమాఫీ చేయలేదన్నారు. ఇక వైసీపీలోని వలస నాయకులు నోరు మెదపని బొమ్మలలాగ ఉండిపోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రాన్నిగాని, దేశాన్నిగాని ప్రణాళికబద్ధంగా పాలించే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందన్న విషయాన్ని ఓటర్లు గమనించే పరిస్థితులు త్వరలో వస్తాయని అన్నారు.

చింతకుంటలో మధ్యాహ్న భోజనం బంద్

హాలహర్వి: మండలంలోని చింతకుంట ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనం నిలిపివేయడంతో విద్యార్థులు ఆకలి మంటలతో ఇబ్బందులకు గురయ్యారు. 200 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో డీలర్ ద్వారా బియ్యం రాకపోవడంతో అన్నం వండలేదని వంట ఏజెన్సీలు తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నారుల మధ్యాహ్న భోజనం పట్ల విద్యాధికారులు, తహసీల్దార్ నిర్లక్ష్యం తగదని వారు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. మధ్యాహ్న భోజనం లేక చాలా మంది విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ఈ విషయాన్ని విద్యాధికారి ఈరన్న దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అక్కడ మధ్యాహ్న భోజనం పథకం అమలయ్యేలా చూస్తామని, బియ్యం లేకపోవడం వల్లే సమస్య వచ్చిందని ఆయన సమాధానం ఇచ్చారు. వెంటనే మధ్యాహ్న భోజన పథకం సమస్యను పరిష్కరించకపోతే విద్యార్థుల తల్లిందడ్రులు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

దళితుల ఆలయ ప్రవేశంపై ఇరువర్గాల రాజీ

ఆస్పరి: మండలంలోని చిరుమాన్‌దొడ్డిలో దళితుల ఆలయ ప్రవేశంపై చోటు చేసుకున్న పరిణామాలపై ఇరువర్గాల పెద్దలు రాజీ అయినట్లు శుక్రవారం సీఐ అబ్దుల్‌గౌస్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్‌ఐ సుశీలమ్మ తెలిపారు. ఈ నెల 12వ తేదీ ధ్వజస్తంభం ప్రతిష్ఠించిన నాటి నుంచి 41 రోజుల తర్వాత గ్రామస్థులందరూ సమష్టిగా ఆలయ దర్శనం చేసుకునేందుకు ఒప్పందం కుదిర్చినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు మాల్యాద్రి, జిల్లా నాయకులు ఆనందబాబు, మహానంది, వైస్ ఎంపీపీ రామకృష్ణ, ఆస్పరి, ఆలూరు, హాలహర్వి, చిప్పగిరి ఎస్‌ఐలు వెంకటరమణ, ధనుంజయ, కృష్ణమూర్తి, మస్తాన్‌వలి, ఈవోఆర్డీ వీరరాజు, వీఆర్వో గోవిందరాజులు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, నాయకులు సోమలింగప్ప, అంజినయ్య, మహానంది, నరసన్న పాల్గొన్నారు.

చిన్నహోతూరులో 24 గంటల భజన


సిద్ధరామేశ్వరస్వామి పల్లకోత్సవం చేస్తున్న గ్రామస్థులు

ఆస్పరి: మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో వెలసిన సిద్ధరామేశ్వరస్వామి ఆలయంలో వర్షం కోసం 24 గంటల భజన కార్యక్రమం గురువారం నుంచి శుక్రవారం వరకు నిర్వహించారు. వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ భజనలు చేశారు. భజన ముగిసిన తర్వాత స్వామి పల్లకోత్సవాన్ని గ్రామంలోని వీధులగుండా ఊరేగించారు. ఈ సందర్భంగా అన్ని ఆలయాల్లో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సరస్వతి ఆలయంలో పూజలు

హొళగుంద(ఆలూరు రూరల్): హొళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్మించిన సరస్వతి ఆలయంలో ప్రిన్సిపాల్ సంతోషి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. కళాశాలలో సరస్వతి దేవి విగ్రహం ప్రతిష్ఠించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యుడు శివన్నగౌడ్, ఎస్ఎఫ్‌ఐ నాయకులు గిరి, దుర్గప్ప, పంపాపతి, నాగరాజు పాల్గొన్నారు.

పంద్రాగస్టు దాటినా పాత దుస్తులే

పాతబట్టలతోనే పాఠశాలలకు


ఆర్‌ఆర్ లేబర్ కాలనీ పురపాలక పాఠశాలలో యూనిఫాం లేకుండా హాజరైన విద్యార్థులు

ఆదోని(అగ్రికల్చర్): పాఠశాలలు తెరిచి రెండు నెలలు పూర్తయి నా విద్యార్థులకు ఇంకా ఏకరూప దుస్తులు సరఫరా కాలేదు. విద్యాశాఖ నిర్లక్ష్యం, పంపిణీలో జాప్యం వల్ల విద్యార్థులకు ఈ సంవత్సరంలోనూ ఎదురు చూపులు తప్పడం లేదు. గతానికి భిన్నంగా మార్పులు చేసి నాణ్యమైన దుస్తులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. తమ పిల్లలకు ఈ ఏడాది ఏకరూప దుస్తులు ఇస్తారో.. ఇవ్వరో అని పలువురు తల్లిదండ్రులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో 141 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. దాదాపు 16,125 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు అందించాలి. విద్యార్థులు వేసుకునే చొక్కా, ప్యాంట్, నిక్కర్, విద్యార్థినులకు పంజాబి డ్రస్ కుట్టించేందుకు తరగతులకు బట్టి కొలతలు నిర్ణయిస్తారు. ఏకరూప దుస్తుల విషయంలో 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఒక రకమైన కొలతలు, 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు మరొక రకమైన కొలతలు, 9, 10 విద్యార్థులకు వేరే కొలతలతో దుస్తులను పంపిణీ చేయాల్సి ఉంది. ఇలా 32,150 దుస్తులు విద్యార్థులకు అందాల్సి ఉంది. ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే దుస్తులతో పాటు పుస్తకాలను పంపిణీ చేస్తామని పాలకుల మాటలు దాటిస్తున్నారే తప్ప చేతలు గడప దాటడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది పంద్రాగస్టు నాటికి దుస్తులు అందకపోవడంతో పాత దుస్తులనే జెండా వందనానికి హాజరు కావాల్సి వచ్చింది. మరి కొందరు విద్యార్థులు చిరిగిన దుస్తులతోనే నేటికీ పాఠశాలలకు హాజరవుతున్నారు. పాఠశాలల్లో ధనిక, పేద తారతమ్యం విద్యార్థుల మధ్య లేకుండా చూసేందుకు చేస్తున్న ఉద్దేశాన్ని ప్రభుత్వం నీరుగారుస్తోంది.


చిరిగిన పాత దుస్తులతోనే పాఠశాలకు వచ్చిన విద్యార్థులు

అమ్మానాన్నలు పనికి వెళ్తేగాని పూటగడవని పరిస్థితి

అమ్మానాన్నలు పనికి వెళ్తేగాని పూటగడవని పరిస్థితి. అలాంటిది తాము ఏకరూప దుస్తులను తెచ్చుకోవాలంటే ఆర్థిక భారం అవుతుంది. ప్రభుత్వం ఏటా పంపిణీ చేసే దుస్తులపైనే ఆధారపడి చదువుకుంటున్నాం. ఈ ఏడాది ఇప్పటి వరకు దుస్తులను అందించలేదు. కనీసం కొలతలు కూడా తీసుకోలేదు. గత ఏడాది ఇచ్చిన దుస్తులు చిరిగిపోవడంతో వేసుకరావడానికి ఇబ్బందిగా మారింది. దీనివల్ల ఏదో ఒక డ్రస్ వేసుకొని పాఠశాలకు హాజరవుతున్నా. త్వరగా ఏకరూప దుస్తులను అందిస్తే బాగుంటుంది.



- రాజేశ్వరి, 8వ తరగతి విద్యార్థిని, ఆర్ ఆర్ లేబర్ కాలనీ పాఠశాల

ఇండెంట్ పంపించాం



ఏకరూప దుస్తుల కోసం జిల్లా విద్యాశాఖకు ఇండెంట్ పంపించాం. గతంలో క్లాత్‌ను కొనుగోలు చేసి కుట్టడానికి ఏజెన్సీలకు అప్పజెప్పేవాళ్లం. ఈసారి అలా ఏమీలేకుండానే కుట్టుతో సహా విద్యార్థులకు అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఎప్పుడిస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదు. అయితే త్వరలోనే దుస్తులను అందిస్తామని జిల్లా శాఖ అధికారులు కూడా చెబుతున్నారు.

- శివరాములు, ఎంఈవో

ఘనంగా లక్ష్మీదేవి పూజ


పూజలు చేస్తున్న గ్రామస్థులు

హొళగుంద(ఆలూరు రూరల్): మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో శుక్రవారం లక్ష్మీదేవి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి గంగిపూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, మల్లికార్జున, తిమ్మప్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'ఎస్సీ, ఎస్టీ చట్టాలను నీరుగారుస్తున్న ప్రభుత్వం'


మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి

ఆదోని(అగ్రికల్చర్): స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా నేటికీ దళితులపై వివక్ష కొనసాగుతుందని, ఎస్సీ, ఎస్టీ చట్టాలను ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి ఆనందబాబు అన్నారు. శుక్రవారం భీమాస్ హాల్‌లో విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో నేటికీ కులవివక్ష కొనసాగుతుండడం దారుణమన్నారు. చాలా గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి, దళితులను ఆలయ ప్రవేశం లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలు ఎన్నో రూపొందించినా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా గరగపర్రు గ్రామంలో జరిగిన ఘటనపై నేటికీ ఆ జిల్లా కలెక్టర్, ఎస్పీ సందర్శించిన దాఖలు లేవన్నారు. ఆస్పరి మండలం చిరుమాన్‌దొడ్డిలో ఇదే పరిస్థితి ఉందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, లేనిపక్షంలో దళిత సంఘాలతో కలిసి ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో కేవీపీఎస్ తాలుకా నాయకులు పీఎస్ గోపాల్, లక్ష్మన్న, రామాంజనేయులు, సీపీఎం నాయకుడు తాహెర్‌ఆలి పాల్గొన్నారు.

'లెక్చరర్ నియామకానికి దరఖాస్తు చేసుకోండి'

చిప్పగిరి: చిప్పగిరి జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ దేవికాదేవి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్టును బోధించేందుకు రిటైర్డ్ అయిన స్కూల్ అసిస్టెంట్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 22వ తేదీన జరిగే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె కోరారు.

ఆంధ్రజ్యోతి
4
శ్రీశైలం
కర్నూలు । శనివారం 19 ఆగస్టు 2017
శ్రీశైలం । శ్రీశైలంప్రాజెక్టు

విద్యుత్ సరఫరాకు అంతరాయం

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంట పట్టణంలోని లేబర్‌కాలనీ, చేపలమార్కెట్, బండ్లబజార్ కాలనీలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి 8.30గంటల వరకు ఆయా కాలనీలకు విద్యుత్ సరఫరా లేదు. నూతన కరెంట్ లైన్స్, ఫోల్స్ ఏర్పాటులో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆయా కాలనీవాసులు విద్యుత్ సరఫరా లేక నానా అవస్థలు పడ్డారు.

'జాగ్రత్తలతోనే అగ్నిప్రమాదాల నివారణ'

ఆత్మకూరు: జాగ్రత్తలు పాటించినప్పుడే అగ్నిప్రమాదాలను నివారించవచ్చునని ఆత్మకూరు అగ్నిమాపక కేంద్రం అధికారి జీఎండి.షరీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆదిత్యా జూనియర్ కళాశాల నందు అధ్యాపకులకు, విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏవైనా అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు నేలపై పాకుతూ బయటపడాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే ఆందోళనకు గురికాకుండా అప్రమత్తంగా బయటపడాలని చెప్పారు. ప్రత్యేకించి ఇళ్లలో గ్యాస్‌లీకేజీ సంఘటనలో చోటుచేసుకుంటే భయాందోళనకు గురయ్యే ఇబ్బందులు పడవద్దని పేర్కొన్నారు. ఇళ్లల్లో, కార్యాలయాల్లో విద్యుత్‌తీగలను నాణ్యమైనవి ఉపయోగించాలని అన్నారు. ఇదిలావుంటే కాలిన గాయాలపై నీరు చల్లడం తదితర చర్యలకు పాల్పడకుండా వైద్యులను సంప్రదించాలని వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్స్ విజయభాస్కర్‌నాయుడు, మురళీధర్ రెడ్డి, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది బాలహుసేనయ్య, జమాలుద్దిన్, లింగమూర్తి, రమేష్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

'ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ఎన్ఎంయూ ధ్యేయం'



సంబరం జరుపుకొంటున్న ఎన్ఎంయూ కార్మికులు

ఆత్మకూరు: ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమమే నేషనల్ మజ్దూర్ యూనియన్ ధ్యేయమని ఆ సంఘం రీజనల్ అధ్యక్షులు షఫివుల్లా పేర్కొన్నారు. శుక్రవారం ఎన్ఎంయూ 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆర్టీసీ డిపోలో ఆ సంఘం కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 50ఏళ్లుగా ఆర్టీసీ సంస్థలో కార్మికుల సంక్షేమం కోసం ఎన్ఎంయూ ఎంతో కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్మికుల పక్షాన నిలిచిన అనేక ఉద్యమాలు, పోరాటాలు సాగించి కార్మికులకు ఎన్నో ఫలాలను అందించినట్లు గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరింతగా కార్మికుల సంక్షేమానికి పాటుపడుతామని పిలుపునిచ్చారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపకులు రామ్మోహన్ చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కేఏ.ఖాన్, హుసేన్, ఎంఎంబాషా, కుమార్, టీఎన్ఎస్‌రెడ్డి, ఎంఎస్‌రెడ్డి, ఎస్ఏ రహిమాన్ తదితరులు ఉన్నారు.

వైద్యుల నిర్లక్ష్యం

- చికిత్స చేయడంలో అలసత్వం
- వైద్యులు వస్తేనే ఆసుపత్రిలో చేర్చుకుంటామన్నా సిబ్బంది



స్ట్రెక్చర్‌పై ఉన్న బాధితుడు

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంట ప్రాజెక్టు వైద్యశాల సిబ్బంది ఒక రోగిని హాస్పటల్‌లో చేర్చుకోకపోవడం వివాదానికి దారి తీసింది. శ్రీశైలంలోని లడ్డూ ప్రసాదాల కౌంటర్ వద్ద గుర్తు తెలియని వ్యకి కిందపడి చెవిలోంచి రక్తం రావడం గమనించిన భక్తులు 108కు సమాచారం అందించారు. 108సిబ్బంది ఘటనాస్థలానికి వెళ్ళి బాధితుడ్ని దేవస్థానం వైద్యశాలకు తీసికెళ్లి ప్రథమ చికిత్సలు చేయించారు. ఆ తర్వాత సున్నిపెంట ప్రాజెక్టు వైద్యశాలకు తరలించారు. అప్ప టికి రాత్రి 8.24 గంటలైంది. ప్రాజెక్టు వైద్యశాల సిబ్బంది అత డ్ని హాస్పటల్‌లో చేర్చుకోలేదు. దీంతో అతను 108 స్ట్రెచర్‌పైనే ఉండాల్సి వచ్చింది. గుర్తుతెలియని వ్యక్తికి వైద్యం చేయడంలో సి బ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆగ్రహించారు. 108 లో రోగిని తీసుకువచ్చిన వైద్యులు వస్తేనే వైద్యశాలలో చేర్చుకుంటామని అన్నారు. ఎట్టకేలకు రాత్రి 9గంటలకు వైద్యులు రావడంతో బాధితుడిని వైద్యశాలలో చేర్చుకుని చికిత్స చేశారు.

శ్రీశైలంలో నో పార్కింగ్

- రద్దీ పెరిగితే ఎక్కడి వాహనాలు అక్కడే!
- రహదారులే పార్కింగ్ స్థలాలు
- పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించని దేవస్థానం





శ్రీశైలం: శ్రీశైలంలో పార్కింగ్ సమస్య తీవ్రమైంది. రహదారులే పార్కింగ్ స్థలాలుగా మారాయి. వరుస సెలవుల్లో భక్తుల రద్దీ పెరుగుతుంది. ప్రత్యేక వాహనాల రాక కూడా పెరుగుతుంది. అయితే వాహనాలను పార్కింగ్ చేసేందుకు స్థలాల లేవు. దీంతో రహదారులపైనే వాహనాలను నిలిపివేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ప్రభుత్వం టీటీడీ తరహాలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోంది. అయితే ఈ పార్కింగ్ స్థలంపై మాత్రం అధికారులు దృష్టి సారించడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. శని, ఆది, సోమవారాలు, పర్వదినాలు, ప్రత్యేక సెలవు దినాలతోపాటు ఉత్సవాలు, మాసోత్సవాల్లో శ్రీశైలానికి ఉభయరాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తారు. ఈక్రమంలో వేలసంఖ్యలో వచ్చే ప్రైవేటు వాహనాల రాకపోకలను ఓవైపు క్రమబద్ధీకరించడం, మరోవైపు పార్కింగ్ నిర్వహణ కష్టసాధ్యమవుతోంది. ఉన్న అరకొర పార్కింగ్ స్థలాలు వాహనాల రద్దీకి ఏమాత్రం చాలడం లేదు. ఫలితంగా వాహనచోదకులు వాహనాలను ప్రధాన రహదార్లపై ఎక్కడబడితే అక్కడే నిలిపివేస్తున్నారు. దీంతో అటు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇటీవల దేవస్థానం ప్రధాన రహదారులను పూర్తిస్థాయిలో విస్తరింపజేసింది. ప్రైవేటు వాహనాలు రోడ్లపై ఇరువైపులా ఇష్టానుసారంగా నిలిపివేస్తున్నా... అడిగే నాథుడేలేరు. పోలీసులు, దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది ట్రాఫిక్ విధుల్లో ఉంటున్నా ప్రేక్షకపాత్ర వ్యవహిస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. వాహనపార్కింగ్ విషయంపై దేవస్థానం ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

చెంచులకు సెక్యూరిటీగార్డులుగా ఉపాధి

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైల దేవస్థానంలో ప్రైవేట్ సెక్యూరిటీగార్డ్సుగా 13మంది చెంచులకు ఉపాధి అవకాశం కల్పించారు. శుక్రవారం నుంచి 13మంది చెంచులు సెక్యూరిటీ గార్డ్సుగా విధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా సహాయ ప్రాజెక్టు అధికారి వీపీఏ.బెంజిమెన్ మాట్లాడుతూ శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జేవీ.మురళి విన్నపం మేరకు శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీశైలం చెంచులకు 13మందికి దేవస్థానంలో ప్రైవేట్ సెక్యూరిటీగార్డ్సుగా ఉపాధి అవకాశం కల్పించారని తెలిపారు. 13మంది చెంచులకు ఐటీడీఏ పరిధిలోని ఈజీఎంఎం వారి ఆధ్వర్యంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ప్రత్యేక శిక్షణ కూడ ఇప్పించడం జరిగిందని తెలిపారు. గతంలో కూడా 20మంది వరకు చెంచు యువతి, యువకులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎంఎం సిబ్బంది సుబ్రహ్మణ్యం, రాజశేఖర్ పాల్గొన్నారు.

సమస్యలు పట్టవా?

ఆత్మకూరు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నంద్యాల ఉప ఎన్నిక తప్ప ప్రజాసమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని సీపీఎం నాయకులు రాజశేఖర్, స్వాములు ఆరోపించారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో వర్షాభావం సంభవించి రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండటం సరికాదని అన్నారు. రణధీర్, రామ్‌దాస్, సంజీవరాయుడు, రామచంద్రుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఖోఖో క్రీడాకారులకు 19వవార్డు కౌన్సిలర్ జట్టి శివపార్వతమ్మ శుక్రవారం క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ క్రీడాకారులు గెలుపోటమును పక్కన పెట్టి క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల పీఈటీ ప్ర భాకర్, ఉపాధ్యాయులు ప్రశాంత్, విద్యాకమిటీ చైర్మన్ నారాయణాచారి, సంఘసేవకులు అల్తాఫ్‌హుసేన్ తదితరులు ఉన్నారు.

మల్లన్నకు వైభవంగా ఆరుద్రోత్సవం



పూజలందుకున్న మల్లన్న

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రంలో మల్లికార్జున స్వామివారికి ఆరుద్రోత్సవ పూజలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం స్వామివారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, మల్లికాగుండజలంతో నదిజలాభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో, బిల్వదళాలతో విశేష అర్చనలు జరిపారు. దేవస్థానం నిర్వహించే మాసోత్సవాల్లో భాగంగా లోకకల్యాణార్థం ప్రతినెల ఆరుద్ర నక్షత్రం రోజున జ్యోతిర్లింగ స్వరూపుడికి విశేషాది క్రతువులు జరపడం ఆనవాయితీ. ఈ క్రమంలో శుక్రవారం జరిగిన ఆరుద్రోత్సవ పూజల్లో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రంలో స్వల్పంగా పెరిగిన రద్దీ...

శ్రీశైలంలో శుక్రవారం భక్తుల రద్దీ స్వల్పంగా పెరిగింది. స్వామివారి జన్మనత్రం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. అనేక మంది భక్తులు స్వామిఅమ్మవార్లకు ఆర్జిత అభిషేకాలు, ఆర్జిత కుంకుమార్చన పూజలు జరుపుకున్నారు. తెల్లవారుమున 3గంటలకే ఆలయ ద్వారాలు తెరచి మంగళవాయిద్యాలు, సుప్రభాతం, ప్రాతఃకాలపూజ, మహామంగళహారతి పూజలు నిర్వహించి తదుపరి 4.30గంటల నుంచి స్వామిఅమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవలకు వీలు కల్పించారు. ఈనేపథ్యంలో శుక్రవారం సుమారు 20వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా. రద్దీ దృష్ట్యా దర్శనాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయాధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.



ఆలయప్రధాన ద్వారం వద్ద భక్తుల రద్దీ

ఆంధ్రజ్యోతి
ఆత్మకూరు
5
కర్నూలు । శనివారం 19 ఆగస్టు 2017

'సీటీఎంను సస్పెండ్ చేయాలి'

ఆత్మకూరు: ఆత్మకూరు ఆర్టీసీ డిపో చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా పనిచేస్తున్న మధుసూధన్‌ను విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆర్టీసీ ఐక్య సంఘాల నాయకులు భాస్కరరెడ్డి, జబివుల్లా, నరసింహులు, షఫివుల్లా, ఎంఎంబాషా, స్వామన్న, శీలయ్య, సీఎన్ ఆచారి, మొల్ల షఫివుల్లాలు పేర్కొన్నారు. ఇందుకు నిరసనగా శుక్రవారం ఆయా సంఘాల కార్మికులు స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికకు 54 సిబ్బంది

కొత్తపల్లి: ఈ నెల 23న జరిగే నంద్యాల ఉప ఎన్నికల్లో విధులు నిర్వర్తించేందుకు కొత్తపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 54 మంది ఉపాధ్యాయులు వెళ్లనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ జయరాముడు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 22వ తేదీ ఉదయం 8గంటలకు నంద్యాల బొమ్మల సత్రం వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరుకావాల్సి ఉందని అన్నారు. అక్కడ పోలింగ్ సామాగ్రిని తీసుకుని నంద్యాల నియోజకవర్గంలో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. 23 ఉదయం 7గంటల నుంచి సాయంత్రం పోలింగ్ ముగిసే వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అప్పగించాలన్నారు.

'తెరిచిన బోరుబావులను మూసివేయాలి'

కొత్తపల్లి: మండలంలో తెరచి వుంచిన బోరుబావులను మూసివేయాలని తహసీల్దార్ రామకృష్ణుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా బోరుబావుల నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో బోరుబావులపై రంధ్రాలు ఉన్నచో వాటిని తక్షణమే మూసివేయాలని సూచించారు. లేనిపక్షంలో ప్రమాదాలు చోటుచేసుకున్నా.. చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇకపై వాల్టా చట్టాన్ని సక్రమంగా అమలుపరుస్తామని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఆయా గ్రామాల వీఆర్వోలు దండోర ద్వారా గ్రామస్థులకు తెలియజేయాలని చెప్పారు.

నేడు విద్యుత్ కోత

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణ శివార్లలోని శ్రీశైలం రస్తాలో వున్న 132కేవీ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్‌లో నెలకొన్న సాంకేతిక సమస్యలను చక్కదిద్దేందుకు శనివారం నాలుగు గంటల పాటు విద్యుత్ కోత ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఆత్మకూరు మున్సిపాలిటీ, చుట్టు పక్కల గ్రామాల పాటు వెలుగోడు, పాములపాడు, కొత్తపల్లి మండలాల్లో నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆయా మండలాల ప్రజలు ఈ విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు.

'గ్రామాల్లో గృహాల సమగ్ర సర్వే'

ఆత్మకూరురూరల్: జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని ఆ యా గ్రామాల్లో సమగ్ర సర్వే చేపడుతున్నట్లు ఈవోఆర్డీ కవిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆ మె మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఆంధ్రప్రదేశ్ సర్వే ద్వారా ఆ యా గ్రామాల్లో గృహాల పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు వివరించారు. ఈ సర్వేలో భాగంగా గృహాల ఇంటి నంబర్‌కు ఆధార్ అనుసంధానంతో పాటు రోడ్లు, చెట్లు, ఇంట్లో మరుగుదొడ్డి వుందా లేదా, కొళాయి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

'రైతులు లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి'

కొత్తపల్లి: ఒకే ప్రాంతంలో బీటీ పత్తిని పండించే రైతులు సామూహికంగా లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగేంద్రప్రసాద్ సూచించారు. శుక్రవారం మండలంలోని దుద్యాల గ్రామంలోని పత్తి పంట పొలాలను ఆయన సందర్శించి రైతులకు పలు సూచనలు అందించారు. పత్తిపంటను ఆశించిన గులాబిరంగు పురుగును నివారించకుంటే రైతులు పెద్దఎత్తున నష్టపోయే ప్రమాదం వుందని అన్నారు. పత్తిసాగులో పురుగును గుర్తించేందుకు మూడురోజుల పాటు లింగాకర్షకబుట్టలను ఏర్పాటు చేసి అందులో 8రెక్కల పురుగులు ఉన్నట్లయితే పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మూడు, నాలుగేళ్ల పాటు ఒకే సాగు చేయకుండా పంటమార్పిడిలు చేయడం ప్రయోజనకరమని అన్నారు. పత్తిపొలం చుట్టూ తుత్తర బెండ, ఉమ్మెత్తలాంటి కలుపు మొక్కలు లేకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటనారాయణ, సిబ్బంది ఉన్నారు.

మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణానికి

వీడనున్న సందిగ్ధం..!

- ఎమ్మెల్యే బుడ్డా సూచనతో స్థలం గుర్తింపు
- నంద్యాల ఉప ఎన్నిక కోడ్ తర్వాత పాలకమండలితో అభిప్రాయ సేకరణ
- ఆమోదిస్తే.. అక్కడే నిర్మాణ పనుల ప్రారంభానికి మున్సిపల్‌శాఖ కసరత్తు



ప్రస్తుతం నూతన కార్యాలయ భవన నిర్మాణం కోసం గుర్తించిన శిథిల భవనం ఇదే

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణానికి ఎట్టకేలకు సందిగ్ధం వీడనుంది. ప్రస్తుతం ఉన్న మున్సిపాలిటీ కార్యాలయ భవనం పరిపాలనకు చాలకపోవడంతో నూతన భవన నిర్మాణం కోసం 2013లో అప్పటి ఎమ్మెల్యే, రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి రూ.50లక్షల నిధులను విడుదల చేయించారు. 2013 డిసెంబర్ 31న మంత్రి ఏరాసు దుద్యాల రస్తాలో డమ్మి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణం ఎక్కడ చేపట్టాలన్న అంశంపై మూడున్నర ఏళ్లుగా మున్సిపల్ పాలకమండలి నుంచి ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నిర్మాణ పనులు వాయిదా వేస్తూ వచ్చారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సూచనతో మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణానికి అధికారులు స్థలాన్ని గుర్తించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం సమీపాన, దుద్యాల రోడ్డు పక్కనే శిథిలావస్థకు చేరుకున్న ఎస్సీ హాస్టల్ భవనం వృథాగా ఉండటంతో ఆ భవనాన్ని కూల్చివేసి ఆ స్థానంలో నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించేలా మున్సిపల్ అధికారులు కసరత్తు సాగిస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నిక ముగిసిన వెంటనే మున్సిపాలిటీ పాలకవర్గంతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నిర్ణయించిన ప్రదేశంలో నూతన భవన నిర్మాణం చేపట్టేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

ఎన్నిక కోడ్ తర్వాతే ప్రక్రియను మొదలుపెడతాం
- రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్, ఆత్మకూరు:

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సూచన మేరకు దుద్యాల రస్తాలో శిధిలావస్థకు చేరుకున్న ఎస్సీ హాస్టల్ భవనాన్ని కూల్చివేసి ఆ స్థానంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని నిర్మించాలని ప్రణాళిక రూపొందించాం. నంద్యాల ఉప ఎన్నిక నియామావళి ముగిసిన వెంటనే మున్సిపాలిటీ పాలకవర్గం తీర్మానిస్తే.. పనులను వేగవంతం ప్రారంభించేలా దృష్టి సారిస్తాం.

'సామూహిక మరుగుదొడ్లను కూల్చివేయండి'

పాములపాడు: గ్రామాల్లో సామూహిక మరుగుదొడ్లను తక్షణమే కూల్చివేయాలని ఎంపీడీవో జయరామ్‌విజయ్ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో సామూహిక మరుగుదొడ్లను తొలగించాలని అన్నారు. తక్షణమే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని జాబితా సేకరించి మూడు రోజుల్లో దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. సాలిడ్ వేస్ట్ మెనేజ్‌మెంట్ పనులను ప్రారంభించకపోవడంపై రుద్రవరం పంచాయతీ కార్యదర్శి పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పారిశుధ్య పనులను మెరుగుపర్చాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో మురికినీరు నిల్వ వుండకుండా మట్టిని తరలించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈవోఆర్డీ మునిస్వామి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అచ్యుత్, ఏపీవో విమలమ్మ, వాటర్‌షెడ్ పీవో కుమారసాయిఆదిత్యా పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

పాములపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఈ నెల 18న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు గత పదిరోజుల కిందట అధికారులకు, ప్రజాప్రతినిధులకు మండల పరిషత్ సిబ్బంది సమాచారం అందించారు. అయితే నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కో డ్ అమల్లో ఉన్నందున మండల సర్వ సభ్యసమావేశంపై శుక్రవారం కొద్దిసేపు అధికారులు తర్జనభర్జన పడ్డారు. సర్వసభ్య సమావేశం ఉందని రుద్రవరం, మద్దూరు, మిట్టకందాల, ఎర్రగూడూరు, వేంపెంట ఎంపీటీసీలు, ఎర్రగూడూరు, మద్దూరు, ఇస్కాల సర్పంచ్‌లు కార్యాలయానికి చేరుకున్నారు. మండల అధికారులు సైతం సమావేశ భవనంలో నిరీక్షించారు. అనంతరం సంతకాలు చేసి అధికారు లు, ప్రజాప్రతినిధులు వెనుతిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయరామ్‌విజయ్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాన్ని వచ్చే నెలలో జరిపేందుకు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వున్నందున సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభమైన వెంటనే వాయిదా వేశామని వివరించారు.

మూడోరోజుకు చేరిన

గ్రామీణ పోస్టల్ సిబ్బంది నిరవధిక సమ్మె

ఆత్మకూరు: గ్రామీణ పోస్టల్ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బంది స్థానిక పోస్టాఫీసు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆ సంఘం నాయకులు రామలింగారెడ్డి, విజయ్‌కుమార్, షేక్షావలి, విజయ్‌లు మాట్లాడుతూ.. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ పే కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని అన్నారు. అలాగే జీడీఎస్‌లకు 8గంటల పని కల్పించి రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. క్యాట్, ఢిల్లీ, క్యాట్ మద్రాస్ తీర్పులను సవరించి పెన్షన్ సదుపాయాన్ని ఇవ్వాలని అన్నారు. టార్గెట్‌ల పేరుతో జీడీఎస్‌లను వేధించడం సరికాదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించే వరకు నిరవధిక నిరసనలు విరమించమని హెచ్చరించారు. వీరి నిరసనకు ఎస్‌పీఎం ఖాజామొద్దిన్, పోస్టు మాస్టర్లు రాముడు, రాజేష్‌నాయక్‌లు మద్దతు తెలిపారు.

ఘనంగా శ్రావణ శుక్రవార పూజలు

వెలుగోడు: పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శ్రావణమాసంలో చివరి శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో లలితా సహస్తనామ పారాయణం చేశారు. పురోహితులు నరసరామశర్మ ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ వేడుకను పురస్కరించుకుని విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రమణయ్య తదితరులు ఉన్నారు.

'బాధిత కుటుంబానికి అండగా ఉంటా'

కొత్తపల్లి: కిడ్నీ సంబంధిత వ్యాధితో కోలుకోలేక మృతిచెందిన జింకల వెంకటేశ్వర్లు కుటుంబానికి అండగా ఉంటానని బైరెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కొత్తపల్లి మండలం పాతమాడుగుల గ్రామాన్ని సందర్శించి కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతిచెందిన వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం వెంకటేశ్వర్లు అంత్యక్రియలకు బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈయన వెంట కొండకింది వెంకటరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పుల్లయ్య ఉన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీశైలంప్రాజెక్టు: ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ చదివేందుకు అసక్తి కలవారి నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సున్నిపెంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసులురాజు ఎలిపారు. ఈ మేరకు గురువారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురాజు మాట్లాడుతూ ఓపెన్‌టెన్త్‌కు, ఇంటర్మీడియట్ చదివేందుకు ఆగస్టు 31వరకు ఎటువంటి రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని, సెప్టెంబర్ 30వరకు అపరాధ రుసుంతో అవకాశం ఉందని తెలిపారు.

'87 నిర్మాణాలు పూర్తి'

పాములపాడు: ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో భాగంగా మండలంలో 87 గృహనిర్మాణాలు పూర్తయినట్లు హౌసింగ్ ఏఈ ప్రసాదరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 2016-17 గానూ.. మండలంలోని 10 గ్రామ పంచాయతీల్లో 215 గృహాలు మంజూరైనట్లు పేర్కొన్నారు. భానుముక్కలలో 35, ఎర్రగూడూరులో 6, లింగాలలో 7, మద్దూరులో 13, మిట్టకందాలలో 11, పాములపాడులో 6, రుద్రవరంలో 5, వానాలలో 4 గృహ నిర్మాణాలు లబ్దిదారులు పూర్తి చేసినట్లు వివరించారు. ఎన్టీఆర్‌గృహ నిర్మాణ పథకం కింద రూ.1.50లక్షలు, ప్రధానమంత్రి గ్రామీణ యోజన పథకం కింద రూ.2లక్షలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.

వెంగి మంగళ హారతి సామగ్రి విరాళం

బనగానపల్లె రూరల్: యాగంటి క్షేత్రానికి అనంతపురం జిల్లాకు చెందిన మహాలక్ష్మీ శ్రీనివాస్ రూ.2లక్షలు విలువ చేసే వెండి మంగళ హారతి సామగ్రిని విరాళంగా ఇచ్చారని ఆలయ ఈవో ఆదిశేషనాయుడు శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో పూజారి మహేష్, చిన్ని, ఇతర పూజారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


మంగళ హారతి సామగ్రి అందిస్తున్న దాతలు

'లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోండి'


లింగాకర్షణ బుట్టల ఏర్పాటు గురించి అవగాహన కల్పిస్తున్న ఏవో శ్రీకృష్ణ

అవుకు: రైతులు పత్తి పంటలో లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయాధికారి శ్రీకృష్ణ సూచించారు. సస్యరక్షణలో భాగంగా మండలంలోని నిచ్చెనమెట్ల, అన్నవరం, గుండ్లశింగవరం, వేములపాడు గ్రామాల్లో ఆయన రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. పత్తి పంట పూత దశకు వచ్చాక గులాబీ పురుగు ఆశిస్తుందన్నారు. నివారణకు ఎకరా విస్తీర్ణంలో 8నుంచి 10 లింగాకర్షణ బుట్టలను ఏర్పాటుచేసుకోవాలన్నారు.

జిల్లాస్థాయి యంగ్‌ముడోలో విద్యార్థుల ప్రతిభ

కోవెలకుంట్ల: జిల్లా స్థాయి యంగ్‌ముడో పోటీల్లో ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 13న నందికొట్కూరులోని రవీంద్ర భారతి పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో 300 మంది విద్యార్థులు పాల్గొనగా.. తమ విద్యార్థిని సౌజన్య బంగారు పతకం, సుదర్శన్ కాంస్య పతకం సాధించారని కరస్పాండెంట్ శ్రీనివాస యాదవ్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ఓబులేసు, యంగ్‌ముడో, తైక్వాండో మాస్టర్ రవికుమార్, ఉపాధ్యాయుడు దస్తగిరి అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

నేత్రాలు దానం చేసిన కుటుంబసభ్యులు

బేతంచెర్ల: పట్టణంలోని కొమ్మూరుకొట్టాలకు చెందిన దాసరి రామకృష్ణుడు (50) శుక్రవారం మృతి చెందాడు. ఓంశాంతి కాలనీకి చెందిన తలారి లక్ష్మమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందింది. రామకృష్ణుడు భార్య సరోజమ్మకు, తలారి లక్ష్మమ్మ భర్త తలారి మద్దిలేటి, వారి కుటుంబసభ్యులకు లైఫ్ కన్వీనర్ రవికుమార్ కలిసి నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో వారు అంగీకరించడంతో కర్నూలు ప్రభుత్వ ఐ బ్యాంకుకు సమాచారం ఇచ్చారు. టెక్నీషియన్ రాఘవేంద్ర మృతుల నేత్రాలను సేకరించారు.


రామకృష్ణుడు (ఫైల్)

రైతుల భూములను బలవంతంగా లాక్కుంటే పోరాటమే: సీపీఐ

బేతంచెర్ల: పేద రైతుల భూములను బలవంతంగా లాక్కుకోవడానికి ప్రయత్నిస్తే ఆస్ట్రేలియా మైన్స్ యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, డోన్ నియోజకవర్గ కార్యదర్శి రంగనాయుడు హెచ్చరించారు. మండల పరిధిలోని వెంకటగిరి గ్రామానికి చెందిన రైతుల భూములను శుక్రవారం ఏపీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, మండల సహాయ కార్యదర్శి భార్గవ్, అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, వరదరాజు శుక్రవారం భూములను పరిశీలించారు. ఆస్ట్రేలియా మైనింగ్ కంపెనీ యాజమాన్యం భయపెట్టి దౌర్జన్యంగా భూములను ఆక్రమించుకోవాలని చూడడం పద్ధతి కాదన్నారు. వారి వెంట రైతులు గోవిందు, లక్ష్మీదేవి, ఆదెమ్మ, సరోజ, కిరణ్, వరాలమ్మ ఉన్నారు.


భూములను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు, రైతులు

పెన్షనర్ల సంఘానికి రూ.6 వేల విరాళం

బనగానపల్లె: పట్టణంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయానికి స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ వీరబ్రహ్మేంద్ర గుప్త శుక్రవారం రూ.6వేలను విరాళంగా ఇచ్చారు. లాంగ్ టేబుల్ కొనుగోలుకు ఈ డబ్బు వినియోగించనున్నట్లు సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి తెలిపారు. గతంలో కూడా స్టేట్ బ్యాంకు సిబ్బంది తమ కార్యాలయానికి కుర్చీలు, ఇతర సామగ్రి ఇచ్చారని తెలిపారు.

ట్రై సైకిళ్ల పంపిణీ


ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు

బేతంచెర్ల: సాయి సేవా సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మద్దిలేటి, రామకృష్ణారెడ్డి శుక్రవారం పట్టణానికి చెందిన ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మల్లు హుస్సేన్‌రెడ్డి ఆర్థిక సాయంతో ఈ సైకిళ్లను అందచేసినట్లు మద్దిలేటి తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగులు మద్దమ్మ, రామాంజనేయులు, శశిధర్ రావు, శకుంతల, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి'


ఆందోళన చేస్తున్న తపాలా ఉద్యోగులు

బేతంచెర్ల: తమ సమస్యలను కేంద్రం వెంటనే పరిష్కరించాలని, గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పోస్టాఫీసు ప్రాంగణంలో వారు మాట్లాడుతూ 2016 జనవరి 1వ తేదీన పే కమీషన్ ఇవ్వాల్సి ఉండగా ఒకటిన్నర సంవత్సరం గడిచినా ఇవ్వలేదని ప్లకార్డులు చూపుతూ నిరసన వ్యక్తం చేశారు.

బుక్ కీపర్ మృతి

బనగానపల్లె: మండలంలోని నందవరం గ్రామానికి చెందిన బుక్ కీపర్ ఆకుల మహబూబ్ బాషా (40) ఆకస్మికంగా మృతి చెందినట్లు ఏపీఎం నాగరాజు శుక్రవారం తెలిపారు. ఆయన మృతి పట్ల వెలుగు సీసీలు ఆదినారాయణ , కృష్ణవేణి, ఓబులేసు, సిబ్బంది, పొదుపు మహిళలు సంతాపం వ్యక్తం చేశారు. మహబూబ్ బాషాకు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

'ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు అమలు చేయాలి'


సమావేశంలో మాట్లాడుతున్న ఆజాంబేగ్

బేతంచెర్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు నిబంధనలు అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆజాంబేగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ అధ్యక్షుడు శివకుమార స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకీకృత సర్వీసు ఉత్తర్వులు విడుదలయి దాదాపు రెండేళ్లవుతున్నా విద్యాశాఖ స్పందించకపోవడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రతి నెలా ఉపాధ్యాయుల కార్డులకు ప్రీమియం చెల్లిస్తున్నా అమలు కావడం లేదన్నారు. ఉపాధ్యాయులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సిద్ధం కావాలన్నారు సమావేశంలో లతీఫ్, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, కృష్ణ, పాపారాయుడు, బ్రహ్మం, పరిపూర్ణకుమారి, నూర్జహాన్ పాల్గొన్నారు.

'ఆర్టీసీ సేవలను వినియోగించుకోండి'

సంజామల: ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోవెలకుంట్ల డిపో మేనేజర్ శ్రీనివాసులు ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సంజామలలో ప్రయాణికుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు వనిత క్యాట్‌కార్డులను అందచేశారు. 17 నుంచి 31వ తేదీ వరకు కోవెలకుంట్ల డిపో పరిధిలోని గ్రామాల్లో మేళా నిర్వహిస్తామన్నారు. వికలాంగులకు 50 శాతం రాయితీతో అందచేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీ సీహెచ్‌ఐ సాహెబ్, ఎస్‌సీ పుల్లన్న, శేషు, సుబ్బయ్య, నారాయణ పాల్గొన్నారు.

వనిత ఫ్యామిలీ పక్షోత్సవాలు

కోవెలకుంట్ల: క్యాట్‌కార్డు, వనిత ఫ్యామిలీ పక్షోత్సవాలు శనివారం నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం శ్రీనివాస రావు విలేఖర్లతో మాట్లాడుతూ 19, 20వ తేదీల్లో సంజామల మండల కేంద్రంలో, 21న గిద్దలూరు, పేరుసోముల గ్రామాల్లో వనిత మేళా నిర్వహిస్తున్నామన్నారు. మేళాలో వనిత, క్యాట్, వికలాంగుల కార్డులను అందిస్తామన్నారు. వనితఫ్యామిలీ కార్డులు కావాల్సిన వారు తెల్ల రేషన్‌కార్డు, ఫ్యామిలీ ఫోటోలతో రావాలన్నారు.

వేర్వేరు ఘటనలో గుండెపోటుతో ఇద్దరి మృతి


మృతి చెందిన పుల్లయ్య గౌడ్


మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ సుబ్బరాముడు

బేతంచెర్ల: నంద్యాల మండలం గౌడ సంఘం అధ్యక్షుడు పుల్లయ్య గౌడ్ గుండెపోటుతో మృతిచెందారు. పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడుతుండగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స మొదలుపెట్టేలోగా చనిపోయాడని డాక్టర్ శ్రీనివాసులు చెప్పా రు. పుల్లయ్య గౌడ్ తహసీల్దారుగా పనిచేసి రిటైరయ్యారు. గౌడ సంఘానికి అధ్యక్షుడిగా ఉంటూ సేవలందిస్తున్నారు. డోన్ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్, రాష్ట్ర కల్లుగీత కార్మిక చైర్మన్ జయప్రకాష్ నారాయణ, జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షుడు రాజన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగశేషన్న గౌడ్, నంద్యాల తాలుకా గౌడ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్, చిక్బల్లాపూర్ బాలశివ సాయిబాబ పుల్లయ్య గౌడ్‌కు నివాళులు అర్పించారు.

బనగానపల్లెలో ఆర్టీసీ డ్రైవర్ మృతి

బనగానపల్లె: స్థానిక ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ జే సుబ్బరాముడు (48) మృతి చెందాడు. ఆయన గుండెపోటుతో చనిపోయాడని కుటుంబసభ్యులు తెలిపారు. డిపో మేనేజర్ శశిభూషణ్, అసిస్టెంట్ మేనేజర్, కార్మిక నాయకులు, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు వాసులు, రాయుడు, వలి, శ్రీనివాస రైస్ మిల్ యజమాని శ్రీనివాసులు, ఆర్టీసీ కార్మికులు సుబ్బరాయుడు మృతదేహానికి నివాళి అర్పించారు. డీఎం శశిభూషణ్ సుబ్బరాముడు అంత్యక్రియలకు రూ.15 వేలను ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

బనగానపల్లె: పట్టణంలోని సాయిసిద్దార్థ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులకు గ్యాస్ ప్రమాదాలపై శుక్రవారం అవగాహన సదస్సును అగ్నిమాపక అధికారి నబీ సాహెబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్యాస్ లీకేజీ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్యాస్ ఆర్పే విధానాన్ని ప్రయోగాత్మకంగా చూపించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది శివరామయ్య, శివశంకర్, శ్రీనివాసులు, రాజశేఖర్, కళాశాల కరస్పాండెంట్ మునిరామిరెడ్డి పాల్గొన్నారు.

'తిరుగుబాటు దీక్షను విజయవంతం చేయండి'

కోవెలకుంట్ల: నంద్యాలలో శనివారం జరిగే వాల్మీకుల తిరుగుబాటు దీక్షను విజయవంతం చేయాలని వీఆర్‌పీఎస్ మండల కార్యదర్శి సుబ్బయ్య కోరారు. శుక్రవారం స్థానిక వాల్మీకి భవనంలో వాల్మీకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, మూడు సంవత్సరాలు దాటినా హామీ నిలబెట్టుకోలేదన్నారు. వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించే వరకు పోరాటం చేస్తామన్నారు. వాల్మీకి రాష్ట్ర రిజర్వేషన్ కమిటీ అధ్యక్షుడు సుభాస్ చంద్రబోస్ అధ్యక్షతన నంద్యాలలో శనివారం జరిగే తిరుగుబాటు దీక్షకు అధికసంఖ్యలో వాల్మీకులు తరలిరావాలన్నారు. నంద్యాల బస్టాండు సర్కిల్ లోని వాల్మీకి విగ్రహం వద్ద తిరుగుబాటు దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రంగడు, గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, బాల వెంకట, మధు, మద్దిలేటి, వేణు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బయ్య

గౌడ సంఘం కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలి

రాష్ట్ర కల్లుగీత కార్మిక ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జయప్రకాష్ నారాయణ



అభివాదం తెలుపుతున్న గౌడ సంఘం నాయకులు

బేతంచెర్ల: గౌడ సంఘం కులస్థుల సామాజిక వర్గాభివృద్ధికి అందరూ ఐకమత్యంతో కృషి చేద్దామని రాష్ట్ర కల్లుగీతకార్మిక ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జయప్రకాష్ నారాయణ , డోన్ టీడీపీ ఇన్‌చార్జ్ కేఈ ప్రతాప్‌లు తెలిపారు. బేతంచెర్ల పట్టణంలోని టీడీపీ కళ్యాణ మండపంలో బేతంచెర్ల మండల గౌడ సంఘం అధ్యక్షుడు మురళీ గౌడ్ అధ్యక్షతన సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మిక ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.70 కోట్ల నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి రూ.లక్ష రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగ శేషన్నగౌడ్, నంద్యాల తాలుకా గౌడ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్, చిక్బల్లాపూర్ హిమాలయ బాల శివసాయిబాబ, బేతంచెర్ల మండల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు :

బేతంచెర్ల మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా దస్తగిరి గౌడ్, సుబ్బగౌడ్, మండల అధ్యక్షుడు మురళీగౌడ్, ఉపాధ్యక్షుడుగా మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు గౌడ్, సహాయ కార్యదర్శులుగా శేఖర్‌గౌడ్, లోకేష్ గౌడ్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.

బండి జగమొండి

కొలిమిగుండ్ల: 'ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సమయానికి గమ్యం చేరుస్తాం' అని ఆర్టీసీ అధికారులు చెబుతున్నా.. బస్సుల నిర్వహణ చూస్తే అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. బస్సులు ఎప్పుడు, ఎక్కడ ఆగిపోతాయో తెలియని పరిస్థితి. కడప జిల్లా జమ్మలమడుగు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు తాడిపత్రి నుంచి జమ్మలమడుగుకు వెళ్లేందుకు కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండుకు వచ్చింది. 5 నిమిషాల విరామం తరువాత డ్రైవర్ బస్సును స్టార్ట్ చేస్తే కాలేదు. దీంతో ప్రయాణికులు, స్థానికులు తలా ఓ చేయి వేసి స్టార్ట్ తోస్తే అప్పుడు బస్సు స్టార్ట్ అయింది.



బస్సును తోస్తున్న ప్రయాణికులు

వర్షం కోసం పూజలు

బనగానపల్లె: వర్షం కోసం గంగమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ తెలిపారు. ఆదివారం తెలుగుపేటలోని గంగమ్మ గుడిలో అమ్మవారికి 1008 బిందెలతో అభిషేకం చేయనున్నట్లు ఆమె తెలిపారు. టీడీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఇందిరమ్మ తెలిపారు.

ఘనంగా పల్లకి సేవ



ప్రత్యేక అలంకారంలో చౌడేశ్వరీ మాత

బనగానపల్లె రూరల్: మండల పరిధిలోని నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారి పల్లకిసేవ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చౌడేశ్వరీ దేవికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని శ్రీచక్రం వద్ద కుంకుమార్చన చేశారు. సాయంత్రం ఆలయ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి, ఈవో రామానుజన్‌ల ఆధ్వర్యంలో చౌడేశ్వరీ మాత ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పల్లకి సేవను నిర్వహించారు.

అన్నదానానికి విరాళం

బనగానపల్లె: నందవరం చౌడేశ్వరీ నిత్యాన్నదాన సత్రానికి కడప జిల్లా దువ్వూరుకు చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం సుబ్రహ్మణ్యాచారి రూ.5వేలను ఆలయ సిబ్బంది సుబ్బరాయుడుకు శుక్రవారం అందించారు. దేవస్థానంలో భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నారు. అందులో భాగంగా ఆయన విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో బ్రహ్మానందాచారి పాల్గొన్నారు.

ఎలక్షన్ డ్యూటీకి అధికారులు

కొలిమిగుండ్ల: నంద్యాల ఉప ఎన్నికల విధులకు ఏఎస్‌వో భాస్కర్‌రెడ్డి, తహసీల్దారు ఫకూర్‌అహ్మద్, తహసీల్దారు కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ తులసిరాం, పంచాయతీ రాజ్ ఏఈ ఇబ్రహీంఖాన్, ఎంపీడీవో కార్యాలయంలో రవికుమార్, రఫీ హాజరు కావాలని ఉత్తర్వులు అందాయి. శనివారం వీరంతా నంద్యాలలో జరిగే శిక్షణకు హాజరు కానున్నారు.

చినుకు పడితే చిత్తడే

వీధులు బురదమయం



కలుగొట్లలో బురదగా ఉన్న రహదారి

కోవెలకుంట్ల: పల్లెల్లో వీధులు నేటికీ చినుకు పడితే చిత్తడిగా మారుతాయి. రోడ్లు మొత్తం బురదగా తయారవుతాయి. డ్రైనేజీ లేకపోవడంతో రోడ్లపైకి మురుగు చేరుతుంది. దీంతో పాదాచారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కలుగొట్ల, కంపమల్ల, రేవనూరు, భీమునిపాడు ఎస్సీ కాలనీలు బురదమయంగా తయారవుతున్నాయి. కలుగొట్ల నుంచి పెద్దకొప్పెర్లకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉంది.

మురుగు తొలగించాలని, బైటెక్స్ పిచికారీ చేయాలని, సిమెంట్ రోడ్లు వేయాలని, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పెద్దకొప్పెర్లకు వెళ్లే రహదారి

'అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి'



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గురురాజ

కోవెలకుంట్ల: టీడీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందారెడ్డి గెలిపిస్తాయని ప్రవాసాంధ్రుడు డాక్టర్ గురురాజ తెలిపారు. శుక్రవారం కోవెలకుంట్ల నుంచి మార్కెట్‌యార్డు చైర్మన్ నాగేశ్వర రెడ్డి, డాక్టర్ గురురాజతో కలిసి అధికసంఖ్యలో టీడీపీ నాయకులు నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతునగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గురురాజ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం నంద్యాల అభివృద్ధికి పుష్కలంగా నిధులు మంజూరు చేసిందని, రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసిందన్నారు. పేదలకు పింఛన్లు రూ.200 నుంచి రూ.1000కు పెంచిందన్నారు. ఓటర్లు బ్రహ్మానందారెడ్డికే పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ యువత అధ్యక్షుడు అమర్‌నాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.

780.30అడుగులకు చేరిన శ్రీశైలం డ్యాం నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6గంటల సమయానికి 783.30అడుగులుగా జలాశయ నీటినిల్వలు 20.4918టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 31డిగ్రీలు, కనిష్ఠంగా 24డిగ్రీలుగా నమోదయ్యాయి. గడచిన 24గంటల వ్యవధిలో పట్టణంలో 41.20మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: లై
శ్రీనివాస : పిదా

'పారిశుధ్యం పనులు చేపట్టండి'



మాట్లాడుతున్న ఈవోఆర్డీ విజయ్య

ప్యాపిలి: గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని ఈ వోఆర్డీ విజయ్య అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డీ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గ్రామాలు మురికికూపంగా మారే అవకాశం ఉందన్నారు. కాబట్టి గ్రామాల్లోని రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా మందులు పిచికారీ చేయాలన్నారు. అలాగే గ్రామాల సర్వేను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'కొర్ర సాగు లాభదాయకం'



పంటలపై అవగాహన కల్పిస్తున్న ఆత్మ అధికారులు

ప్యాపిలి: కొర్ర సాగు లాభదాయకమని వ్యవసాయ సాంకేతిక సంస్థ(ఆత్మ) ఎటిఎంలు పుష్పజ్యోతిబా, హరీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని జలదుర్గం, మాధవరం గ్రామాల్లో రైతులు సాగు చేసిన కొర్ర, కంది, వేరుసెనగ, పత్తి తదితర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. ఎటువంటి చీడపీడలు సోకినా తక్షణమే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి వారి సలహా మేరకు మందులను పిచికారీ చేయాలన్నారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటిస్తే మంచి దిగుబడులు వస్తాయన్నారు. రసాయన ఎరువుల బదులు సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. అనంతరం పంట పొలాలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం



మేనేజర్ యశోదకృష్ణారావును సన్మానిస్తున్న దృశ్యం

డోన్(రూరల్): స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అ వార్డు అందుకున్న డోన్ ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్ యశోదకృష్ణారావును సన్మానించారు. శుక్రవారం బ్రాంచ్ కార్యాలయంలో డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం నాయకులు ఎ.ఇ.నాగరాజు ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం నాయకులు మహమ్మద్‌రఫి, మధురావు, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, జమాల్‌బాషా, భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

అద్దెభవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

● అసంపూర్తిగా సొంత భవన నిర్మాణాలు ● ఇబ్బందులు పడుతున్న చిన్నారులు



చెర్లకొత్తూరులో పిల్లర్లకే పరిమితమైన అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం



ఇరుకు గదుల్లో చిన్నారుల ఇబ్బందులు

వెల్దుర్తి: వెల్దుర్తి మండలంలో మొత్తం 63అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. అయితే వీటిలో దాదాపుగా 47అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కరువయ్యాయి. ఆయా గ్రామాల్లో పాడుబడిన పంచాయతీ భవనాల్లో, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మండలంలోని బోగోలు, గోవర్ధనగిరి గ్రామాల్లో సొంత భవనాలు దాదాపు పూర్తయినప్పటికీ రూ.2లక్షల నిధులు రాకపోవడంతో అవి ప్రారంభానికి నోచుకోలేదు. అలాగే చెర్లకొత్తూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం పిల్లర్ల దశలోనే ఆగిపోయింది. దీంతో చిన్నారులు ఇరుకు గదుల్లోనే చదువులు కొనసాగిస్తున్నారు. రత్నాపల్లె గ్రామంలో పెచ్చులూడిన పాత పంచాయతీ భవనంలోనే అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తుండటంతో నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు కూలుతుందో తెలియక కేంద్రానికి పిల్లలను పంపడానికి జంకుతున్నారు. పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు కరువయ్యాయి. ప్రభుత్వం అందజేసే అద్దె భవనాలకు ఏ మాత్రం సరిపోవడం లేదు. దీంతో అంగన్‌వాడీ వర్కర్లు తమ చేతుల నుంచి వేసుకోవాల్సి పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు నిధులు కేటాయించి సొంత భవనాలను ఏర్పాటు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఘనంగా బందెనవాజ్ ఉరుసు

ప్యాపిలి: ప్యాపిలిలో గత రెండు రోజులుగా హజరత్ ఖాజా బందెనవాజ్ గేస్‌త్రస్ ఉరుసును నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం స్వామి వారికి ఊరేగింపును నిర్వహించారు. షంషీర్ దర్గా నుంచి ప్రారంభమైన ఈ ఉరుసు పురవీధుల గుండా సాగింది. భక్తులు స్వామి వారికి కానుకలు సమర్పించారు.

'మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిద్దాం'

డోన్(రూరల్): వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని సమాచార హక్కు చట్టం కమిటీ సభ్యుడు పులిదామోదర్ కోరారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆ యన విలేఖరులతో మాట్లాడారు. అనేకమంది ప్లాస్టిక్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నిమజ్జనం చేస్తుండటం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. అందుకోసం ప్రజలు మట్టితో తయారు చేసిన చిన్న విగ్రహాలను ప్రతిష్ఠించుకొని వాటిని నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు.

ముమ్మరంగా రోడ్డు పనులు



డోన్(రూరల్): డోన్ మండలం జగదుర్తి గ్రామ ప్రధాన రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. స్పెషల్ ప్యాకేజీ నిధుల కింద 44వ నెంబరు జాతీయ రహదారి నుంచి జగదుర్తి గ్రామం వరకు ఈ పనులు జరుగుతున్నాయి. రూ.50 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. గతంలో మట్టిరోడ్డుతో ఇబ్బందులు పడిన గ్రామ ప్రజలకు బీటీరోడ్డుతో ఇబ్బందులు తొలగనున్నాయి.

చేతిపంపులకు మరమ్మతుల్లేవ్!

● నిరుపయోగంగా చేతిపంపుబోర్లు
● మరమ్మతులకు మెకానిక్ కరువు ● గుక్కెడు నీటి నీటి కోసం పాట్లు



డోన్(రూరల్): డోన్ మండలంలో చేతిపంపులు మరమ్మతుకు నోచుకోవడం లేదు. వర్షాభావ భూగర్భజలాలు అడుగంటిపోవడం, భూగర్భంలో వేసిన పరికరాలు చెడిపోవడం తదితర కారణాలతో సగానికిపైగా చేతిపంపుబోర్లు నిరుపయోగంగా మారాయి. తాగునీటి సమస్య తీర్చడంలో చేతిపంపుబోర్లు కీలకంగా ఉండేవి. ఆ యా గ్రామాల సర్పంచులు తాగునీటి ఎద్దడిని అధిగమించేందుకు ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా ఏర్పాటు చేసిన బోర్ మెకానిక్‌ను పిలిపించుకొని బోర్ల మరమ్మతులు చేయించుకునేవారు. ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా మండలంలో పనిచేసిన మెకానిక్ బదిలీ అయి రోజులు గడుస్తున్నా ఈ పోస్టులో మెకానిక్‌ను ఇంతవరకు నియమించకపోవడంతో బోర్ల మరమ్మతులు ప్రశ్నార్థకంగా మారింది. దీంతో రెగ్యులర్ మెకానిక్‌ను వెంటనే నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిస్థితుల్లో పలు గ్రామాలు తాగునీటికి కటకటలాడుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన చేతిపంపుబోర్లలో సగం పనిచేయడం లేదు. వీటికి మరమ్మతులకు ఉన్న ఒకే ఒక బోర్ మెకానిక్ బేతంచెర్లకు బదిలీ కావడంతో బోర్ల మరమ్మతులు చేసేవారే కరువయ్యారు. మండలంలో మొత్తం 304చేతిపంపు బోర్లు ఉన్నాయి.

21న కలెక్టరేట్ ఎదుట రజకుల ధర్నా

కర్నూలు(రాజ్‌విహార్): జిల్లాలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగరాజు శుక్రవారం తెలిపారు. జీవో నెం. 57 ప్రకారం రైల్వే, పోలీసు శాఖ, దేవాదాయ, ప్రభుత్వ ఆసుపత్రులు, గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

టీకా అమలులో జిల్లా మూడో స్థానం

డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ నరసింహులు



హాట్ ఎయిర్ బెలూన్ వదులుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో నరసింహులు

కర్నూలు(హాస్పిటల్): తట్టు, రూబెల్లా టీకా అమలులో జిల్లా మూడో స్థానంలో ఉందని డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ వై. నరసింహులు తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రాజ్‌విహార్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎంఆర్ హాట్ ఎయిర్ బెలూన్‌ను డీఎం అండ్ హెచ్‌వో గాల్లోకి వదిలారు. ప్రజల్లో ప్రచారం అవగాహన కోసమే బెలూన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి, గుంటూరు తర్వాత ఎంఆర్ టీకా అమల్లో రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మూడో స్థానంలో నిలిచిందని చెప్పారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ తప్పక తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయించాలని డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ వై. నరసింహులు పిలుపునిచ్చారు. జిల్లాలో 10.54 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని లక్ష్యం పెట్టుకోగా, ఇప్పటికే 6,64,745 లక్షల మందికి టీకా లు వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ వెంకటరమరాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కె.నాగభూషణం, మాజీ గవర్నర్లు ఎస్. నాగేశ్వరరావు, మాణిక్య ప్రభు, యూనిసెఫ్ ప్రతినిధి శివకిశోర్, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెన్స్ పవన్, ఎంఆర్ అర్బనైజేషన్‌చార్జ్ డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి, డెమో ఎర్రంరెడ్డి పాల్గొన్నారు.

సీ.క్యాంప్ రైతు బజార్

శుక్రవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	36
వంకాయ	32-36
బెండ	14
పచ్చిమిర్చి	20-26
కాకర	18
బీర	14
క్యాలీఫ్లవర్	36
క్యారెట్	64
క్యాబేజీ	24
బీన్స్	60
దొండ	18
ఆలు	20
ఉల్లి	16-20
చౌలేకాయలు	16
సొరకాయ	14
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	34
బీట్‌రూట్	36
ముల్లంగి	18
సీమవంకాయ	30
మునగ(1)	4
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	00	00	00	00
బెంగళూరు	00	00	00	00
చెన్నై	0	00	00	00
విజయవాడ	0	00	00	00

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)



వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కర్నూలు(న్యూసిటీ): కల్లూరులోని ఈశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారి జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్ర ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి మంగళహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖరప్ప, ఆలయ అర్చకులు రాఘవేంద్ర, చెన్నకేశవ స్వామి దేవాలయ అర్చకులు శేషసాయి, సీవీ మహేశ్వరప్ప, నవీన్ కుమార్, శంకరయ్య, లక్ష్మయ్య, శేషు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'9న ప్రజా న్యాయపీఠం'

కర్నూలు (కల్చరల్): న్యూ ఢిల్లీలోని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 9న జిల్లాలోని అన్ని కోర్టుల్లో ప్రజా న్యాయపీఠం నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు జి. అనుపమ చక్రవర్తి ఆధ్వర్యంలో ఈ ప్రజా న్యాయపీఠం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజా న్యాయపీఠంలో అన్ని రకాల సివిల్ దావాలు, రాజీకి అర్హత ఉన్న క్రిమినల్ కేసులు, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, ఎంవీఓపీ, ఎన్ఐ యాక్టు కేసులు పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి సోమశేఖర్ పేర్కొన్నారు.

రేపు నంద్యాలలో పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం

కర్నూలు (కల్చరల్): ఏపీ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నంద్యాలలో నిర్వహిస్తున్నట్లు యూనియన్ అధ్యక్షుడు వి. కరుణానిధిమూర్తి తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిలర్లు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. కమలాకర్ రావు, కె. శ్రీనివాస రాజు, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బైరి అప్పారావు హాజరవుతారని పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఎస్. భార్గవ రామయ్య తెలిపారు.

తపాలా కార్యాలయంలో సద్భావన దివస్



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపరింటెండెంట్ సుబ్బారావు

కర్నూలు(న్యూసిటీ): ఈ నెల 20వ తేదీన మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ప్రధాన తపాలా కార్యాలయంలో సద్భావన దివస్ నిర్వహించారు. పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ. సుబ్బారావు అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగా నాయక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎల్ఎల్ఆర్ మేళాను పొడిగించాలి'



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కర్నూలు(సీ.క్యాంప్): జిల్లాలో ఆర్టీవో అధికారులు నిర్వహిస్తున్న ఎల్ఎల్ఆర్ మేళా గడువును పొడిగించాలని ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు గణేష్ రామ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆర్టీవో అధికారి జగదీశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తడ్రైవర్లకు ఎలాంటి షరతులు లేకుండా చదువుతో నిమిత్తం లేకుండా నైపుణ్యం కలిగిన వారికి లైసెన్స్ మంజూరు చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్ పేరుతో ఆటో కార్మికులపై దాడులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఉద్యమం'



పోస్టర్ విడుదల చేస్తున్న డాక్టర్ కేవీ బద్రినాథ్

కర్నూలు(సీ.క్యాంప్): చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ డాక్టర్ కేవీ బద్రినాథ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని కేశవ్ మెమోరియల్ పాఠశాలలో చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఉద్యమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కేవీ బద్రినాథ్ మాట్లాడుతూ చైనా కబంధ హస్తాల నుంచి దేశ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఉద్యమంలా కలిసి రావాలన్నారు. ఆగస్టు 20న ఉదయం 8.30 గంటలకు నగరంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని చైనా వస్తువులను అన్ని విధాలుగా బహిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ కో-కన్వీనర్ విశ్వంబర్, అధ్యక్షుడు వెంకటరెడ్డి, వినయ్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

జీతాల చెల్లింపు పట్ల ఆందోళన వద్దు

ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు



మాట్లాడుతున్న సముద్రాల హనుమంతరావు తదితరులు

కర్నూలు(కార్పొరేషన్): జీతాల చెల్లింపు విషయంలో అర్చకులు, పురోహితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు కోరారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అర్చక పురోహితులకు జీతాలు తగ్గిస్తారని కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని వీటిని నమ్మవద్దని ఆయన కోరారు. రాష్ట్రంలోని దేవాదాయ, ధర్మదాయశాఖ పరిధిలోగల ఆలయాల్లో పనిచేసే అర్చక పురోహితులకు జీవో నెం. 417 ప్రకారం రూ. 10 వేల రెమ్యూనరేషన్ చెల్లిస్తున్నారన్నారు. వేతనాలు తగ్గించే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు.

'రేపు రాజీవ్‌గాంధీ 73వ జయంతి'

కర్నూలు(రాజ్‌విహార్): మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను ఈ నెల 20వ తేదీన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు పి.లక్ష్మీరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

మహిళల రక్షణ కోసమే వన్‌స్టాప్ సెంటర్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, లోక్ అదాలత్ న్యాయమూర్తి సోమశేఖర్

కర్నూలు (కల్చరల్): మహిళల రక్షణ కోసమే వన్ స్టాప్ సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, లోక్ అదాలత్ న్యాయమూర్తి ఎంఏ సోమశేఖర్ అన్నారు. శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గృహహింస నుంచి మహిళలకు రక్షణ కోసం ఏర్పాటు చేసిన వన్‌స్టాప్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రిజిస్టర్లు, ఫైళ్లను పరిశీలించి, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గృహహింస, అత్యాచారాలకు గురైన మహిళలకు లీగల్ కౌన్సిల్ ద్వారా కౌన్సెలింగ్ చేసి, న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. వన్‌స్టాప్ సెంటర్‌లో పోలీసులు అందుబాటులో ఉంటారని చెప్పారు. మహిళలపై జరుగుతున్న హింసలకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూమ్ నెం.214, 215 వార్డులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వన్‌స్టాప్ సెంటర్‌లో లీగల్ కౌన్సిలర్ జి.విజయలక్ష్మి, సోషల్ కౌన్సిలర్ నర్మద, డేటా ఆపరేటర్, ఇద్దరు హోం గార్డులు ఉంటారని తెలిపారు.


రికార్డులు పరిశీలిస్తున్న న్యాయమూర్తి సోమశేఖర్

హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయండి

గృహహింస, అత్యాచారానికి గురైన మహిళలు 08518-255057కు ఫోన్ చేసి, ఫిర్యాదు ఇవ్వవచ్చని లోక్ అదాలత్ న్యాయమూర్తి సోమశేఖర్ పేర్కొన్నారు. అలాగే ఉమెన్ హెల్ప్‌లైన్‌కు కూడా ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఉమెన్ హెల్ప్‌లైన్ 181 (విజయవాడ) నెంబరు కూడా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. సఖీ-వన్‌స్టాప్ సెంటర్‌లో కేస్ వర్కర్ ఒకరు, ఐటీ ఒకరు, పారా లీగల్ ఒకరు, పారా మెడికల్ ఒకరు, మల్టీపర్పస్ హెల్పర్లు ఇద్దరు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి. ఆదినారాయణ రెడ్డి, ఏ.పాపారావు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డిని మంత్రిపదవి నుంచి తొలగించాలి

ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన


కలెక్టరేట్ ముందు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టిన టీఎస్ఎఫ్ నాయకులు

కర్నూలు(కలెక్టరేట్): దళితులను కించపరిచేలా వివక్షపూరితంగా మాట్లాడిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలంటూ ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆర్. చంద్రప్ప మాట్లాడుతూ దళితులు శుభ్రంగా ఉండరు, సక్రమంగా చదువుకోరు.. అనడం విడ్డూరమన్నారు. దళితులు, గిరిజనుల ఓట్లతో గెలిచి మంత్రి పదవి కోసం పార్టీ ఫిరాయించిన ఆదినారాయణరెడ్డి శుభ్రత గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళితుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన మంత్రి బేషరతుగా దళిత, గిరిజన జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. మంత్రిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వీ.వెంకటేష్, ఉపాధ్యక్షుడు రామరాజు, నికల్, రాజ్‌కుమార్, పులిరాజు, రవికుమార్, సురేష్ పాల్గొన్నారు.

'మంత్రిని బర్తరఫ్ చేయాలి'

కర్నూలు(కార్పొరేషన్): ఎస్సీ, ఎస్టీలను అసభ్యకర పదజాలంతో దూషించిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి వెంటనే భర్తరఫ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర అధికార ప్రతినిధి కే.వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించకపోతే నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

జి.పుల్లయ్య కళాశాలలో వర్క్‌షాప్

కర్నూలు(ఎడ్యుకేషన్): జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో 'ఆర్డీవో కమ్యూనికేషన్స్ - అప్లికేషన్స్ యూసింగ్ మ్యాట్ ల్యాబ్' అనే అంశంపై శుక్రవారం ఒక రోజు వర్క్‌షాపు జరిగింది. ఇందులో రిసోర్స్ పర్సన్‌గా ఒమాన్ దేశం నుంచి మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ టెక్నాలజీ కళాశాల అధ్యాపకుడు ప్రతాప్‌రాజు మూల హాజరై మ్యాట్‌ల్యాబ్ ద్వారా ఆర్డీవో కమ్యూనికేషన్ వ్యవస్థ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీ.శ్రీనివాసరావు డీన్ డాక్టర్ ఎస్ ప్రేమ్‌కుమార్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎం. రాంప్రసాద్‌రెడ్డి, అధ్యాపకుడు, విద్యార్థులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రతాప్‌రాజు మూల

రేపు జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపిక

కర్నూలు(స్పోర్ట్స్): జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో సబ్ జూనియర్ బాల బాలికలకు జిల్లా స్థాయిలో సాఫ్ట్‌బాల్ ఎంపిక నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి గంగాధర్ తెలిపారు. 1-1-2002 తర్వాత జన్మించినవారు ఈ ఎంపిక పోటీలకు అర్హులన్నారు. ఎంపికైన జట్టు సెప్టెంబర్ 1-3వ తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనాలని ఆయన తెలిపారు. 4 పాస్‌పోర్టు సైజు ఫోటోలు, వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డుతో ఎంపికకు హాజరు కావాలన్నారు. వివరాలకు 90102 23974, 7032088008 సంప్రదించాలన్నారు.

రేపు వైద్య శిబిరం

కర్నూలు(హాస్పిటల్): నగరంలో ఎన్ఆర్ పేట 4వ లైన్‌లో ఉన్న సాయి వెంకటేశ్ క్యాన్సర్ అండ్ న్యూరో కేర్ సెంటర్‌లో ఆదివారం ప్రముఖ మానసిక వైద్యులు ఎం.జీవన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నరాలు, మానసిక వ్యాధులు, మద్యపానం, సిగరెట్లు, మూర్ఛవ్యాధులకు చికిత్సలు చేస్తారని తెలిపారు. డాక్టర్ ఫీజు పూర్తిగా ఉచితమని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం జరుగుతుందని, పేర్లు నమోదు కోసం 08518-228386, 9704575527 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల వినూత్న నిరసన

మూడో రోజుకు చేరిన నిరవధిక సమ్మె


పోస్టాఫీసు వద్ద మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

కర్నూలు(న్యూసిటీ): పోస్టాఫీసుల్లో గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ ఉద్యోగులు చేపడుతున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరింది. ఈ మేరకు ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యదర్శి బ్రహ్మయ్య మాట్లాడుతూ కోర్టు తీర్పులను అనుసరించి పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఉద్యోగుల జీతభత్యాల కోసం నియమించిన కమలేష్ చంద్రకమిటీ ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులను టార్గెట్ల పేరుతో అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో యూనియన్ కార్యదర్శి వి.లక్ష్మీకాంత్, కోశాధికారి సి.నగేష్, ఈశ్వరయ్య, జిల్లాలోని బ్రాంచ్ పోస్టు మాస్టర్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

'మొక్కల ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యం'

కర్నూలు(ఎడ్యుకేషన్): మొక్కల ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని మహేంద్ర ఫైనాన్స్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచ్ హెచ్ఆర్ మేనేజర్ చక్రధర్ అన్నారు. శుక్రవారం కర్నూలు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గణేష్‌నగర్‌లో విద్యార్థులు మొక్కలు నాటారు. సుమారు 50 మంది పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్, ఉమాకాంత్, రంగన్న, అధ్యాపకుడు మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న కళాశాల విద్యార్థులు

'శిక్షణ తరగతులు జయప్రదం చేయండి'

కర్నూలు(ఎడ్యుకేషన్): అమలాపురంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర రాజకీయ విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) రాయలసీమ యూనివర్సిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినోద్, బీవీ రమణ పిలుపునిచ్చారు. శుక్రవారం వర్సిటీ హాస్టల్‌లో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల అభివృద్ధిని నీరుగారుస్తూ నేడు ప్రైవేట్ విశ్వవిద్యాలయం బిల్లును ఆహ్వానించడం బాధాకరమన్నారు. విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి మోహన్, రఘు, నిర్మల్, అశోక్, అబ్దుల్ పాల్గొన్నారు.

'మరుగుదొడ్లకు నీటి వసతి కల్పించాలి'

కర్నూలు(కార్పొరేషన్): బుధవారపేటలోని సామూహిక మరుగుదొడ్లకు నీటి వసతి కల్పించాలని కాలనీ మహిళలు కోరారు. శుక్రవారం ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ హరినాథరెడ్డికి మహిళలు సుజాత షబీనా, ఆశాబీ, మార్తమ్మ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మరుగుదొడ్ల సమీపంలో ఏర్పాటు చేసిన బోరు నెల రోజుల కిందట చెడిపోయిందన్నారు. మరమ్మతు చేయించాలని కోరుతున్నా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. కమిషనర్ చర్యలు తీసుకొని మరుగుదొడ్ల వద్ద నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీకి చెందిన రాములమ్మ, నూర్ తదితరులు ఉన్నారు.

పార్కులు పట్టించుకోరా?

● పేరుకుపోయిన చెత్తాచెదారం
● పందులు, దోమలకు ఆవాసాలుగా మారిన వైనం
● పట్టించుకోని అధికారులు


పార్కులో ఉన్న పిచ్చిమొక్కలు

కర్నూలు(సీ.క్యాంప్): నగరవాసులకు, పిల్లలకు ఆహ్లాదాన్ని ఇచ్చే పార్కులు నిరుపయోగంగా, అపరిశుభ్రతకు అడ్డాలుగా మారాయి. నగరంలోని అశోక్‌నగర్ సెంటర్‌లో ఉన్న పార్కు ఎన్నో సంవత్సరాలు నిరుపయోగంగా ఉంది. పార్కు చుట్టూ అనేక నివాసగృహాలు ఉన్నాయి. దీంతో ఖాళీగా ఉన్న పార్కులో చెత్తాచెదారం వేస్తున్నారు. దీనికితోడు పందులు, కుక్కలకు ఆవాసాలుగా మారుతున్నాయి.

ఉదయం, సాయంత్రం వేళలో చిన్నారులు ఆడుకునేందుకు సరైన పార్కులు లేవు. పార్కులో పిచ్చిమొక్కలు పెరిగిపోయి దోమలకు ఆవాసాలుగా మారాయి. పార్కులోకి వెళ్లిన కొద్దిసేపటికే దోమలు తమ ప్రతాపం చూపిస్తుండడంతో ఆ పార్కులోకి ఎవరూ వెళ్లేందుకు సాహసించంలేదు. పచ్చనిమొక్కలతో కళకళలాడుతుండాల్సిన పార్కు కళావిహీనంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పార్కుల అభివృద్ధికి కృషి చేయాలని కాలనీప్రజలు కోరుతున్నారు.

పార్కు ముందు నడవలేక పోతున్నాం



అశోక్‌నగర్ పార్కు పరిస్థితి దారుణంగా ఉంది. చెత్తా చెదారంతో నిండిపోయింది. పార్కులో నుంచి తీవ్ర దుర్గంధం వస్తోంది. కనీసం నడవలేక పోతున్నాం. పార్కుకు ప్రహరీ లేకపోవడంతో కొందరు బహిర్భూమిగా వాడుకుంటున్నారు. పార్కును సుందరంగా తీర్చిదిద్దకపోయినా కనీసం పారిశుధ్య పనులు చేపడితే బాగుంటుంది.

- అమర్‌నాథ్, స్థానికుడు

పట్టించుకునేవారే కరువయ్యారు



పార్కు అభివృద్ధి చేయాలని అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నాం. అయినా పట్టించుకునేవారు కరువయ్యారు. పార్కు అంతా పిచ్చి మొక్కలతో నిండిపోయి విషపురుగులకు ఆవాసంగా మారింది. పార్కును చెత్తకుండీగా మారుస్తున్నారు. పార్కు చుట్టూ ఉన్న గృహాల్లో నివాసం ఉండలేకపోతున్నాం. వెంటనే అధికారులు స్పందించాలి.

- ఇమ్రాన్ ఖాన్, స్థానికుడు

'శిక్షణ పొందితే ఉద్యోగ అవకాశాలు ఎక్కువ'


సర్టిఫికెట్లు ఇస్తున్న దేవరాజు

కర్నూలు(సీ.క్యాంప్): శిక్షణ పొందితే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆదిత్య స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఎల్ఎస్ దేవరాజు అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రజాపరీరక్షణ సమితి కార్యాలయంలో ప్రధానమంత్రి కౌశల్య వికాస యోజన ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు వీలైనంత త్వరగా ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా వివిధ కోర్సుల్లో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీపీఎస్ అధ్యక్షుడు డాక్టర్ పద్మన్న, బలరాం, డేవిడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

'అత్యాధునిక టెక్నాలజీతో ఆర్‌వోబీ నిర్మాణం'


రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్న సిబ్బంది

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు బిర్లాగేట్ నుంచి గుత్తిపెట్రోలు బంకు వరకు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా అమర కన్‌స్ట్రక్షన్ హైదరాబాద్ వారు శుక్రవారం సిల్వర్‌జూబ్లీ కళాశాల ఎదుట స్లాబ్ వేసేందుకు రూ.2.50 కోట్లతో ట్రాన్సిట్ మిక్చర్, భూమ్ ప్లేసర్ కాంక్రీట్ పంప్ వంటి అత్యాధునిక యంత్రాలతో గురువారం పనులు ప్రారంభించారు. ఆర్ అండ్ బీ డీఈఈ సిద్దారెడ్డి, ఏఈ వెంకటేశ్వరరెడ్డి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన థర్డ్ పార్టీ అనంతపురం జేఎన్‌టీయూ సీఎల్‌హెచ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ వారు ఇచ్చిన నిబంధనల మేరకు ఎం-20, ఎం-25 గ్రేడింగ్ ప్రకారం డిజైన్ మిక్సింగ్ చేసి స్లాబ్ వేస్తున్నట్లు వారు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటిస్తున్నామన్నారు. ఈ ఆధునిక టెక్నాలజీ వల్ల తక్కువ మంది, తక్కువ సమయంలో పనులు త్వరగా పూర్తి చేయవచ్చని అన్నారు. డిజైన్ మిక్సింగ్ వల్ల ఇసుక, సిమెంటు, నీళ్లు, కంకర సమపాళ్లలో కలుపుతారన్నారు. పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాంపియన్స్‌గా తిరిగి రండి: ఎంపీ టీజీ


ఫుట్‌బాల్ క్రీడాకారులతో ఎంపీ టీజీ వెంకటేశ్

కర్నూలు(స్పోర్ట్స్): రాష్ట్రస్థాయి అండర్ 14 బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో చాంపియన్స్‌గా తిరిగి రావాలని జిల్లా ఫుట్‌బాల్ క్రీడాకారులకు రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ పిలుపునిచ్చారు. టీజీ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. ఈనెల 21-23వ తేదీల్లో అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలో పాల్గొనే జట్టును జిల్లా సంఘం కార్యదర్శి విజయ్‌కుమార్ ప్రకటించారు.

బాలుర జట్టు: వంశీరాజు, భీమేష్ (గుడికల్) కిరణ్, మహేష్ (లక్ష్మీపురం), మస్తాన్ వలీ, జశ్వంత్, నాగేంద్ర, హర్షిత్‌గౌడ్, ఉదయ్, చిరుకుమార్, క్రాంతి అభినయ్, రఫీక్, వెంకటేశ్ (కర్నూలు), పాల్ (ఆదోని), కోచ్‌గా నారాయణ, మేనేజర్‌గా మహబూబ్ బాషా వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సీ సుధాకర్, ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలి'

కర్నూలు(రాజ్‌విహార్): దళితులను కించపరుస్తూ మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు ఎం.శివకుమార్, పెద్దయ్య డిమాండ్ చేశారు. బుధవారం ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలో ఉంటూ దళితులను కించపరుస్తూ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. దళితులు చదువుకోరు, శుభ్రంగా ఉండరంటూ, రిజర్వేషన్లపై అనుచిత వాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. కష్టపడి నిజాయితీగా పనిచేసే దళితులపై బహిరంగ విమర్శలు చేసి మంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని వారు హెచ్చరించారు.

ఈ సమావేశంలో భాస్కర్‌రావు, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయంలో
ధ్వజ శిఖర ప్రతిష్ఠ

కర్నూలు(న్యూసిటీ): జిల్లా పరిసత్ ఆవరణలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం శిఖర ప్రతిష్ఠ పురస్కరించుకుని చతుర్ధకాల పూజ, హోమాలు, యంత్రస్థాపన, ధ్వజ శిఖర ప్రతిష్ఠ నిర్వహించారు. వేద పండితులు, ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బీ.ఈశ్వర్, డిప్యూటీ సీఈవో ప్రతాప్‌రెడ్డి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

'100 శాతం సబ్సిడీపై విత్తనాలు'

కర్నూలు(అగ్రికల్చర్): కంది, మినుము, పెసర, సద్ద, పొద్దుతిరుగుడు, జొన్న, దనియాలు, కొర్ర, మొక్కజొన్న, ఉలువలు, ఆముదం పంటలకు సంభందించి విత్తనాలను 100 శాతం సబ్సిడీపై అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఇప్పటికీ 6.36 లక్షల హెక్టార్ల సాధారణ సాగుకు గానూ 4.25 లక్షల హెక్టార్లలోనే పంటలు సాగయ్యాయి. ప్రధాన పంటల సాగుకు గడువు ముగియడం వల్ల ప్రత్యామ్నాయంగా స్వల్ప కాలిక పంటల సాగుకోసం వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో ఈ భూములు 30వేల హెక్టార్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ భూముల్లో పంటల సాగుకు 8,300 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని ప్రభుత్వానికి పంపిన నివేదికలో పేర్కొన్నారు.

'రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటాలి'


క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న భీమేశ్వరరెడ్డి

కర్నూలు(స్పోర్ట్స్): అనంతపురంలోని కదిరిలో జరిగే రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో ప్రతిభ కనబరచి విజయం సాధించి పతకాలతో తిరిగి రావాలని యునైటెడ్ క్లబ్ అధ్యక్షుడు కే.భీమేశ్వరరెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం కర్నూలు యునైటెడ్ క్లబ్ ఆవరణలో క్రీడాదుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా టెన్నికాయిట్ సంఘం కార్యదర్శి ఎంఏ రవూఫ్, కోచ్ రవితేజ, మేనేజర్ శిరీష పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు

కర్నూలు(కలెక్టరేట్): జిల్లా జాయింట్ కలెక్టర్ సీసీ కార్యాలయం, పౌరసరఫరాల శాఖలో అధునాతన బల్లలను ఏర్పాటు చేశారు. ఈఆఫీసు పాలన అమలు సందర్భంగా కలెక్టరేట్ లోని కార్యాలయాలు నూతనంగా రూపాంతరం చెందుతున్నా యి. జేసీ సీసీ ఛాంబర్‌లో కంప్యూటర్లతో విధులు నిర్వహించేందుకు కార్పొరేట్ స్థాయిలో బల్లలను సిద్ధం చేశారు. అలాగే జిల్లా పౌరసరఫరాలశాఖ కార్యాలయంలో కూడా ఇదే తరహాలో బల్లలను ఏర్పాటు చేస్తున్నారు.


జేసీ సీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధునాతన బల్లలు

రేపు ఎన్ఐవోఎస్ పరీక్ష

కోడుమూరు(రూరల్): నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్ష ఆదివారం రోజున జరుగనున్నట్లు సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ జయరాముడు తెలిపారు. అందుకు సంబంధించిన సామగ్రిని గ్రామ కో-ఆర్డినేటర్లకు ఆయన అందజేశారు. గతంలో సి.గ్రేడ్ వచ్చిన వారికి పరీక్ష నిర్వహించాల్సి ఉందన్నారు. మండలంలో దాదాపు 260 మందిని గుర్తించినట్లు తెలిపారు. ఉత్తీర్ణులైన వారికి 3వ తరగతి సమాన సర్టిఫికెట్ అందిస్తారని చెప్పారు.

'గోమాత పూజతో సకల శుభాలు'

కోడుమూరు(రూరల్): గోవు సర్వోన్నతమైనదని, గోపూజతో సకల శుభాలు కలుగుతాయని వక్తలు పేర్కొన్నారు. టీటీడీ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని బీసీ కాలనీలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయం నుంచి మేళతాళాలతో, భక్తి శ్రద్ధలతో గోవులను అందంగా ముస్తాబు చేసి లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయం వరకు తోలుకొని వచ్చారు. అక్కడ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారికి పల్లకి ఉత్సవం నిర్వహించిన తర్వాత గోమాత పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఏటా మాదిరిగా శ్రావణమాసంలో చివరి శుక్రవారం గోపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోపూజతో సకల దేవతలకు పూజచేసినంత ఫలం దక్కుతుందని పేర్కొన్నారు. హైందవ ధర్మం గురించి ముఖ్యఅతిథి ఈశ్వర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై మహేష్‌కుమార్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ధర్మప్రచార నటరాజ్, పెద్దఎత్తున మహిళలు, భక్తులు పాల్గొని గోదర్శనం చేసుకున్నారు.



గోపూజ నిర్వహిస్తున్న దృశ్యం

చుక్కల భూములను రెగ్యులరైజ్ చేయించుకోండి

తహసీల్దార్ శివశంకర్‌నాయక్

గూడూరు: గూడూరు మండల పరిధిలో ఉన్న చుక్కల భూములను రెగ్యులరైజ్ చేయించుకోవాలని తహసీల్దార్ శివశంకర్‌నాయక్ కోరారు. శుక్రవారం గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో చుక్కల భూముల అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 12 సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న చుక్కల భూములకు రెగ్యులరైజ్ చేయించుకునేందుకు ప్రభుత్వం జీవోను విడుదల చేసిందన్నారు. ఆ మేరకు రైతులు ఆ భూములను రెగ్యులరైజ్ చేసుకునేందుకు చక్కటి అవకాశం లభించిందన్నారు. వాటికి సంబంధించిన నకలు కాపీలను వీఆర్వోలకు సమర్పించి రెగ్యులరైజ్ చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ శివశంకర్‌నాయక్

వనిత కార్డులను సద్వినియోగం చేసుకోవాలి: డీఎం

సి.బెళగల్: వనిత కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు -2 డిపో మేనేజర్ జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం సి.బెళగల్ మండల పరిధిలోని కర్నూలు -2 డిపో మేనేజర్ జగన్‌మోహన్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ నాగభూపాల్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ కాంచనలత, వనిత పక్షోత్సవాల్లో పోలకల్, గూడూరు, సి.బెళగల్ మండలాల్లో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్లరేషన్ కార్డు కలిగిన వారందరూ వనిత కార్డుకు అర్హులన్నారు. వనిత కార్డు మొదటి సంవత్సరం రూ. 100, కుటుంబ సభ్యులకు రూ. 20 చొప్పున కుటుంబ సభ్యులకు 10 శాతం తగ్గింపు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు పక్షోత్సవాల్లో భాగంగా పల్లెపల్లెన ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వనిత కార్డులను అందజేస్తున్న డీఎం

పత్తిపంట సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

ఏడీఏ వీరారెడ్డి

ఓర్వకల్లు: రైతులు పత్తి పంట సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టి పురుగును నివారించాలని నందికొట్కూరు ఏడీఏ వీరారెడ్డి, రైతులను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని పూడిచర్ల గ్రామంలో రైతులు సాగుచేసిన పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2,500 హెక్టార్లలో పత్తి పంట సాగవుతుందని తెలిపారు. పత్తిపంటపై రసం పీల్చే పురుగు తెల్లదోమ, పచ్చదోమ పంటపై సోకిందని, తక్షణమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులను కోరారు. పత్తిపంటలో గులాబిరంగు పురుగు నివారణకు గులాబిరంగు పురుగు ఉనికిని గుర్తించడానికి రైతులు పంటపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పంటలో 4 నుంచి 8 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. గులాబిరంగు పురుగు నివారణకు క్వినాల్‌ఫాస్ 2.0 మిల్లీ లీటర్లు, లేదా క్లోరోఫైరిఫాస్ 2.5 మిల్లీ లీటర్లు, లేదా, ప్రొఫినోఫాస్ 2 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటితో కలిపి పంటపై పిచికారీ చేయాలన్నారు. రైతులు పై సూచనలు పాటిస్తే పురుగును నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



పూడిచర్లలో పత్తిపంటను పరిశీలిస్తున్న ఏడీఏ వీరారెడ్డి

ఇండికా కారు ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు



క్షతగాత్రుడ్ని 108 వాహనంలో తరలిస్తున్న సిబ్బంది

ఓర్వకల్లు: మండల కేంద్రమైన ఓర్వకల్లులోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా హైవేపై ఇండికా కారు ఓ వ్యక్తిని ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో కర్నూలు మండలం ఈ.తాండ్రపాడు గ్రామానికి చెందిన రంగస్వామి రోడ్డు దాటుతుండగా నంద్యాల నుంచి కర్నూలు వైపు వెళ్తున్న ఇండికా కారు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీ కొనడంతో రంగస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రబాబు నాయుడు తెలిపారు.

'ఎంఆర్ వ్యాక్సిన్ అర్హులకు వేయాలి'

కోడుమూరు(రూరల్): తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకు 9 నెలల నుంచి 15 ఏళ్ల వరకు గల బాలబాలికలందరికీ వేయించాలని ఎంఈవో అనంతయ్య తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సూచించారు. వ్యాక్సిన్ షెడ్యూల్‌లో భాగంగా నాగార్జున ప్రైవేటు పాఠశాలలో సుమారు 650 మంది విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది వ్యాక్సిన్ వేసే కార్యక్రమం చేపట్టారు.

'మా మనోభావాలు దెబ్బతింటే ఊరుకోం'

కోడుమూరు(రూరల్): ఈ నెల 12వ తేదీ ఓ తెలుగు చానల్ (ఏబీఎన్)లో కాదు. వెళ్లిప్రేమ అనే ఎపిసోడ్‌లో విశ్వబ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతినేలా చూపించారని ఆ సంఘం నేతలు ఎస్సై మహేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 450 సంవత్సరాల పూర్వం కాలజ్ఞానం రచించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని ఏకవచనంతో సంబోధిస్తూ ఆయన కూతురు ఈశ్వరమ్మ తక్కువ కులం వాడిని ప్రేమ వివాహం చేసుకున్నట్లు చూపారని, దీంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చానల్ తప్పుని ఒప్పుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల సంఘం సభ్యులు వెంకటస్వామి ఆచారి, వీరశేఖర్ ఆచారి, తిమ్మయ్య, శ్రీనివాసులు, వెంకట్రామయ్య, తిప్పనూరు శేఖర్, చంద్రశేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన పరిశీలకులు

ఓర్వకల్లు: ఓర్వకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర బృందం సభ్యులు కళ్యాణ్‌రావుతో పాటు మరో ఇద్దరు శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లు, ల్యాబ్, లైబ్రరీ విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానంతో పాటు శుభ్రత, గ్రౌండ్, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఎం విజయలక్ష్మి పాఠశాలకు ప్రహరీ గోడ, ఫర్నిచర్ తాగునీటి వసతి కల్పించాలని కోరారు. అనంతరం రికార్డులను పరిశీలించి రాష్ట్ర బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట ఆర్ఎంఎస్ఏ డిప్యూటీ డీఈవో రాజకుమారి, కల్లూరు ఎంఈవో శ్రీరాములు, మధుసూదన్‌శర్మ, పీఈటీ విజయకుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



కోడుమూరు మోడల్ స్కూల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

కోడుమూరులో..

కోడుమూరు(రూరల్): పట్టణంలోని ఆదర్శ పాఠశాలను శుక్రవారం రాష్ట్ర పరిశీలకులు కళ్యాణిరావు, ఆనందరావు పరిశీలన నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులపై ప్రిన్సిపాల్ జోసిలావాట్సన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆటస్థలం అభివృద్ధి గురించి కోరగా ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లాలని వారు సూచించారు. ఇంకా లైబ్రరీ, తాగునీరు, హాస్టల్ సముదాయాన్ని వారు పరిశీలించారు. ఒకేషనల్ ట్రైనింగ్ తరగతిని కూడా పరిశీలించి అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట ఆర్ఎంఎస్ఏ డిప్యూటీ డీఈవో రాజకుమారి, ఎంఈవో అనంతయ్య ఉన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి: ఎంపీడీవో

సి.బెళగల్: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఎంపీడీవో సిద్దలింగమూర్తి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పలుకుదొడ్డి, సంగాల, తిమ్మనదొడ్డి, కంబందహాల్ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లబ్దిదారులు తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ తప్పనిసరి చేసుకోవాలన్నారు. ఆధార్ లింక్ లేక పోవడంతో బిల్లులు జమ కావని అన్నారు.

ట్రైసైకిళ్లు రిపేరి చేయిస్తాం: ఎంపీడీవో

కోడుమూరు(రూరల్): ఈ నెల 20న ట్రైసైకిళ్ల రిపేరి చేయిస్తామని ఎంపీడీవో ఆదయ్య తెలిపారు. గతంలో వికలాంగులకు ఇచ్చిన ట్రైసైకిళ్లు ఏదైనా మరమ్మతుకు గురైతే అలాంటి వారు మండల పరిషత్ కార్యాలయానికి ఆదివారం ఉదయం తెచ్చుకోవాలని సూచించారు. సంస్థ ప్రతినిధులు వచ్చి ఉచితంగానే రిపేరి చేయిస్తారని, వికలాంగులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

బోరుబావుల పూడ్చివేతకు చర్యలు: కమిషనర్

గూడూరు: నీరు లేక వృథాగా ఉంచిన బోరుబావులను మూసివేసేందుకు చర్యలు చేపట్టినట్టు నగర కమిషనర్ నయూమ్ అహమ్మద్ చెప్పారు. శుక్రవారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో ఉన్న నీరు లేక వృథాగా ఉన్న బోరుబావుల న్నింటినీ తమ సిబ్బందిచేత మూసివేయించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ నయూమ్ అహమ్మద్ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో ఎక్కడైనా వృథాగా ఉన్న బోరుబావులను మూసివేయాలని సూచించారు. అలాగే తమ దృష్టికి తెచ్చినా వాటిని మూసివేయిస్తామని తెలిపారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌పీరా, నగర పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



బోరు బావులను మూయించివేస్తున్న కమిషనర్ నయూమ్ అహమ్మద్

దివ్యాంగుల వాహనాలకు మరమ్మతులు

మంత్రాలయం: మంత్రాలయం, కోడుమూరు నియోజకర్గాల్లోని దివ్యాంగులకు ఇటీవల అందజేసిన బ్యాటరీ వాహనాలకు మరమ్మతులు చేసేందుకు కాన్పూర్ నుంచి మెకానిక్‌లు వచ్చారు. శుక్రవారం కౌతాళం, కోసిగి, పెద్దకడుబూరు, మంత్రాలయంలోని 35 బ్యాటరీ వాహానాలు మరమ్మతులు చేసి వాటిలో పది వాహానాలకు కొత్త బ్యాటరీలను అమర్చారు. ప్రతి నెలా బ్యాటరీల మరమ్మతుల కోసం మెకానిక్‌లు వస్తుంటారని, కావున లబ్ధిదారులైన దివ్యాంగులు తమ వాహనాలు పనిచేయకపోతే ఎంపీడీవో కార్యాలయంలో సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూధన్‌రెడ్డి, సూపరిండెంట్ రాధ, లక్ష్మీనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

గుక్కెడు నీటి కోసం..

- తాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు..
- భోజన సమయంలో వీధుల వెంట పరుగులు
- సమస్య పరిష్కరించలేని అధికారులు

ప్రభుత్వ పాఠశాలలో చేరండి.. ఇక్కడ అన్నీ ఉచితం.. అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ అధికారులు పిల్లలకు కనీసం గుక్కెడు నీరు అందించలేకున్నారు. దీంతో భోజన సమయంలో విద్యార్థులు వీధుల వెంట పరుగెత్తాల్సి వస్తోంది. ఆర్థిక సంఘం నిధులున్నా ఖర్చు చేయలేదని విద్యార్థులు, వారి తల్లిద్రండులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.


తాగునీటి కోసం విద్యార్థులు ఇక్కట్లు

మంత్రాలయం రూరల్: మండల పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాల్సిన అధికారులు సగం విద్యాసంవత్సరం పూర్తవుతున్నా వారికి చీమ కుట్టినట్లు కూడా లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేనద వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు భోజన సమయంలో గుక్కెడు నీటికోసం సమీప చేతిపంపులు, కొళాయిలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం రూ.కోట్ల నిధులు కేటాయిస్తున్నా అవి ఎక్కడికి పోతున్నాయో తెలియడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. తాగునీటి సమస్య పరిష్కరించకుండా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

ఆర్థిక సంఘం నిధులు ఎక్కడ..?

మండలంలోని పాఠశాలల్లో 14వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి తాగునీటి సమస్యను పరిష్కరించాలనే ఆదేశాలు ఉన్నాయి. అయితే ఆ నిధులు ఖర్చు చేసేవారే లేరని ఆరోపణలు ఉన్నాయి. భోజనం చేసే సమయంలో కొందరు తమ ఇళ్ల నుంచే బాటిళ్లను తెచ్చుకోని, మరి కొందరు కొళాయిలను, మినరల్ వాటర్ ప్లాంట్లను ఆశ్రయించాల్సిన వస్తోంది. పాఠశాలలో నీటి సరఫరా లేకపోవటంతో కనీసం కాలకృత్యాలు తీర్చుకునే వీలు కూడా లేకుండా పోయింది. దీంతో అత్యవసరమైనపుడు విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుని పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

మినరల్ వాటర్ ప్లాంటులో నీరు తాగుతున్నా..



నేను మంత్రాలయం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నా. పాఠశాలలో తాగు నీరు లేకపోవటంతో భోజన సమయంలో సమీపంలోని ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ దగ్గరకు వెళ్లి దాహార్తి తీర్చుకుంటున్నాను.

- యల్లప్ప, 8వ తరగతి

గుక్కెడు నీటి కోసం ఇబ్బందులు..



తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. మధ్యాహ్నం భోజన సమయంలో మధ్యలో నీరు లేక ఇబ్బందులు పడుతున్నాం. అలాగే భోజనం అనంతరం చేతులు కడుక్కోవడానికి కూడా ఇబ్బందిగా ఉంది.

- మహా లింగమ్మ, 9వ తరగతి , మాధవరం

'వందశాతం అక్షరాస్యతే ఆర్డీటీ లక్ష్యం'


ఎరిగేరిలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కౌతాళం: ఆర్డీటీ సంస్థ దత్తత తీసుకున్న గ్రామాల్లో వంద శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని సంస్థ కోసిగి ఏరియా నిర్వాహకుడు బాషా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎరిగేరి గ్రామంలో 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ట్యూషన్‌ను ప్రారంభించారు. బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. సంపూర్ణ అక్షరాస్యతను సాధించడానికి అందనై కృషి చేయాలన్నారు. దత్తత గ్రామాభివృద్ధికి ఆర్‌డీటీ సంస్థ కృషి చేస్తుందన్నారు. డీపీఈపీ పాఠశాల హెచ్‌ఎం వీరేష్, కో ఆర్డినేటర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

'ఉపాధి కల్పించి వలసలు నివారించాలి'

కోసిగి: మండలంలో ఉపాధి పనులు కల్పించి ప్రజలు వలస వెళ్లకుండా చూడాలని ఎంపీడీవో వరలక్ష్మీ ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. సెప్టెంబర్‌లోగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, సంపద సృష్టి కేంద్రాలను నిర్మాణాలను కూడా పూర్తి చేయాలన్నారు. జాబ్‌కార్డు వారందరికీ పని కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను మంజూరు చేయాలన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ. 50వేల విరాళం

కౌతాళం: ఉరుకుంద ఈరన్న ఆలయ అభివృద్ధికి కర్ణాటకలోని హుబ్లీకి చెందిన దత్తాత్రేయ కుటుంబ సభ్యులు రూ. 50వేలు, అలాగే తుమకూరుకు చెందిన శ్రీరామశెట్టి కుటుంబ సభ్యులు రూ. 24,500 విరాళం అందించారు.

'హాస్టల్ సమస్యలు పరిష్కరించకుంటే దీక్షలు'

కోసిగి: స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుంటే సీపీఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తామని ఆ పార్టీ నాయకులు మల్లికార్జున, రాముడు, లింగన్న హెచ్చరించారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ గతేడాది నుంచి విద్యార్థులు తాగునీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరించకుంటే హాస్టల్ వద్దే దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

మంత్రాలయం రూరల్: నంద్యాల ఉప ఎన్నికల దృష్ట్యా మండలంలోని మాధవరం సమీపంలో ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఎంఈవో ఈరన్న వాహనాలను తనిఖీ చేశారు.

'మొండి బకాయిలు చెల్లించాలి'


మాట్లాడుతున్న విద్యుత్ డీఈ చెంచన్న

పెద్దకడుబూరు: విద్యుత్ వినియోగదారులు మొండి బకాయిలు చెల్లించాలని డీఈ చెంచన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల ఇళ్ల వద్దకు వెళ్లి మొండి బకాయిలను వసూలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఆదోని డివిజన్‌లో మొత్తం రూ.63.5కోట్ల మొండి బకాయిలు ఉన్నాయన్నారు. క్యాటగిరీ -1 రూ. 6.56 కోట్లు, క్యాటగిరీ -2 రూ. 1.7 కోట్లు, క్యాటగిరీ -3 రూ. 0.31 కోట్లు, ఆగ్రికల్చర్ రూ. 2.31 కోట్లు, వాటర్ వర్క్స్, వీధిలైట్లు రూ. 52.29 కోట్లు, క్యాటగిరీ -7 రూ. 0.3 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మొండి బకాయిలు చెల్లించని 30 విద్యుత్ కనెక్షన్లు తొలగించాని, రూ. 1.10లక్ష వసూలు చేశామని తెలిపారు. ఏఈ గోవిందు పాల్గొన్నారు.

'రికార్డులను తప్పక నిర్వహించాలి'


మాట్లాడుతున్న ఎపీడీ మల్లేశ్వరి

మంత్రాలయం: ఉపాధి పనుల్లో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా రికార్డులను నిర్వహించాలని ఎపీడీ మల్లేశ్వరి అన్నారు. శుక్రవారం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం లోపు గ్రామాల వారీగా రికార్డులపై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. సంపద సృష్టి కేంద్రాల నిర్మాణం పూర్తిచేయాలన్నారు. ఉపాధి కూలీల హాజరు పట్టికను ఎప్పటికప్పుడు సరిచేసి దినసరి కూలీలను నమోదు చేసి నివేదిక అందించాలన్నారు. కూలీలకు వేతనాలు సక్రమంగా ఇవ్వాలన్నారు. ఎంపీడీవో మధుసూధన్‌రెడ్డి, ఎపీవో తిమ్మారెడ్డి, ఈసీ సూర్య ప్రకాష్, క్లస్టర్ టీపే గిడ్డయ్యలతో టీఏలు, ఎఫ్‌ఏ పాల్గొన్నారు.

ఉరుకుంద ఈరన్న హుండీ ఆదాయం రూ. 31.40లక్షలు


హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

కౌతాళం: ఉరుకుంద ఈరన్న ఆలయ హుండీ శుక్రవారం బందోబస్తు మధ్య స్థానిక కాలక్షేప మండపంలో లెక్కించారు. స్వామికి భక్తులు నగదు రూపంలో రూ. 31,40,030 వెండి 8.2కిలోలు కానుకలుగా సమర్పిం చారు. ఈవో మల్లికార్జున ప్రసాద్, దేవాదాయ ఇన్‌స్పెక్టర్ రంగనా థం పాల్గొన్నారు.

గులాబీ పురుగు నివారణపై అవగాహన


కోసిగి : రైతులతో సమావేశమైన వ్యవసాయ సిబ్బంది

మంత్రాలయం రూరల్: పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణపై రైతులకు మండల వ్యవసాయాధికారి శివశంకర్ అవహన సదస్సు నిర్వహించారు. శుక్రవారంమాధవరం, చెట్నపల్లి గ్రామాల్లో మాట్లాడుతూ రైతులు లింగాకర్షణ బుట్టలను వాడి వీటి సంతాన వృద్ధి తగ్గించవచ్చునన్నారు. దీంతో పంట దిగుబడి పెరుగుతుందని సూచించారు. ఏఈవోలు నరసింహులు, శివశంకర్ పాల్గొన్నారు.

కోసిగి రూరల్...

మండలంలోని మూగలదొడ్డి, చిర్తనకల్లు గ్రామాల్లో గులాబీ రంగు పురుగు నివారణకుసూచనలు పాటించాలని ఎంపీఈవో రఫి రైతులకు సూచించారు. శుక్రవారం మాట్లాడుతూ లింగాకర్షణ బుట్టలు పొలంలో ఉంటే గులాబీ రంగు పురుగుల నుంచి నివారించుకోవచ్చునని, వేపనూనె పిచికారి చేయడం వల్ల పురుగు నివారించవచ్చున్నారు.

రోడ్లపై పశువుల తిష్ట..

- ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు, పాదచారులు


రాఘవేంద్ర సర్కిల్‌లో అడ్డంగా పడుకున్న పశువులు

మంత్రాలయం: పట్టణంలో పశువులు రోడ్లపైనే తిష్టవేస్తున్నాయి. రోడ్డుకు అడ్డదిడ్డంగా పడుకొని రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. మంత్రాలయంలో దాదాపు వంద వరకు వీధి పశువులు విచ్చలవిడిగా రోడ్డుపైనే తిరుగుతున్నాయని సమాచారం. ఒక్కోసారి ఇవి ఘర్షణలకు దిగి ఆ ప్రాంతమంతా అలజడి సృష్టిస్తున్నాయి. రోడ్లపైనే ప్రజలు తిను బండారలను కవర్లలో తీసుకెళ్తుంటే వారిపై కూడా దాడులు చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాఘవేంద్ర సర్కిల్‌లో పదుల సంఖ్యలో రోడ్డుకు అడ్డంగా పడుకోవడంతో వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువుల యజమానులు కూడా వీటిని పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తప్పటం లేదు. పోలీసులు, అధికారులు చర్యలు తీసుకొని వీధి పశువులను తరలించాల్సిన అవసరముంది.

‘21న కరువు, వలసల నివారణపై నిరాహారదీక్ష’

జూపాడుబంగ్లా: కరువు, వలసల నివారణపై 21వ తేదీ కర్నూలులోని శ్రీకృష్ణదేవరాయల సర్కిల్‌లో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌బాబు తెలిపారు. సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వర్షాభావంతో పంటలు ఎండిపోయాయని అన్నారు. రైతులు ఎకరాకు రూ.30వేలు ఖర్చు చేశారని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాషా, పుల్లయ్య, నాగేశ్వరరావు, ఇక్బాల్ పాల్గొన్నారు.

దుకాణాల్లో బయోమెట్రిక్ అమలు

రైతుల వేలిముద్రతో ఎరువుల విక్రయాలు



బయోమెట్రిక్ ద్వారా ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నందికొట్కూరురూరల్: వ్యవసాయరంగంలో పారదర్శకతను పెంపొందిస్తూ రైతులకే నేరుగా రాయితీ అందించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తెచ్చింది. వేలిముద్రలతో ఎరువులు విక్రయించేందుకు దుకాణాలలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అధికంగా ఎరువులు విక్రయించినట్లు చూపుతూ రాయితీలు పొందుతున్న కంపెనీల అక్రమాలను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టింది. జిల్లాలోని ఎరువుల దుకాణాల్లో ఈనెల 1వ తేదీ నుంచి బయోమెట్రిక్ విధానం అమలు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 70శాతం అమలు చేస్తున్నారు. జిల్లాలో ప్రతిఏటా 6.50లక్షల హెక్టార్లలో పంటలు సాగుచేస్తున్నారు. ఖరీఫ్‌లో 1.20లక్షల టన్నులు, రబీలో 80వేల మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగిస్తున్నారు. రైతులకు విక్రయించే ఎరువులకు 40 శాతం రాయితీ ప్రభుత్వం భరిస్తుండగా మిగిలిన సొమ్మును రైతులు భరిస్తున్నారు.

రాయితీ పక్కదారి పట్టకుండా..

ప్రభుత్వం రైతులకు సూక్ష్మపోషకాలు జింకు, జిప్సం, బోరాన్, మెగ్నీషియం, మెగ్నీషియం సల్ఫేట్, టెర్రస్ సల్ఫేట్ వంద శాతం రాయితీతో అందిస్తున్నారు. స్థూల పోషకాలు నత్రజని, బాస్వరం, పొటాష్ ఎరువులను గత కొన్ని సంవత్సరాలుగా రైతులకు అందిస్తున్నారు. ఎరువుల దుకాణాల డీలర్లకు ఎంత వరకు సరుకు అవసరమవుతుందో ఆ మొత్తంను కంపెనీకి యాజమాన్యం నేరుగా చెల్లించేది. ఆయా కంపెనీలు తయారు చేసిన ఉత్పత్తుల పంపిణీ ఆధారంగా రాయితీ సొమ్మును ప్రభుత్వం నుంచి పొందేవారు. దీంతో వందల కోట్ల రూపాయలు పక్కదారి పట్టినట్లు వెలుగు చూశాయి. దీంతో రైతులకే రాయితీ సొమ్మును నేరుగా అందించేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా బయోమెట్రిక్ మిషన్లను ఎరువుల దుకాణాలలో ఏర్పాటు చేసి ఆధార్‌కార్డు ద్వారా రైతు వేలిముద్రలు తీసుకొని ఎరువులను విక్రయిస్తున్నారు. నందికొట్కూరు డివిజన్‌లో 52 ఎరువుల దుకాణాలకు గాను 42 దుకాణాల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేస్తూ ఎరువుల అమ్మకాలు కొనసాగిస్తున్నారు.

‘ఉపయోగంలో లేని బోర్లు తెరచి ఉంచితే క్రిమినల్ కేసులు’

జూపాడుబంగ్లా: పొలాలు, గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఉపయోగంలో లేని బోర్లు తెరచి ఉంటే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ జాకీర్‌హుసేన్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. బోరు బావుల్లో నీరు లేకపోతే తెరచి ఉంచకుండా మూసివేయాలని గ్రామాల్లో దండోరాలు వేయించాలని ఆదేశించారు. ఉపయోగంలో లేని బోరు బావులను మూసివేయని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



పగిడ్యాలలో మాట్లాడుతున్న తహసీల్దార్ కుమారస్వామి

పగిడ్యాలలో..

మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న బోరుబావులను పూడ్చి వేసేందుకు వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కుమారస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతుల పొలాల్లో బోర్లు వేసి నీరుపడకపోతే అలాగే వదిలివేసిన రైతుల వివరాలను సేకరించాలన్నారు. రెండు రోజుల్లోపు సిబ్బంది పొలాల వద్దకు వెళ్లి బోరు గుంతలను పూడ్చివేస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండా బోరుబావులను తవ్వుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వర్షం కోసం పూజలు

జూపాడుబంగ్లా: మండల పరిధిలోని భాస్కరాపురం గ్రామంలో ప్రజలు శుక్రవారం వర్షంకోసం పూజలు నిర్వహించారు. కట్టెకు వేపాకు, కప్పను కట్టి నీళ్ల పోస్తూ వర్షం కురవాలని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. వర్షం కురువక సాగుచేసిన పంటలు ఎండిపోతుండడంతో భాస్కరాపురం గ్రామస్థులు రెండు రోజులకోసారి వర్షం కోసం వివిధ రకాలు పూజలు నిర్వహిస్తున్నారు. వర్షం కురిసి పంటలు పండాలని దేవుళ్లను వేడుకుంటున్నారు.



కప్పతో గ్రామంలో ఊరేగిస్తున్న దృశ్యం

అంధులకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

నందికొట్కూరురూరల్: నెల్లూరుకు చెందిన జ్ఞాననేత్ర అంధుల స్వచ్ఛంద సేవా సంస్థకు నవనంది పాఠశాల యాజమాన్యం ఆర్థి క సహాయాన్ని అందజేశారు. ఈనెల 4వ తేదీన నవనంది పాఠశాలలో అంధుల సాంఘిక విభావరి నిర్వహించారు.

అంధులు తమ ప్రతిభతో అందరిని ఆకట్టుకున్నారు. వారి ప్రతిభ చూసి సంస్థకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందజేసిన రూ.20వేల ఆర్థిక సహాయాన్ని పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ సంస్థ ప్రతినిధులకు శుక్రవారం అందజేశారు.

ఉపఎన్నికల ప్రచారంలో నందికొట్కూరు నాయకులు

నందికొట్కూరు రూరల్: నంద్యాల ఉపఎన్నికల్లో నందికొట్కూరు తెలుగుదేశం, వైసీపీ, ఆర్పీఎస్ నాయకులు అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు. నందికొట్కూరు నియోజకవర్గం నుంచి ప్రధాన నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు నంద్యాలకు తరలివెళ్లి ఇంటింటి ప్రచారాలు కొనసాగిస్తున్నారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలో నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం ఉండడం, ఇక్కడి నాయకులకు నంద్యాల ప్రజలతో సంబంధాలు ఉండడంతో పార్టీ అధిష్ఠాన వర్గం ఎన్నికల బాధ్యతలను అప్పగించింది. నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం నియోజకవర్గ నాయకుడు మాండ్ర శివానందరెడ్డికి రెండు వార్డులను అప్పగించారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలుపుకు ఎమ్మెల్యే ఐజయ్యకు ఒక వార్డును అప్పగించారు. రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నంద్యాల ఎన్నికల్లో ఓట్లు సంపాధించి రాయలసీమ వాదం, ఉనికిని చాటేందుకు బవనాశి పుల్లయ్యను ఎన్నికల బరిలో నిలిపి నెలరోజులుగా ప్రచారం చేస్తున్నారు. ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థిగా నందికొట్కూరుకు చెందిన గాజుల సత్తార్ పోటీలో నిలిచి ప్రచారం సాగిస్తున్నారు. ఇరువురు నాయకులు తమకు అప్పగించిన వార్డుల్లో ఇంటింటికీ తిరిగి తమ తమ పార్టీ అభ్యర్థులకు మెజార్టీని తెప్పించేందుకు ప్రయత్నిస్తూ తమ సత్తాను చాటుకునేందుకు పాటుపడుతున్నారు. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సీమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ తమ అభ్యర్థి విజయం కోసం అక్కడే తిష్ఠవేసి ప్రచారం సాగిస్తున్నారు.



టీడీపీ తరపున ప్రచారం చేస్తున్న మాండ్ర



వైసీపీ తరపున ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఐజయ్య

ఘనజీవామృతం పంపిణీ



రైతులకు ఘనజీవామృతం పంపిణీ చేస్తున్న ఏడీఏ

నందికొట్కూరు రూరల్: మిడుతూరు మండలం జలకనూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఘనజీవామృతాన్ని ఏడీఏ వీరారెడ్డి పంపిణీ చేశారు. స్థానిక మార్కెట్‌యార్డులో శుక్రవారం ఆవు పేడ, గోమూత్రంతో తయారు చేసిన ఘనజీవామృతాన్ని రైతు గదుండం రమణారెడ్డితో పాటు, మరో ఇద్దరు రైతులకు పంపిణీ చేశారు. గ్రామంలో 200 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయిస్తున్నట్లు ఏడీఏ తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొ న్నారు. ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం కోసం ఘనజీవామృతాలను తయారు చేసి రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులందరికీ తక్కువ ధరకే ఘన జీవామృతం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో క్రిష్ణారెడ్డి, ఆర్ట్ ఆఫ్‌లివింగ్ సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

‘కమిషన్ పేరుతో కాలయాపన తగదు’

నందికొట్కూరు రూరల్: బేడబుడగ జంగాలను ఎస్సీలుగా గుర్తించేందుకు ప్రభుత్వం కమిషన్ పేరుతో కాలయాపన చేయడం తగదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతయ్య ఆరోపిచారు. జీవో 144ను రద్దు చేసి బుడగజంగం విద్యార్థులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 64ను విడుదల చేసి మోతిలాల్ నాయక్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, నివేదిక ఇవ్వకుండా కాలయాపన చేసిందని తెలిపారు. ప్రస్తుతం రెడ్డి కాంతరావు అధ్యక్షతన టీడీపీ ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. కమిషన్ వెంటనే నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వాని అందజేయాలని కోరారు.

సినిమా గైడ్

నందికొట్కూరు

శాంతి	: ఆనందో బ్రహ్మ
శివశంకర్	: నేనే రాజు.. నేనే మంత్రి
అప్సర	: ఫిదా
శ్రీరామ	: జయ జానకి నాయకా
శ్రీకృష్ణ	: నక్షత్రం

టీడీపీకి పట్టం కట్టండి: చమన్

నంద్యాల (ఎడ్యుకేషన్): ఉప ఎన్నికలో ప్రజు టీడీపీకి పట్టం కట్టాలని అనంతపురం జడ్పీ చైర్మన్ చమన్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల మీరా కోరారు. శుక్రవారం దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్ ఆధ్వర్యంలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా గోస్పాడులో ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కదిరి టీడీపీ మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, భూమా హుసేన్, ఎంపీటీసీ హుసేన్, నంద్యాల నూర్‌బాషా సంఘం నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

మంత్రి శిద్ధా రాఘవరావు ● 13వ వార్డులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఇంటింటి ప్రచారం

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఇంటింటి ప్రచారంలో మంత్రి సిద్దా రాఘవులు, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. 13వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి కలలను నెరవేర్చేందుకు, నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.14,00 కోట్లు విడుదల చేశారన్నారు. సీఎం చంద్రబాబు నంద్యాల స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాడన్నారు. ఆ దిశగా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి, ఆయన సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డిలను టీడీపీ ఆదరించి పదవులు ఇస్తే, ఏడాదిన్నర ఎమ్మెల్యే పదవి కోసం వైసీపీ పంచన చేరారని అన్నారు. శిల్పా మోహన్ రెడ్డి పదవుల కోసమే పార్టీలు మారుతున్నాడని, అలాంటి వారికి నంద్యాల ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపై నడిచి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషి చేయాలని సూచించారు. వైసీపీ అధినేత జగన్‌కు సీఎం పదవి పిచ్చి ముదిరి ఏం మాట్లాడుతున్నాడో తెలియడం లేదన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని కాల్చండి, ఉరి వేయండి, చొక్కా విప్పుతా.. లాంటి మాటలు మాట్లాడటం చూస్తే జగన్ మానసిక స్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు.


ప్రచారంలో భూమా బ్రహ్మానందరెడ్డితో మంత్రి సిద్ధా రాఘవరావు, ఎంపీ టీజీ

'ప్రజాభిమానమే కొండంత అండ'

భూమా కుటుంబానికి ప్రజల అభిమానమే కొండంత అండని, వారిని ఎప్పటికీ మరిచిపోలేమని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. తనకు అవకాశం ఇస్తే ప్రజా సేవకే జీవితం అంకితం చేస్తానన్నారు. వార్డు ప్రచారంలో వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. సీఎం చంద్రబాబునాయుడు నంద్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి భారీ ఎత్తున నిధులను విడుదల చేశారన్నారు. భూమా కలలు, ఆశయాలు త్వరలోనే నెరవేరబోతున్నాయని పేర్కొన్నారు. గత 13 సంవత్సరాల నుంచి నంద్యాలలో ఎలాంటి అభివృద్ధి చేయని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో శిల్పాకు ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణరెడ్డి

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణరెడ్డి, జిల్లా కన్వీనర్ జయన్న కోరారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీని పరిపూర్ణంగా అరికట్టాలని అన్నారు. పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తుందన్న విమర్శలు రాకుండా చూసుకోవాలని కోరారు. నంద్యాల మున్సిపాలిటీ సిబ్బంది ఓటర్ స్లిప్పులను వెంటనే ఓటర్లకు అందజేయాలని తద్వారా ప్రశాంత ఓటింగ్‌కు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నంద్యాలలో మొట్టమొదటిసారి ఓటింగ్‌లో ప్రింటర్‌ను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిందని, ఓటరు ఏ అభ్యర్థికి ఓటు వేసింది నిర్ధారించుకోవచ్చని అన్నారు. ఈ వ్యవస్థ ద్వారా తాను ఎవరికి ఓటు వేసింది కేవలం ఆ ఓటరుకు మాత్రమే తెలుస్తుందని, దీంతో ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. బయటికి వ్యక్తులకు ఈ విషయం ఏ మాత్రం తెలియదని అన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన హోర్డింగ్‌ల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.


కేశవరెడ్డి బాధితులకు సీఎం స్పష్టమైన హామీ ఇవ్వాలి

రాయలసీమ జిల్లాల కేశవరెడ్డి బాధితుల సంఘం

బండిఆత్మకూరు: కేశవరెడ్డి బాధితులకు సీఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన హామీ ఇవ్వాలని రాయలసీమ జిల్లాల కేశవరెడ్డి బాధితుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం నంద్యాలలోని భగత్‌సింగ్ గ్రంథాలయంలో వారు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, బాధిత సంఘం నాయకులు ప్రసాద్, చంద్రశేఖరరెడ్డి, అల్లాబకాష్ మాట్లాడుతూ కేశవరెడ్డి విద్యా సంస్థల్లో తమ పిల్లలను చదివించుకునేందుకు తల్లిదండ్రులు 10,799 మంది దాదాపు రూ.280 కోట్లు డిపాజిట్లు చెల్లించారని, వీరందరినీ మోసం చేసి జైలుకు వెళ్లి రాజ భోగాలు అనుభవిస్తున్నారని వారు విమర్శించారు. దీనంతటికి కేశవరెడ్డి వియ్యంకుడు మంత్రిగా ఉండటమే కారణమన్నారు. కేశవరెడ్డి బాధితులకు సీఎం చంద్రబాబు స్పష్టమైన హామీ ఇవ్వాలని, ఈ మేరకు నంద్యాలలో సీఎంను కలుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, రఘుబాబు, హేమసుందరి, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

పావు గంటలో పాసుబుక్

బండిఆత్మకూరు: మండలంలోని ఏ.కోడూరు గ్రామానికి చెందిన యూసుఫ్‌ఖాన్ అనే రైతుకు పావు గంటలో పట్టాదార్ పాసు బుక్ అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన తరువాత మొట్టమొదటిగా మండలంలో ఏ.కోడూరు మీసేవ నిర్వాహకుడు మహబూబ్‌బాషా ఆన్‌లైన్ ద్వారా పాసుబుక్ తీశారు. దీన్ని స్థానిక వీఆర్వో ఫక్రుద్దీన్ రైతుకు అందజేశారు. కార్యక్రమంలో రైతులు అయ్యపురెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వీఆర్‌ఏ మహానంది పాల్గొన్నారు.



రైతుకు పట్టాదార్ పాసుబుక్ అందిస్తున్న వీఆర్వో ఫక్రుద్దీన్

ట్రిపుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థుల ఎంపిక

బండిఆత్మకూరు: స్థానిక జ్యోతి హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బలరామిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పదికి పది గ్రేడ్ సాధించిన పి.వినయ్‌కుమార్, ఎస్.జగదీశ్వరరెడ్డిలను ప్రభుత్వం కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపిక చేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇరువురు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఉన్నత చదువుల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.


ఇడుపులపాయ ట్రిపుల్ ఐటికి ఎంపికైన వినయ్‌కుమార్, జగదీశ్వరరెడ్డి

టీడీపీ, వైసీపీలకు బుద్ధి చెప్పండి: తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ, వైసీపీ పార్టీలకు బుద్ధి చెప్పండని మాజీ రాజ్యసభ సభ్యుడు, పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో శుక్రవారం తులసిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. పట్టణంలోని పద్మావతినగర్, దేవనగర్, వెంకటాచలంకాలనీ, సలీంనగర్, మూలసాగరం, ఘట్టాల్‌నగర్, ఇస్లాంపేట, బస్టాండ్ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ, వైసీపీలు ప్రశాంతమైన నంద్యాలలలో అశాంతి వాతావరణాన్ని సృష్టించాయని అన్నారు. అభివృద్ధి పేరుతో టీడీపీ ఓట్లు అడుక్కోవటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అబ్దుల్‌ఖాదర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ పాదయాత్రలో మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్, జాతీయ ఎస్సీ సెల్ చైర్మన్ కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.


పాదయాత్ర చేస్తున్న తులసిరెడ్డి

అభివృద్ధికి చిరునామా నంద్యాల

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): అభివృద్ధికి చిరునామా అంటే అది నంద్యాల అనే విధంగా తీర్చిదిద్దుతామని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 39వ వార్డులో అభ్యర్థి భూమా బ్రహ్మ నందరెడ్డి, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని నంద్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఉప ఎన్నికలో తనిఖీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి

ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని, ప్రజలు టీడీపీ వైపే ఉన్నారని అన్నారు. అభివృద్ధి నిరోధకుడు శిల్పా మోహన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి వడ్డేశ్రీను, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యం'

మద్దికెర: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమని ఎంపీపీ పద్మావతి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, టీడీపీ నాయకులు లక్ష్మీరెడ్డి, రమేష్ అన్నారు. శుక్రవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ వైఎస్ జగన్ ఎంత ప్రచారం చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి పనులే భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపిస్తాయన్నారు.

అడుగంటిన బండగట్టు రిజర్వాయర్




బండగట్టు రిజర్వాయర్‌లో అడుగంటిన నీరు, నీటి కోసం గుమిగూడిన ప్రజలు

● తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలు
● పట్టించుకోని అధికారులు

దేవనకొండ: వర్షాకాలంలోనూ గ్రామీణులకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఈ ఏడాది వర్షాలు సమవృద్ధిగా కురవకపోవడంతో గాజులదిన్నె ప్రాజెక్టుకు నీరు చేరకపోవడంతో బండగట్టు రిజర్వాయర్‌కు నీరు సరఫరా కాకపోవడంతో బండగట్టు రిజర్వాయర్ అడుగంటిపోయింది. ఈ పథకం నుంచి మండలంలోని 14 గ్రామాలకు తాగు నీరు సరఫరా చేస్తున్నారు. అయితే గత 45 రోజుల నుంచి నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని కప్పట్రాళ్ళ, కరివేముల, కొత్తపేట, కుంకనూరు, వరిముక్కల, అలారుదిన్నె, పాలకుర్తి, తెర్నేకల్లు, దేవనకొండ, వెలమకూరు, కూకటికొండ, గద్దెరాళ్ళ గ్రామాలకు బండగట్టు రిజర్వాయర్ నుంచి గ్రామాలకు పైపులైన్ల ద్వారా రక్షిత నీటి పథకాలకు సరఫరా చేసి కొళాయిల ద్వారా ప్రజలకు ఆ నీటిని అందిస్తారు. అయితే గాజులదిన్నె ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో బండగట్టు రిజర్వాయర్‌కు నీటి పంపింగ్ నిలిచి పోయింది. దీంతో కనీస అవసరాలకు సైతం నీటిని తెచ్చుకోవాలంటే పలు ఇక్కట్లు తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దీంతో వ్యవసాయ బోర్ల బావుల దగ్గరకు వెళ్లి నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. బండగట్టు రిజర్వాయర్ నుంచి నీరు రాకపోవడంతో దేవనకొండ గ్రామస్థులు రాత్రి పగలు నీటి కోసం జాగరణ చేయాల్సి వస్తోంది. ఈ గ్రామానికి కేవలం ఒక రక్షిత నీటిపథకం మాత్రమే ఉండడంతో అవి ఏ మాత్రం సరిపోవడం లేదు. దీంతో మంచినీటిని తెచ్చుకునేందుకు డబ్బులు చెల్లించి తీసుకుంటున్నామని పలువురు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి కష్టాలను తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

డీఎన్‌టీ హాస్టల్ నుంచి
వందమంది విద్యార్థుల తొలగింపు

● ఆందోళనకు దిగిన విద్యార్థులు ● మద్దతు తెలిపిన వైసీపీ, కాంగ్రెస్ నాయకులు



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

దేవనకొండ: హాస్టల్ నిబంధనల మేరకు 5కిలోమీటర్ల లోపు ఉన్న స్థానికులైన విద్యార్థులకు హాస్టల్‌లో వసతి కల్పించలేమని, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 100మంది విద్యార్థులను హాస్టల్ నుంచి తొలగిస్తున్నట్లు దేవనకొండ డీఎన్‌టీ హాస్టల్ ఇన్‌చార్జి వార్డెన్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించే లక్ష్యంగా డీఎన్‌టీ హాస్టల్‌ను దేవనకొండలో ఏర్పాటు చేశారన్నారు. అయితే సొంత భవనం లేక ప్రస్తుతం శిథిల భవనాల్లోనే హాస్టల్ కొనసాగుతోందన్నారు. దీనికి తోడు ఉన్న 146మంది విద్యార్థుల్లో 100 మంది స్థానికులే ఉండడంతో మిగిలిన 46 మంది విద్యార్థుల్లో కేవలం 10నుంచి 15మంది మాత్రమే హాస్టల్‌లో రాత్రి వేళలో నిద్రిస్తున్నారన్న విషయం జిల్లా అధికారులు విచారణలో తేలిందన్నారు. దీంతో స్థానికులను హాస్టల్ నుంచి తొలగించాలని ఆదేశాలు ఇవ్వడంతో విద్యార్థులను హాస్టల్ నుంచి తొలగించామని పేర్కొన్నారు. వారికి హాస్టల్ వసతితో పాటు భోజన సదుపాయం కూడా నిలిపివేస్తామని వెల్లడించారు.

హాస్టల్ ఎదుట విద్యార్థుల ఆందోళన

హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న తమను అర్థాంతరంగా బయటకు పంపితే ఎలా అంటూ విద్యార్థులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ, కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకుని విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం హాస్టల్‌ను ఏర్పాటు చేస్తే అధికారులు అర్హులైన విద్యార్థులను హాస్టల్ నుంచి పంపివేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తొలగించిన విద్యార్థులను వెంటనే హాస్టల్‌లో చేర్చుకుని వారికి వసతి, భోజన సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కండి: సీపీఐ



సమావేశంలో మాట్లాడుతున్న భీమలింగప్ప

పత్తికొండటౌన్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు భీమలింగప్ప కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీఆర్ భవన్‌లో సీపీఐ నియోజకవర్గ స్థాయి శాఖ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎన్నో హామీలను గుప్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దెనెక్కాక విస్మరించాయన్నారు. వరుసగా కరువు కటకాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్న పాలక ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలం చెందాయని విమర్శించారు. నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటికీ నీళ్లు నింపి ఆయకట్టు సాగులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబిరసూల్, పత్తికొండ మండల, పట్టణ కార్యదర్శులు కారన్న, సురేంద్రకుమార్, రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి రాజాసాహెబ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, తుగ్గలి సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు తిమ్మయ్య, సుల్తాన్ పాల్గొన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లకు దరఖాస్తు చేసుకోవాలి'

మద్దికెర: మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సుధాకర్‌రాజు కోరారు. శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వెంటనే సకాలంలో బిల్లులు ఇస్తామన్నారు.

సుంకులమ్మవ్వకు బోనాల సమర్పణ

మద్దికెర: మద్దికెర గ్రామంలోని గిడ్డయ్య వీధిలో ఉన్న సుంకులమ్మవ్వ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం మేళతాళాలతో భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సుంకులమ్మకు సమర్పించారు.

వ్యక్తికి గాయాలు

తుగ్గలి: మండలంలోని శభాష్‌పురం గ్రామానికి చెందిన వెంకటరాముడు శుక్రవారం ద్విచక్ర వాహనంపై తుగ్గలి నుంచి జొన్నగిరికి వెళ్తూ గిరిగెట్ల గ్రామ సమీపంలో ఆపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో తీవ్ర గాయాలైన అతడిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. తుగ్గలి ఎస్ఐ కేశవయాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'తాగునీటి సమస్య పరిష్కరించండి'

తుగ్గలి: మండలంలోని బొందిమడుగుల గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ ఈవోఆర్డీ శంకర్‌శాస్త్రిని కోరారు. శుక్రవారం తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో ఈవోఆర్డీని కలిసి గ్రామంలో నాలుగు రోజులకు ఒక్కసారి నీళ్లు వస్తున్నాయన్నారు. కాలనీలో డ్రైనేజీలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డుపై మురుగునీరు నిల్వ ఉంటోంది. కాలనీలో డ్రైనేజీ పనులను చేపట్టాలని కోరారు.

'విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

దేవనకొండ: విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.

నూతన కమిటీ ఎన్నిక: ఏఐఎస్ఎఫ్ కళాశాల నూతన కమిటీని ఆ జిల్లా కార్యవర్గసభ్యుడు జనార్దన్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా హరికృష్ణ, కార్యదర్శిగా చాంద్‌బాషా, ఉపాధ్యక్షులుగా వీరేష్, ఆవుల మునేంద్ర, రామాంజినేయులు, సహాయ కార్యదర్శులుగా శివ, సుధాకర్, హరికృష్ణ, జగన్నాథం, కోశాధికారిగా గోపి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చెన్నకేశవులతోపాటు మరి కొందరిని సభ్యులను ఎన్నుకున్నారు.

'పనుల వివరాలను రికార్డుల్లో పొందుపరచాలి'

తుగ్గలి: ఉపాధి కింద చేపడుతున్న పనుల వివరాలను రికార్డు రూపంలో పొందుపరచాలని సీఎల్ఆర్సీ రికార్డు తనిఖీ అధికారి సుజాత అన్నారు. శుక్రవారం తుగ్గలి ఏపీవో కార్యాలయంలో రికార్డు పొందుపరిచే విధానంపై టీఏ, ఎఫ్ఏలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి కింద చేపడుతున్న ప్రతి పని వివరాలను కచ్చితంగా పొందుపరచాలని, రికార్డులు లేకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీవో మాధవశంకర్, ఈసీ రాఘవేంద్ర పాల్గొన్నారు.

'గులాబీరంగు పురుగు నివారణపై దృష్టి పెట్టండి'

దేవనకొండ: పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు నివారణపై రైతులు దృష్టిని సారించాలని ఏడీఏ నారాయణ నాయక్, వ్యవసాయాధికారి అల్తాఫ్‌అలీఖాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలకుర్తి, కప్పట్రాళ్ళ గ్రామాల్లోని రైతులు వేసిన పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తిపంటకు గులాబీ రంగు పురుగు ఆశించిందని, దానిని నివారించేందుకు రైతులు ప్రోఫెన్‌పాస్ అనే నూనె మందు 2మి.లీ నీటికి, 5మి.లీ వేపనూనె లీటరు నీటి చొప్పున పిచికారి చేయాలన్నారు.

'పత్తికొండ సొసైటీ సీఈవోపై విచారణ చేయాలి'

దేవనకొండ: పత్తికొండ సొసైటీ సీఈవోపై విచారణ చేయాలని లోక్‌సత్తా ఆలూరు ఇన్‌చార్జి రామదాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బైరవాణి కుంట గ్రామంలోని సర్వే నెం. 720లో ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని, దీనిని రెవెన్యూ అధికారులు గ్రామకంఠంగా నమోదు చేశారని, ఈ భూమి అంతా తనదేనని చెప్పి పత్తికొండ సొసైటీలో పనిచేస్తున్న సీఈవో యేసుప్రవక్త అక్రమంగా గ్రామానికి చెందిన 8 ఎకరాల భూమిని తన భార్య, పిల్లలపైన మార్పించి మాట్‌గేజ్ చేయించుకుని సొసైటీలో రూ.10లక్షలను లోన్‌ను తీసుకున్నారన్నారు. సీఈవోపై విచారణ చేయాలని డిప్యూటీ తహసీల్దార్ రంగన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బైరవాణికుంట గ్రామస్థులు చంద్రబాబునాయుడు, సుంకన్ననాయుడు, శివశంకర్, ఉచ్చీరప్ప, వెంకటేష్, గోపాల్‌గౌడ్, రామాంజినేయులు, చంద్ర పాల్గొన్నారు.

'సంక్షేమ హాస్టళ్లను నిర్లక్ష్యం చేస్తే సహించం'

పత్తికొండటౌన్: సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి అవలంబిస్తే సహించమని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమన్న హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల మూసి వేయాలని చూడటం దారుణమన్నారు. వసతి గృహాల్లో పదో తరగతి విద్యార్థులకు ట్యూటర్లను ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అల్తాఫ్, షేక్షావలి, గోవిందు, రవి, నాగేష్, ముని, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

‘భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యం’

మద్దికెర: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమని ఎంపీపీ పద్మావతి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, టీడీపీ నాయకులు లక్ష్మీరెడ్డి, రమేష్ అన్నారు. శుక్రవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ వైఎస్ జగన్ ఎంత ప్రచారం చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి పనులే భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపిస్తాయన్నారు.

అడుగంటిన బండగట్టు రిజర్వాయర్




బండగట్టు రిజర్వాయర్‌లో అడుగంటిన నీరు, నీటి కోసం గుమిగూడిన ప్రజలు

- తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

దేవనకొండ: వర్షాకాలంలోనూ గ్రామీణులకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఈ ఏడాది వర్షాలు సమవృద్ధిగా కురవకపోవడంతో గాజులదిన్నె ప్రాజెక్టుకు నీరు చేరకపోవడంతో బండగట్టు రిజర్వాయర్‌కు నీరు సరఫరా కాకపోవడంతో బండగట్టు రిజర్వాయర్ అడుగంటిపోయింది. ఈ పథకం నుంచి మండలంలోని 14 గ్రామాలకు తాగు నీరు సరఫరా చేస్తున్నారు. అయితే గత 45 రోజుల నుంచి నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని కప్పట్రాళ్ళ, కరివేముల, కొత్తపేట, కుంకనూరు, వరిముక్కల, అలారుదిన్నె, పాలకుర్తి, తెర్నేకల్లు, దేవనకొండ, వెలమకూరు, కూకటికొండ, గద్దెరాళ్ళ గ్రామాలకు బండగట్టు రిజర్వాయర్ నుంచి గ్రామాలకు పైపులైన్ల ద్వారా రక్షిత నీటి పథకాలకు సరఫరా చేసి కొళాయిల ద్వారా ప్రజలకు ఆ నీటిని అందిస్తారు. అయితే గాజులదిన్నె ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో బండగట్టు రిజర్వాయర్‌కు నీటి పంపింగ్ నిలిచి పోయింది. దీంతో కనీస అవసరాలకు సైతం నీటిని తెచ్చుకోవాలంటే పలు ఇక్కట్లు తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దీంతో వ్యవసాయ బోర్ల బావుల దగ్గరకు వెళ్లి నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. బండగట్టు రిజర్వాయర్ నుంచి నీరు రాకపోవడంతో దేవనకొండ గ్రామస్థులు రాత్రి పగలు నీటి కోసం జాగరణ చేయాల్సి వస్తోంది. ఈ గ్రామానికి కేవలం ఒక రక్షిత నీటిపథకం మాత్రమే ఉండడంతో అవి ఏ మాత్రం సరిపోవడం లేదు. దీంతో మంచినీటిని తెచ్చుకునేందుకు డబ్బులు చెల్లించి తీసుకుంటున్నామని పలువురు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి కష్టాలను తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

డీఎన్‌టీ హాస్టల్ నుంచి వందమంది విద్యార్థుల తొలగింపు

- ఆందోళనకు దిగిన విద్యార్థులు
- మద్దతు తెలిపిన వైసీపీ, కాంగ్రెస్ నాయకులు



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

దేవనకొండ: హాస్టల్ నిబంధనల మేరకు 5కిలోమీటర్ల లోపు ఉన్న స్థానికులైన విద్యార్థులకు హాస్టల్‌లో వసతి కల్పించలేమని, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 100మంది విద్యార్థులను హాస్టల్ నుంచి తొలగిస్తున్నట్లు దేవనకొండ డీఎన్‌టీ హాస్టల్ ఇన్‌చార్జి వార్డెన్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించే లక్ష్యంగా డీఎన్‌టీ హాస్టల్‌ను దేవనకొండలో ఏర్పాటు చేశారన్నారు. అయితే సొంత భవనం లేక ప్రస్తుతం శిథిల భవనాల్లోనే హాస్టల్ కొనసాగుతోందన్నారు. దీనికి తోడు ఉన్న 146మంది విద్యార్థుల్లో 100 మంది స్థానికులే ఉండడంతో మిగిలిన 46 మంది విద్యార్థుల్లో కేవలం 10నుంచి 15మంది మాత్రమే హాస్టల్‌లో రాత్రి వేళలో నిద్రిస్తున్నారన్న విషయం జిల్లా అధికారులు విచారణలో తేలిందన్నారు. దీంతో స్థానికులను హాస్టల్ నుంచి తొలగించాలని ఆదేశాలు ఇవ్వడంతో విద్యార్థులను హాస్టల్ నుంచి తొలగించామని పేర్కొన్నారు. వారికి హాస్టల్ వసతితో పాటు భోజన సదుపాయం కూడా నిలిపివేస్తామని వెల్లడించారు.

హాస్టల్ ఎదుట విద్యార్థుల ఆందోళన

హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న తమను అర్ధాంతరంగా బయటకు పంపితే ఎలా అంటూ విద్యార్థులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ, కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకుని విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం హాస్టల్‌ను ఏర్పాటు చేస్తే అధికారులు అర్హులైన విద్యార్థులను హాస్టల్ నుంచి పంపివేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తొలగించిన విద్యార్థులను వెంటనే హాస్టల్‌లో చేర్చుకుని వారికి వసతి, భోజన సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కండి: సీపీఐ



సమావేశంలో మాట్లాడుతున్న భీమలింగప్ప

పత్తికొండటౌన్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు భీమలింగప్ప కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీఆర్ భవన్‌లో సీపీఐ నియోజకవర్గ స్థాయి శాఖ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎన్నో హామీలను గుప్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దెనెక్కాక విస్మరించాయన్నారు. వరుసగా కరువు కటకాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్న పాలక ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలం చెందాయని విమర్శించారు. నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటికీ నీళ్లు నింపి ఆయకట్టు సాగులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబిరసూల్, పత్తికొండ మండల, పట్టణ కార్యదర్శులు కారన్న, సురేంద్రకుమార్, రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి రాజాసాహెబ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, తుగ్గలి సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు తిమ్మయ్య, సుల్తాన్ పాల్గొన్నారు.

‘వ్యక్తిగత మరుగుదొడ్లకు దరఖాస్తు చేసుకోవాలి’

మద్దికెర: మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సుధాకర్‌రాజు కోరారు. శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వెంటనే సకాలంలో బిల్లులు ఇస్తామన్నారు.

సుంకులమ్మవ్వకు బోనాల సమర్పణ

మద్దికెర: మద్దికెర గ్రామంలోని గిడ్డయ్య వీధిలో ఉన్న సుంకులమ్మవ్వ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం మేళతాళాలతో భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సుంకులమ్మకు సమర్పించారు.

వ్యక్తికి గాయాలు

తుగ్గలి: మండలంలోని శభాష్‌పురం గ్రామానికి చెందిన వెంకటరాముడు శుక్రవారం ద్విచక్ర వాహనంపై తుగ్గలి నుంచి జొన్నగిరికి వెళ్తూ గిరిగెట్ల గ్రామ సమీపంలో ఆపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో తీవ్ర గాయాలైన అతడిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. తుగ్గలి ఎస్ఐ కేశవయాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

‘గులాబీరంగు పురుగు నివారణపై దృష్టి పెట్టండి’

దేవనకొండ: పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు నివారణపై రైతులు దృష్టిని సారించాలని ఏడీఏ నారాయణ నాయక్, వ్యవసాయాధికారి అల్తాఫ్‌అలీఖాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలకుర్తి, కప్పట్రాళ్ళ గ్రామాల్లోని రైతులు వేసిన పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తిపంటకు గులాబీ రంగు పురుగు ఆశించిందని, దానిని నివారించేందుకు రైతులు ప్రోఫెన్‌పాస్ అనే నూనె మందు 2మి.లీ నీటికి, 5మి.లీ వేపనూనె లీటరు నీటి చొప్పున పిచికారి చేయాలన్నారు.

‘విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం’

దేవనకొండ: విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.

నూతన కమిటీ ఎన్నిక : ఏఐఎస్ఎఫ్ కళాశాల నూతన కమిటీని ఆ జిల్లా కార్యవర్గసభ్యుడు జనార్దన్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా హరికృష్ణ, కార్యదర్శిగా చాంద్‌బాషా, ఉపాధ్యక్షులుగా వీరేష్, ఆవుల మునేంద్ర, రామాంజినేయులు, సహాయ కార్యదర్శులుగా శివ, సుధాకర్, హరికృష్ణ, జగన్నాథం, కోశాధికారిగా గోపి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చెన్నకేశవులతోపాటు మరి కొందరిని సభ్యులను ఎన్నుకున్నారు.

‘పత్తికొండ సొసైటీ సీఈవోపై విచారణ చేయాలి’

దేవనకొండ: పత్తికొండ సొసైటీ సీఈవోపై విచారణ చేయాలని లోక్‌సత్తా ఆలూరు ఇన్‌చార్జి రామదాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బైరవాణికుంట గ్రామంలోని సర్వే నెం. 720లో ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని, దీనిని రెవెన్యూ అధికారులు గ్రామకంఠంగా నమోదు చేశారని, ఈ భూమి అంతా తనదేనని చెప్పి పత్తికొండ సొసైటీలో పనిచేస్తున్న సీఈవో యేసుప్రవక్త అక్రమంగా గ్రామానికి చెందిన 8 ఎకరాల భూమిని తన భార్య, పిల్లలపైన మార్పించి మాట్‌గేజ్ చేయించుకుని సొసైటీలో రూ.10లక్షలను లోన్‌ను తీసుకున్నారన్నారు. సీఈవోపై విచారణ చేయాలని డిప్యూటీ తహసీల్దార్ రంగన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బైరవాణికుంట గ్రామస్థులు చంద్రబాబునాయుడు, సుంకన్ననాయుడు, శివశంకర్, ఉచ్చీరప్ప, వెంకటేష్, గోపాల్‌గౌడ్, రామాంజినేయులు, చంద్ర పాల్గొన్నారు.

‘పనుల వివరాలను రికార్డుల్లో పొందుపరచాలి’

తుగ్గలి: ఉపాధి కింద చేపడుతున్న పనుల వివరాలను రికార్డు రూపంలో పొందుపరచాలని సీఎల్‌ఆర్సీ రికార్డు తనిఖీ అధికారి సుజాత అన్నారు. శుక్రవారం తుగ్గలి ఎపీవో కార్యాలయంలో రికార్డు పొందుపరిచే విధానంపై టీఏ, ఎఫ్ఏలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి కింద చేపడుతున్న ప్రతి పని వివరాలను కచ్చితంగా పొందుపరచాలని, రికార్డులు లేకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీవో మాధవశంకర్, ఈసీ రాఘవేంద్ర పాల్గొన్నారు.

‘తాగునీటి సమస్య పరిష్కరించండి’

తుగ్గలి: మండలంలోని బొందిమడుగుల గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ ఈవోఆర్డీ శంకర్‌శాస్త్రిని కోరారు. శుక్రవారం తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో ఈవోఆర్డీని కలిసి గ్రామంలో నాలుగు రోజులకు ఒక్కసారి నీళ్లు వస్తున్నాయన్నారు. కాలనీలో డ్రైనేజీలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డుపై మురుగునీరు నిల్వ ఉంటోంది. కాలనీలో డ్రైనేజీ పనులను చేపట్టాలని కోరారు.

‘సంక్షేమ హాస్టళ్లను నిర్లక్ష్యం చేస్తే సహించం’

పత్తికొండటౌన్: సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే సహించమని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమన్న హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల మూసి వేయాలని చూడటం దారుణమన్నారు. వసతి గృహాల్లో పదో తరగతి విద్యార్థులకు ట్యూటర్లను ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అల్తాఫ్, షేక్షావలి, గోవిందు, రవి, నాగేష్,ముని, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
ఎమ్మిగనూరు
కర్నూలు ● శనివారం 19 ఆగస్టు 2017
ఎమ్మిగనూరు । నందవరం । గోనెగండ్ల

'ఆగస్టు 21నుంచి ఎన్ఆర్ఈజీఎస్ కేంద్ర కమిటీ సభ్యుల పర్యటన'

గోనెగండ్ల: జిల్లాలో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించేందుకు గాను కేంద్ర కమిటీ సభ్యుడు ఈనెల 21నుంచి పర్యటించనున్నట్లు ఎంపీడీవో నాగరాజు పేర్కొన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఉపాధి పనుల నిర్వహణపై పూర్తి స్థాయిలో విచారణ చేయనున్నట్లు తెలిసింది. ఫీల్డ్ అసిస్టెంట్లు పనులపై ఏడు రిజిస్టర్‌లలో పూర్తి సమాచారంతో నివేదిక తయారు చేయాలని ఆయన కోరారు.

హంద్రీ.. హతవిధీ..!


ఎండిపోయిన హంద్రీ నది

హంద్రీని నమ్ముకుని పంటలు సాగుచేస్తే అదికాస్తా ముంచింది. సాగునీరు కాదు కదా.. కనీసం తాగునీరు కూడా అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. నదిలో చుక్కనీరు లేక ఎడారిని తలపిస్తోంది. వేముగోడు సర్పంచ్ హంద్రీలో 15 బోర్లు వేయించినా చుక్కనీరు పడలేదు. దీంతో ఏంచేయాలో తెలియక తల పట్టుకుంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

- **ఎడారిని తలపిస్తున్న హంద్రీ నది**
- **15 బోర్లు వేయించినా పడని నీరు..**

గోనెగండ్ల: హంద్రీ నదిని నమ్ముకుని రైతులు దాదాపు రెండు వేల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఆగస్టు నెల సగం అయిపోయినా నదిలో చుక్కనీరు లేకపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వెయ్యి ఎకరాల్లో వరి, మిగిలిన వెయ్యి ఎకరాల్లో పత్తి, ఆముదం, ఉల్లి, వేరుశెనగ, తదితర పంటలను సాగు చేశారు. అయితే హంద్రీలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో సాగు చేసిన పంటలకు నీరందక పంటలు ఎండిపోతున్నాయి.

ఎండుతున్న పంటలు ..

హంద్రీ పరివాహక ప్రాంతమైన గాజులదిన్నె, కైరవాడి, పుట్టపాశం, వేముగోడు, తిప్పనూరు, వీరంపల్లి, లింగందిన్నె, బోదెపాడు, కోడుమూరు, కోతలపాడు గ్రామాలతో పాటు కోడుమూరు నియోజకవర్గంలోని పది గ్రామాల్లో హంద్రీ వెంట రింగు బోర్లు వేశారు, అయితే భూగర్భ జలాలు ఇంకిపోవటంతో పంటలు ఎండుముఖం పట్టాయి.

అడుగంటిన భూగర్భ జలాలు.

మూడేళ్లుగా వర్షాలు పూర్తిస్థాయిలో కురవకపోవడంతో నదిలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. సాగు కోసం వేసుకున్న రింగు బోర్లకు నీరందడం లేదు. రైతులు ఇప్పటికే ఎకరాకు రూ. 20వేల నుంచి 30వేల వరకు పెట్టుబడి పెట్టారు. అయితే పంటలు ఎండిపోతుండటంతో లబోదిబో మంటున్నారు.

తాగునీటికీ కటకట

వేముగోడు, పుట్టపాశం, తిప్పనూరు, వీరంపల్లి, హెచ్.కైరవాడి, బోదెపాడు, గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమైంది. హంద్రీలో రింగుబోర్లు వేసి ఆ నీటిని గ్రామాలకు తాగునీటి కోసం మళ్లిస్తున్నారు. రింగుబోర్లకు నీరు అందకపోవడంతో గ్రామాలకు నీటి సరఫరా చేయడం ఇబ్బందిగా మారిందని ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు. వేముగోడు గ్రామంలో పది రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా కావడంతో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ హంద్రీ పరిసరాల్లో 15 బోర్లు వేయించినా చుక్కనీరు పడలేదు. విషయాన్ని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించలేదని వారు ఆరోపిస్తున్నారు.

హంద్రీకి జీడీపీ నీరు విడుదల చేయాలి.

హంద్రీకి జీడీపీ నీటిని ఎల్లెల్సీ ద్వారా విడుదల చేస్తే భూగర్భ జలాలు అందే అవకాశం వస్తుందని ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు.

నిధులు కేటాయించాలి



వేముగోడులో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక నిధులను కేటాయించాలి. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసుకోవడమే గాక ప్రత్యేక బోర్లు వేయించి గ్రామానికి నీటిని సరఫరా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. **- కెవీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ , గోనెగండ్ల**

భూగర్భ జలాలు అడుగంటాయి



హంద్రీలో భూగర్భ జలాలు అడుగంటాయి. రింగు బోర్లకు నీరందడం లేదు. పది రోజులుగా తాగునీటి సమస్య తీవ్రమైంది. 15బోర్లు వేయించినా చుక్క నీరు పడలేదు. **- వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ వేముగోడు**

'అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం'


అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ఎమ్మిగనూరు టౌన్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఎమ్మిగనూరు అగ్ని మాపక కేంద్రం ఎస్ఎఫ్‌వో ముత్తన్నగౌడ్ సూచించారు. శుక్రవారం వెంకటాపురం కాలనీలోని అంగన్‌వాడీ ప్రీ స్కూల్ ఆవరణలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకుంటే ఆర్పే విధానాలపై డెమో ప్రదర్శించారు. వెంకటేష్, నాగరాజు, సుధాకర్, ప్రసాద్, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన అవసరం: ఆత్మ పీడీ


మినప పంటను పరిశీలిస్తున్న ఆత్మ పీడీ

గోనెగండ్ల: రైతులు చిరుధాన్యాల పట్ల అవగాహన కలిగి, వాటిని సాగు చేసుకోని అధిక దిగుబడులు సాధించుకోవచ్చునని ఆత్మ పీడీ రామరావు సూచించారు. శుక్రవారం కులమాల, పెద్దనేలటూరు గ్రామాల్లో కంది, మినుము పంటలను పరిశీలించి, రైతులకు జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో చిరుధాన్యాలను సాగు చేసుకోవడం వల్ల కలిగే లాభాలను రైతులకు తెలియజేశారు ఆత్మ ఏవో సునీత, ఏడీఏ జమ్మన్న ఆత్మ బీటీఎం హిమబింధు, ఏవో సరిత, పీఈవో రసూల్, కులమాల, పెద్దనేలటూరు రైతులు పాల్గొన్నారు.

'గులాబీ పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నందవరం: పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఈవో సురేంద్ర గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మిట్టసోమాపురం గ్రామంలో పత్తిపొలాను పరిశీలించారు. ఏఈవో మాట్లాడుతూ పత్తి ఏపుగా పెరిగే సమయంలో గులాబీ రంగు పురుగుతో పాటు నల్లి పంటను తినేస్తాయన్నిరైతులు పిచికారి మందును వాడాలన్నారు. ఎంపీఈవో నసీమోన్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాచాపురంలో ఎంఆర్ వ్యాక్సిన్

నందవరం: మండలంలోని మాచాపురం గ్రామంలో శుక్రవారం డాక్టర్ నిర్మల ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. ఆమె మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధులకు ఒకే వ్యాక్సిన్‌తో రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల లోపు పిల్లందరికీ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. హెల్త్ అసిస్టెంట్లు గువ్వల జయరామ్, లక్ష్మన్నపాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

ఎమ్మిగనూరు : పట్టణంలో తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఎపీజీడీఎస్‌యూ జిల్లా నాయకుడు కృష్ణ పాల్గొన్నారు. శుక్రవారం తపాలా కార్యాలయం నుంచి ట్యాంకుబండ్ రోడ్డు పురవీధుల గుండా సోమప్ప సర్కిల్ వద్దకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు. కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎపీజీడీఎస్‌యూ సూచించన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టునుఅమలు చేయాలన్నారు. జీడీఎస్‌లకు 8గంటల పని కల్పించి రెగ్యులర్ చేయాలని కోరారు. కమలేష్ చంద్ర రిపోర్టును వెంటనే అమలు చేయాలాని డిమాండ్ చేశారు.

అధికారులు వసతిగృహాల్లో బస చేయాలి


మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: వసతి గృహాల్లో అధికారులు రాత్రిపూట బస చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ తాలుక అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్‌యాదవ్, ఉసేని డిమాండ్ చేశారు. శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం లభించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు పనిచేయడం లేదని, మరుగుదొడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సోమేష్, మురళీ, నాగన్న, ప్రవీణ్, చంద్రశేఖర్, భాస్కర్, రాజు, మనోజ్ పాల్గొన్నారు.

వర్షం కోసం వరుణ యాగం

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని వెంకటాపురం కాలనీ గుంటి రంగస్వామి దేవాలయంలో వర్షం కోసం వరుణ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు గుంటి రంగస్వామి రథోత్సవం

ఎమ్మిగనూరు టౌన్: గుంటి రంగస్వామి రథోత్సవం శనివారం కన్నులపండుగగా జరగనుంది. పట్టణ పరిధిలోని వెంకటాపురం కాలనీలో వెలసిన గుంటి రంగస్వామి పరిసర ప్రాంతాల భక్తులకు ఆరాధ్యదైవం. ఏటా శ్రావణమాసం నాల్గో శనివారం రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. దీంతో ఆలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. రథోత్సవాన్ని రంగులు, పూలమాలలతో అలంకరించారు. శనివారం సాయంత్రం స్వామి వారి ప్రతిమను రథోత్సవంలో ఆశీనులను చేసి పురవీధుల గుండా ఊరేగించనున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ నిరాహకులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

నోళ్లు తెరిచిన బోర్లపై కలెక్టర్ ఆగ్రహం

- **వెంటనే మూసివేయాలని ఆదేశం**
- **అరకొరగా స్పందించిన అధికారులు, సిబ్బంది**

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎమ్మిగనూరు: ఇటీవలే గుంటూరు జిల్లాలో బోరు బావిలో చిన్నారి పడినవిషయం తెలిసిందే. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కూడా ఇలా బోరు బావులను మూసివేయకుండా వదిలేశారు. దీంతో నోళ్లు తెరిచిన బోర్లపై మృత్యుకుహరాలు అనే శీర్షికన ఆంధ్రజ్యోతి శుక్రవారం కథనాన్ని ప్రచురించింది. స్పందించిన కలెక్టర్ సత్యనారాయణ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వెంటనే మూసివేయని బోరుబావులను మూసెయ్యాలని ఆదేశించారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరు సమీపంలో ఓ పొలంలో ఉన్న బోరు బావి గుంతను రెవెన్యూ అధికారులు తలారీ, స్థానిక రైతులతో పూడ్చి వేయించారు. అలాగే మంత్రాలయం శివారులో ఓ ప్రైవేట్ స్థలంలో ఉన్న బోరు గుంత కేపింగ్ పైపులోకి స్థలం యజమానులు గులకరాళ్లు, రాళ్ల వేసి పూడ్చివేశారు. అయితే ఎమ్మిగనూరు శివారులోని గోనెగండ్ల రోడ్డు పక్కన పంట పొలాల్లోను, ప్రైవేట్ స్థలాల్లో కేసింగ్ పైపులతో దిష్టిబొమ్మల్లా కనిపిస్తున్నా వాటిని మాత్రం అటు రైతులు గానీ, ఇటు స్థల యజమానులు గానీ, అధికారులు గానీ పూడ్చివేయలేదు. జిల్లా అధికారులు ఆదేశించినా అధికారుల అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు స్పందించి ప్రమాదాలు నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


పెద్దకడుబూరు శివారులో ఇలా..


మంత్రాలయం శివారులో మరోలా..

‘ఆగస్టు 21నుంచి ఎన్‌ఆర్‌ఈజీఎస్ కేంద్ర కమిటీ సభ్యుల పర్యటన’

గోనెగండ్ల: జిల్లాలో జరుగుతున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను పరిశీలించేందుకు గాను కేంద్ర కమిటీ సభ్యుడు ఈనెల 21నుంచి పర్యటించనున్నట్లు ఎంపీడీవో నాగరాజు పేర్కొన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఉపాధి పనుల నిర్వహణపై పూర్తి స్థాయిలో విచారణ చేయనున్నట్లు తెలిసింది. ఫీల్డ్ అసిస్టెంట్లు పనులపై ఏడు రిజిస్టర్‌లలో పూర్తి సమాచారంతో నివేదిక తయారు చేయాలని ఆయన కోరారు.

హంద్రీ.. హతవిధీ..!


ఎండిపోయిన హంద్రీ నది

హంద్రీని నమ్ముకుని పంటలు సాగుచేస్తే అదికాస్తా ముంచింది. సాగునీరు కాదు కదా.. కనీసం తాగునీరు కూడా అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. నదిలో చుక్కనీరు లేక ఎడారిని తలపిస్తోంది. వేముగోడు సర్పంచ్ హంద్రీలో 15 బోర్లు వేయించినా చుక్కనీరు పడలేదు. దీంతో ఏంచేయాలో తెలియక తల పట్టుకుంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

- **ఎడారిని తలపిస్తున్న హంద్రీ నది**
- **15 బోర్లు వేయించినా పడని నీరు..**

గోనెగండ్ల: హంద్రీ నదిని నమ్ముకుని రైతులు దాదాపు రెండు వేల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఆగస్టు నెల సగం అయిపోయినా నదిలో చుక్కనీరు లేకపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వెయ్యి ఎకరాల్లో వరి, మిగిలిన వెయ్యి ఎకరాల్లో పత్తి, ఆముదం, ఉల్లి, వేరుశెనగ, తదితర పంటలను సాగు చేశారు. అయితే హంద్రీలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో సాగు చేసిన పంటలకు నీరందక పంటలు ఎండిపోతున్నాయి.

ఎండుతున్న పంటలు ..

హంద్రీ పరివాహక ప్రాంతమైన గాజులదిన్నె, కైరవాడి, పుట్టపాశం, వేముగోడు, తిప్పనూరు, వీరంపల్లి, లింగందిన్నె, బోదెపాడు, కోడుమూరు, కోతలపాడు గ్రామాలతో పాటు కోడుమూరు నియోజకవర్గంలోని పది గ్రామాల్లో హంద్రీ వెంట రింగు బోర్లు వేశారు, అయితే భూగర్భ జలాలు ఇంకిపోవటంతో పంటలు ఎండుముఖం పట్టాయి.

అడుగంటిన భూగర్భ జలాలు.

మూడేళ్లుగా వర్షాలు పూర్తిస్థాయిలో కురవకపోవడంతో నదిలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. సాగు కోసం వేసుకున్న రింగు బోర్లకు నీరందడం లేదు. రైతులు ఇప్పటికే ఎకరాకు రూ. 20వేల నుంచి 30వేల వరకు పెట్టుబడి పెట్టారు. అయితే పంటలు ఎండిపోతుండటంతో లబోదిబో మంటున్నారు.

తాగునీటికి కటకట

వేముగోడు, పుట్టపాశం, తిప్పనూరు, వీరంపల్లి, హెచ్.కైరవాడి, బోదెపాడు, గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమైంది. హంద్రీలో రింగుబోర్లు వేసి ఆ నీటిని గ్రామాలకు తాగునీటి కోసం మళ్లిస్తున్నారు. రింగుబోర్లకు నీరు అందకపోవడంతో గ్రామాలకు నీటి సరఫరా చేయడం ఇబ్బందిగా మారిందని ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు. వేముగోడు గ్రామంలో పది రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా కావడంతో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ హంద్రీ పరిసరాల్లో 15 బోర్లు వేయించినా చుక్కనీరు పడలేదు. విషయాన్ని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించలేదని వారు ఆరోపిస్తున్నారు.

హంద్రీకి జీడీపీ నీరు విడుదల చేయాలి.

హంద్రీకి జీడీపీ నీటిని ఎల్లెల్సీ ద్వారా విడుదల చేస్తే భూగర్భ జలాలు అందే అవకాశం వస్తుందని ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు.

నిధులు కేటాయించాలి



వేముగోడులో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక నిధులను కేటాయించాలి. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసుకోవడమే గాక ప్రత్యేక బోర్లు వేయించి గ్రామానికి నీటిని సరఫరా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. **- కెవీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ , గోనెగండ్ల**

భూగర్భ జలాలు అడుగంటాయి



హంద్రీలో భూగర్భ జలాలు అడుగంటాయి. రింగు బోర్లకు నీరందడం లేదు. పది రోజులుగా తాగునీటి సమస్య తీవ్రమైంది. 15బోర్లు వేయించినా చుక్క నీరు పడలేదు. **- వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ వేముగోడు**

‘అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం’


అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ఎమ్మిగనూరు టౌన్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఎమ్మిగనూరు అగ్ని మాపక కేంద్రం ఎస్‌ఎఫ్‌వో ముత్తన్నగౌడ్ సూచించారు. శుక్రవారం వెంకటాపురం కాలనీలోని అంగన్‌వాడీ ప్రీ స్కూల్ ఆవరణలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకుంటే ఆర్పే విధానాలపై డెమో ప్రదర్శించారు. వెంకటేష్, నాగరాజు, సుధాకర్, ప్రసాద్, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన అవసరం: ఆత్మ పీడీ


మినప పంటను పరిశీలిస్తున్న ఆత్మ పీడీ

గోనెగండ్ల: రైతులు చిరుధాన్యాల పట్ల అవగాహన కలిగి, వాటిని సాగు చేసుకోని అధిక దిగుబడులు సాధించుకోవచ్చునని ఆత్మ పీడీ రామరావు సూచించారు. శుక్రవారం కులమాల, పెద్దనేలటూరు గ్రామాల్లో కంది, మినుము పంటలను పరిశీలించి, రైతులకు జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో చిరుధాన్యాలను సాగు చేసుకోవడం వల్ల కలిగే లాభాలను రైతులకు తెలియజేశారు ఆత్మ ఏవో సునీత, ఏడీఏ జమ్మన్న ఆత్మ బీటీఎం హిమబింధు, ఏవో సరిత, పీఈవో రసూల్, కులమాల, పెద్దనేలటూరు రైతులు పాల్గొన్నారు.

‘గులాబీ పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలి’

నందవరం: పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఈవో సురేంద్ర గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మిట్టసోమాపురం గ్రామంలో పత్తిపొలాను పరిశీలించారు. ఏఈవో మాట్లాడుతూ పత్తి ఏపుగా పెరిగే సమయంలో గులాబీ రంగు పురుగుతో పాటు నల్లి పంటను తినేస్తాయన్నిరైతులు పిచికారి మందును వాడాలన్నారు. ఎంపీఈవో నసీమోన్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాచాపురంలో ఎంఆర్ వ్యాక్సిన్

నందవరం: మండలంలోని మాచాపురం గ్రామంలో శుక్రవారం డాక్టర్ నిర్మల ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. ఆమె మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధులకు ఒకే వ్యాక్సిన్‌తో రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల లోపు పిల్లందరికీ తప్పని సరిగా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. హెల్త్ అసిస్టెంట్లు గువ్వల జయరామ్, లక్ష్మన్నపాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

ఎమ్మిగనూరు : పట్టణంలో తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఎపీజీడీఎస్‌యూ జిల్లా నాయకుడు కృష్ణ పాల్గొన్నారు. శుక్రవారం తపాలా కార్యాలయం నుంచి ట్యాంకుబండ్ రోడ్డు పురవీధుల గుండా సోమప్ప సర్కిల్ వద్దకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు. కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎపీజీడీఎస్‌యూ సూచించన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టునుఅమలు చేయాలన్నారు. జీడీఎస్‌లకు 8గంటల పని కల్పించి రెగ్యులర్ చేయాలని కోరారు. కమలేష్ చంద్ర రిపోర్టును వెంటనే అమలు చేయాలాని డిమాండ్ చేశారు.

అధికారులు వసతిగృహాల్లో బస చేయాలి


మాట్లాడుతున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: వసతి గృహాల్లో అధికారులు రాత్రిపూట బస చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్‌ఎస్‌యూఐ తాలుక అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్‌యాదవ్, ఉసేని డిమాండ్ చేశారు. శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం లభించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు పనిచేయడం లేదని, మరుగు దొడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సోమేష్, మురళీ, నాగన్న, ప్రవీణ్, చంద్రశేఖర్, భాస్కర్, రాజు, మనోజ్ పాల్గొన్నారు.

వర్షం కోసం వరుణ యాగం

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని వెంకటాపురం కాలనీ గుంటి రంగస్వామి దేవాలయంలో వర్షం కోసం వరుణ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు గుంటి రంగస్వామి రథోత్సవం

ఎమ్మిగనూరు టౌన్: గుంటి రంగస్వామి రథోత్సవం శనివారం కన్నులపండుగగా జరగనుంది. పట్టణ పరిధిలోని వెంకటాపురం కాలనీలో వెలసిన గుంటి రంగస్వామి పరిసర ప్రాంతాల భక్తులకు ఆరాధ్యదైవం. ఏటా శ్రావణమాసం నాల్గో శనివారం రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. దీంతో ఆలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. రథోత్సవాన్ని రంగులు, పూలమాలలతో అలంకరించారు. శనివారం సాయంత్రం స్వామి వారి ప్రతిమను రథోత్సవంలో ఆశీనులను చేసి పురవీధుల గుండా ఊరేగించనున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ నిరాహకులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

నోళ్లు తెరిచిన బోర్లపై కలెక్టర్ ఆగ్రహం

- **వెంటనే మూసివేయాలని ఆదేశం**
- **అరకొరగా స్పందించిన అధికారులు, సిబ్బంది**

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎమ్మిగనూరు: ఇటీవలే గుంటూరు జిల్లాలో బోరు బావిలో చిన్నారి పడినవిషయం తెలిసిందే. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కూడా ఇలా బోరు బావులను మూసివేయకుండా వదిలేశారు. దీంతో నోళ్లు తెరిచిన బోర్లపై మృత్యుకుహరాలు అనే శీర్షికన ఆంధ్రజ్యోతి శుక్రవారం కథనాన్ని ప్రచురించింది. స్పందించిన కలెక్టర్ సత్యనారాయణ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వెంటనే మూసివేయని బోరుబావులను మూసెయ్యాలని ఆదేశించారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరు సమీపంలో ఓ పొలంలో ఉన్న బోరు బావి గుంతను రెవెన్యూ అధికారులు తలారీ, స్థానిక రైతులతో పూడ్చి వేయించారు. అలాగే మంత్రాలయం శివారులో ఓ ప్రైవేట్ స్థలంలో ఉన్న బోరు గుంత కేసింగ్ పైపులోకి స్థలం యజమానులు గులకరాళ్లు, రాళ్లు వేసి పూడ్చివేశారు. అయితే ఎమ్మిగనూరు శివారులోని గోనెగండ్ల రోడ్డు పక్కన పంట పొలాల్లోను, ప్రైవేట్ స్థలాల్లో కేసింగ్ పైపులతో దిష్టిబొమ్మల్లా కనిపిస్తున్నా వాటిని మాత్రం అటు రైతులు గానీ, ఇటు స్థల యజమానులు గానీ, అధికారులు గానీ పూడ్చివేయలేదు. జిల్లా అధికారులు ఆదేశించినా అధికారుల అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు స్పందించి ప్రమాదాలు నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


పెద్దకడుబూరు శివారులో ఇలా..


మంత్రాలయం శివారులో మరోలా..